మన సమగ్ర
# ప్రజావాణి
తెలుగు డైలీ
RNI NO:TGTEL/25/A5443
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

| రాజన్న సిరిసిల్ల | సోమవారం | 22.06.2026 | సంపుటి : 01 | సంచిక : 167 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | MONDAY | 22.06.2026 | Volume : 01 | Issue : 167 | Pages : 12 | Cost : 2/- |


Wanted Reporters
తెలుగు రాష్ట్రాలలో దిగ్విజయంగా నడుపబడుతున్న
ప్రజావాణి దిన పత్రిక మరియు ప్రజావాణి NEWS TV చానల్
నందు పనిచేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా
విలేఖరులు కావలెను
(కొత్తవారికి అవకాశం, అనుభవం కల వారికి ప్రాధాన్యత)
Ph: 9440032006

# యోగాతో హెల్దీ ఆంధ్ర



బాబా రామ్‌దేవ్‌తో కలిసి చంద్రబాబు, లోకేశ్ యోగాభ్యాసం



**రాష్ట్రవ్యాప్తంగా 1.33 లక్షల కేంద్రాలలో కోటి మందికి పైగా యోగా సాధన**

**రాష్ట్రంలో పచ్చదనాన్ని 50 శాతానికి పెంచుతామని సీఎం ప్రకటన**

**ఆగస్టు 15 నుంచి 'సంజీవని' ప్రాజెక్ట్ అమలు**

**స్వర్ణ గ్రామ, వార్డు సచివాలయాల్లో శాశ్వత యోగా మందిరాల నిర్మాణం**

**అమరావతి :**
అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడ ఇందిరా గాంధీ స్టేడియంలో నిర్వహించిన యోగా వేడుకలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రముఖ యోగా గురువు బాబా రామ్‌దేవ్‌తో కలిసి సామూహిక యోగాభ్యాసంలో పాల్గొన్నారుమిగతా 2లో...



# శారీరక ఫ్లెక్సిబిలిటీ మన లక్ష్యం కావాలి

**కోల్‌కతాలోని చారిత్రక రెడ్ రోడ్ వేదికగా జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రారంభించిన మోదీ**

**ఈ ఏడాది 'ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగా' అనే ప్రత్యేక థీమ్‌తో వేడుకలు**

**210 భారతీయ రాయబార కార్యాలయాల ఆధ్వర్యంలో 2,500 యోగా ప్రదర్శనలు**

**కోల్‌కతా :**
ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యం, శారీరక దృఢత్వాన్ని పెంపొందించే 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం ఆదివారం (జూన్ 21, 2026) అత్యంత వైభవంగా జరిగాయి. ఈ ఏడాది భారతదేశపు ప్రధాన జాతీయ వేడుకకు పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలోని చారిత్రక 'రెడ్ రోడ్' వేదికైంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ సభకు స్వయంగా హాజరై, మిగతా 2లో...



## సాయికృష్ణ కేసు.. దర్యాప్తునకు సిట్ ఏర్పాటు

**విజయవాడ యువకుడు గాదె సాయికృష్ణ పోలీస్ కస్టడీలో మృతి చెందినట్టు ఆరోపణలు**

**సిట్ ఏర్పాటు చేసిన పోలీస్ డిపార్ట్ మెంట్**

**ఐజీ రవి ప్రకాశ్ నేతృత్వంలో దర్యాప్తునకు ప్రభుత్వ ఆదేశం**

**సస్పెండైన సీఐ నాగరాజుపై హత్య, ఆధారాల ధ్వంసం ఆరోపణలు**

**సీఎం ఆదేశాలతో వేగవంతమైన దర్యాప్తు, సీఐ నాగరాజు విచారణ**

**విజయవాడ :**
విజయవాడలో సంచలనం సృష్టించిన యువకుడి కస్టడీ మృతి ఆరోపణల కేసు దర్యాప్తును ప్రభుత్వం వేగవంతం చేసింది. 25 ఏళ్ల గాదె సాయికృష్ణ అదృశ్యం, కస్టడీ మృతి ఆరోపణలపై విచారణ జరిపేందుకు ఏపీ పోలీస్ శాఖ ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేసింది. మిగతా 2లో...

# ప్రశాంతంగా నీట్ రీ టెస్ట్

**5400కు పైగా కేంద్రాల్లో నిర్వహణ**

**హైదరాబాద్ లోనూ తరలివచ్చిన అభ్యర్థులు**

**న్యూఢిల్లీ :**
నీట్ యూజీ 2026 రీ టెస్ట్ ఆదివారం దేశవ్యాప్తంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య ప్రశాంతంగా జరిగింది. దేశంలోని 551 నగరాల్లోని 5,440 కేంద్రాల్లోనూ, విదేశాల్లోని 14 కేంద్రాల్లోనూ ఈ రీ టెస్టును నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) నిర్వహించింది. ఈ పరీక్షకు 22.79 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. పేపర్ లీక్ కారణంగా మే 3న జరిగిన నీట్ యూజీ 2026 పరీక్షను రద్దు చేసిన సంగతి తెలిసిందే. పేపర్ లీక్‌పై సీబీఐ దర్యాప్తు కొనసాగుతోంది. మిగతా 2లో...



# రేవంత్ ఢిల్లీ టూర్

**పలువురు కేంద్ర మంత్రులతో భేటీలు**

**పార్టీ అగ్రనేతలనూ కలిసే అవకాశం**

**న్యూఢిల్లీ :**
తెలంగాణ రాష్ట్రాభివృద్ధి, పలు కీలక ప్రాజెక్ట్ అనుమతులే ప్రధాన లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటన చేపట్టారు. పలువురు కేంద్ర మంత్రులను కలిసి విజ్ఞప్తులు చేయనున్నారు. శనివారం ముంబయిలో జరిగిన ఎన్సీపీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్ మనవరాలు, ఎంపీ సుప్రియా సులే కుమార్తె వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అక్కడి నుంచి నేరుగా సాయంత్రం ఏడు గంటలకు ఢిల్లీ చేరుకున్నారు. నేడు, రేపు(22, 23 తేదిల్లో) సీఎం ఢిల్లీలోనే ఉండనున్నట్టు ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంఓ) వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు పెండింగ్ అంశాలపై కేంద్ర మంత్రులతో సీఎం మిగతా 2లో...



## తమిళనాడులో ఘోరం

**సీఫుడ్ ఫ్యాక్టరీలో గ్యాస్ లీక్ -ఏడుగురు మహిళల మృతి,**

**తొమ్మిదిమంది పరిస్థితి విషమం**

**విచారణకు సీఎం విజయ్ ఆదేశం**




**చెన్నై :**
తమిళనాడులోని సీఫుడ్ ఫ్యాక్టరీలో ఘోరం జరిగింది. తిరువళ్లూరు జిల్లా పెరియపాళయం సమీపంలో ఉన్న ఒక ప్రయి వేట్ సీఫుడ్ ఎగుమతి యూనిట్‌లో ఆదివారం అమ్మోనియా గ్యాస్ లీక్ కావడంతో ఏడుగురు మహిళలు ప్రాణాలుమిగతా 2లో...



## చర్చలు షురూ

**స్విట్జర్లాండ్‌లో అమెరికా, ఇరాన్, పాక్, ఖతార్ నేతలు తుది శాంతి ఒప్పందం కోసం కసరత్తు**

**ఇరాన్ అణు కార్యక్రమం, లెబనాన్‌లో కాల్పుల విరమణ సహా అపరిష్కృతంగా ఉన్న కీలక అంశాలపై నిర్ణయం**

మధ్యప్రాచ్యంలో యుద్ధానికి శాశ్వతంగా ముగింపు పలికేందుకు ఉద్దేశించిన తుది ఒప్పందాన్ని ఖరారు చేయడానికి ఇరాన్, అమెరికా ప్రతినిధులు ఆదివారం స్విట్జర్లాండ్‌లో చర్చలు ప్రారంభించారు. ఇరాన్ అణు కార్యక్రమం, లెబనాన్‌లో కాల్పుల విరమణ సహా అపరిష్కృ తంగా ఉన్న కీలక అంశాలపై ఈ సందర్భంగా చర్చించి నిర్ణయం తీసుకుంటారు. మిగతా 2లో...

## రెండేళ్ల పాలనపై ప్రోగ్రెస్ రిపోర్టులు

**సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం**

**ప్రభుత్వ విజయాలను, సాధించిన ప్రగతిని ప్రజలకు వివరించడమే లక్ష్యం**

**గతంలో విడుదల చేసిన 7 శ్వేతపత్రాల తరహాలోనే ఈ నివేదికల రూపకల్పన**

**రాష్ట్రాన్ని విధ్వంసం నుంచి అభివృద్ధి వైపు ఎలా నడిపించామో స్పష్టం చేయాలని సూచన**

**అసత్య ప్రచారాలను వాస్తవాలతో తిప్పికొట్టాలని మంత్రులకు దిశానిర్దేశం**

**అమరావతి :**
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్త వుతున్న సందర్భంగా, ఈ రెండేళ్లలో సాధించిన విజయాలను ప్రజలకు తెలియజేసేందుకు 'ప్రోగ్రెస్ రిపోర్ట్స్' విడుదల చేయాలని ముఖ్యమంత్రి చంద్ర బాబు అధికారులను, మంత్రులను ఆదేశించారు.



గత ప్రభుత్వ హయాంలో జరిగిన విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ఎలా అభివృద్ధి పథంలోకి నడిపించారో ఈ నివేదికల ద్వారా ప్రజలకు వివరించాలని ఆయన స్పష్టం చేశారు.
మిగతా 2లో...

## తెలంగాణలో మాఫియా రాజ్యం నడుస్తుంది: కెటిఆర్

**హైదరాబాద్ :**
రాష్ట్రంలో ప్రభుత్వం లేదని ఒక మాఫియా రాజ్యం నడుస్తుందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. అందినంత దోచుకో.. దొరికిన కాడికి దాచుకో అనే స్కీము నడుస్తుందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ దండుపాళ్యం బ్యాచ్‌కి రేవంత్ రెడ్డి గుంపు మేస్త్రీగా ఉన్నారని, అందుకే అటు రేవంత్ రెడ్డితో పాటు ప్రతి ఒక్క మంత్రి కాంగ్రెస్ నాయకులు అందిన కాడికి దోచుకుంటున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కొడుకు గుండాయిజాన్ని
మిగతా 2లో...



# యోగాతో హెల్దీ ఆంధ్ర

**మొదటిపేజీ తరువాయి**

ప్రశాంత వాతావరణంలో బాబా రామ్‌దేవ్‌తో కలిసి యోగా చేయడం ఎన్నటికీ మరువలేని అనుభూతిని ఇచ్చిందని ఈ సందర్భంగా సీఎం హర్షం వ్యక్తం చేశారు. యోగాకు అంతర్జాతీయ స్థాయిలో అపారమైన గుర్తింపు తెచ్చి, నేడు ప్రపంచవ్యాప్తంగా దాదాపు 190 దేశాల్లో ఈ ఉత్సవాలు నిర్వహించేలా చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మోదీ తన చొరవతో ప్రపంచానికి భారతదేశ శక్తులను చాటుతూ, దేశాన్ని అగ్రభాగాన నిలబెడుతున్నారని కొనియాడారు. సాంకేతికత, ఆధ్యాత్మికతల కలయికతోనే సమాజ భవిష్యత్తు ముడిపడి ఉందని చంద్రబాబు స్పష్టం చేశారు.ఆధ్యాత్మికత, యోగా సాధన ద్వారానే హెల్దీ, వెల్దీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ (సుఖీభవ ఏపీ) సాధ్యమవుతుందని చంద్రబాబు పేర్కొన్నారు. గతంలో విశాఖపట్నంలో 'యోగాంధ్ర-2025' పేరిట భారీ ఎత్తున కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రధాని మోదీ సమక్షంలో గిన్నిస్ బుక్, ప్రపంచ రికార్డులను సృష్టించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. వచ్చే ఏడాది అంతర్జాతీయ యోగా వేడుకలను పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుపతిలో అత్యంత ఘనంగా నిర్వహిస్తామని ప్రకటించారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 1.33 లక్షల కేంద్రాలలో కోటి మందికి పైగా ప్రజలు యోగా సాధన చేస్తున్నారని, ఈ సంస్కృతిని ఇంటింటికీ చేర్చి ప్రజారోగ్యాన్ని కాపాడటమే తమ కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. యోగాను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంలో బాబా రామ్‌దేవ్ చేసిన అమోఘమైన కృషిని ఈ సందర్భంగా సీఎం అభినందించారు. రాష్ట్రంలో యోగా కార్యక్రమాలను పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా జిల్లా, మండల స్థాయి అధికారులను నియమిస్తామని, స్టాండర్డ్ యోగా ప్రొటోకాల్స్ రూపొందించడానికి ఒక నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేస్తామని చంద్రబాబు వెల్లడించారు. ఇందుకోసం 'యోగాంధ్ర' పేరిట ప్రత్యేక డిజిటల్ పోర్టల్‌ను కూడా తీసుకురానున్నారు. అలాగే, రాష్ట్రంలోని స్వర్ణ గ్రామ, వార్డు కార్యాలయాల్లో శాశ్వత యోగా మందిరాలను నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలు జంక్ ఫుడ్, ఫాస్ట్ ఫుడ్‌లను పూర్తిగా దూరంగా పెట్టాలని, రసాయన రహిత ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను ఆహారంగా తీసుకోవడం ద్వారా అనారోగ్యాలను దరిచేరనివ్వకుండా చూసుకోవచ్చని హితవు పలికారు. రాష్ట్రంలో పచ్చదనాన్ని (గ్రీన్ కవర్) 50 శాతానికి పెంచుతామని చెబుతూ.. రాబోయే ఆగస్టు 15వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్ఠాత్మక 'సంజీవని' ప్రాజెక్టును అమలు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ ప్రాజెక్టు ద్వారా వైద్య నిపుణులను ప్రజలకు చేరువ చేయడంతో పాటు యోగాను కూడా అందులో భాగం చేస్తామన్నారు.

## తమిళనాడులో ఘోరం

**మొదటిపేజీ తరువాయి**

కోల్పోయారు. మరో తొమ్మిదిమంది పరిస్థితి విషమంగా ఉంది. 40 మందికి పైగా వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం పెరియపాళయం సమీపంలోని కన్నిగైపైర్ వద్ద ఉన్న 'సెయింట్ పీటర్స్ పాల్ సీఫుడ్స్ ఎక్స్‌పోర్ట్స్ ప్రయి వేట్ లిమిటెడ్'లో ఈ లీకేజీ జరిగింది. ఈ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న వారిలో అత్యధికులు మహిళలే. అసోం, ఒడిశా, జార్ఖండ్‌లకు చెందిన సుమారు 120 మంది వలస కార్మికులు ఫ్యాక్టరీ ప్రాంగణంలోనే నివసిస్తున్నారు. ఆదివారం ఉదయం సీఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ నుంచి అమ్మోనియా లీక్ మొదలై, వేగంగా ప్రాంగణంలోని నివాస ప్రాంతానికి వ్యాపించింది. వారాంతపు సెలవు కావడంతో తమ గదుల్లోనే ఉన్న చాలా మంది కార్మికులు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడగా, కొందరికి నోరు, ముక్కు నుంచి రక్తం కారడం వంటి సమస్యలు తలెత్తాయి.



# సాయికృష్ణ కేసు.. దర్యాప్తునకు సిట్ ఏర్పాటు

**మొదటిపేజీ తరువాయి**

శాంతిభద్రతల విభాగం ఇన్‌స్పెక్టర్ జనరల్ (ఐజీ) ఎం. రవి ప్రకాశ్ ఈ సిట్‌కు నేతృత్వం వహించనున్నారు.

ఈ ప్రత్యేక దర్యాప్తు బృందంలో పశ్చిమ గోదావరి ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మీ, అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ సభ్యులుగా ఉంటారని, బాపట్ల జిల్లా అదనపు ఎస్పీ ఎల్. సుధాకర్‌ను దర్యాప్తు అధికారిగా నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. విచారణను వేగంగా పూర్తి చేసేందుకు అవసరమైన సిబ్బందిని, సాంకేతిక, ఫోరెన్సిక్ సహకారాన్ని పోలీస్ శాఖలోని వివిధ విభాగాల నుంచి తీసుకునేందుకు సిట్‌కు పూర్తి అధికారాలు కల్పించారు.

ఈ కేసులో ప్రధాన ఆరోపణలు ఎదుర్కొంటున్న కృష్ణలంక పోలీస్ స్టేషన్ సస్పెండెడ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) నాగరాజు చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. అక్రమ నిర్బంధం, హత్య, సాక్ష్యాల ధ్వంసం వంటి ఆరోపణలపై సిట్ దర్యాప్తు చేయనుంది. మృతుడు సాయికృష్ణ తల్లి గాదె విజయలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు జూన్ 19న సీఐ నాగరాజుపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్లు 127(4), 127(6), 103(1), 238 కింద కేసు నమోదు చేశారు. సింగ్ నగర్‌లోని ఆయన నివాసంలో టాస్క్ ఫోర్స్ పోలీసులు విచారణ జరుపుతున్నారు. విచారణ అనంతరం నాగరాజును అరెస్ట్ చేసే అవకాశం ఉంది.

### అసలేం జరిగింది?

విచారణ పేరుతో మే 9న తన కుమారుడిని పోలీసులు తీసుకెళ్లారని, అప్పటి నుంచి అతను తిరిగి రాలేదని తల్లి విజయలక్ష్మి ఆరోపిస్తున్నారు. కస్టడీలో చిత్రహింసలకు గురి చేసి, కొట్టి చంపేశారని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ క్రమంలో ఆమె హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేయగా, జూన్ 15న సాయి కృష్ణను కోర్టులో హాజరుపరచాలని పోలీసులను న్యాయస్థానం ఆదేశించింది. పోలీసులు విఫలం కావడంతో గడువును జూన్ 29కి పొడిగించింది.

ఈ ఘటనపై స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జూన్ 17న సీనియర్ ఐపీఎస్ అధికారితో దర్యాప్తునకు ఆదేశించడమే కాకుండా సీఐ నాగరాజును తక్షణమే సస్పెండ్ చేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. దర్యాప్తు బృందాలు ఇప్పటికే విజయలక్ష్మి, ఇతరుల వాంగ్మూలాలను నమోదు చేసి, సీసీటీవీ ఫుటేజీని, ఇతర సాంకేతిక ఆధారాలను సేకరించాయి. సాయికృష్ణను చంపి దహనం చేశారని తల్లి ఆరోపించిన నేపథ్యంలో కృష్ణలంకలోని శ్మశానవాటికలో మే 23 నుంచి 26 మధ్య దహనం చేసిన అనాథ శవాల రికార్డులను కూడా అధికారులు పరిశీలిస్తున్నారు. మరోవైపు మే 1 నుంచి జూన్ 1 వరకు కృష్ణలంక పోలీస్ స్టేషన్ సీసీటీవీ ఫుటేజీని, సాయి కృష్ణ, అతని తల్లి మొబైల్ ఫోన్ల కాల్ డేటా రికార్డులను భద్రపరచాలని న్యాయస్థానం పోలీసులను ఆదేశించింది.

# రేవంత్ ఢిల్లీ టూర్

**మొదటిపేజీ తరువాయి**

వరుస సమావేశాలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగాడ కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, ప్రహ్లాద్ జోషి, అశ్వినీ వైష్ణవ్, మనోహర్‌లాల్ ఖట్టర్, పీయూష్ గోయల్, ఇతర మంత్రుల అపాయింట్మెంట్ కోరినట్టు సమాచారం.రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ

ఢిల్లీ పర్యటనలో ప్రధానంగా కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాత్ సింగ్‌తో సీఎం భేటీ కానున్నట్టు తెలిసింది. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూసీ నది సుందరీకరణ, పునరుజ్జీవన ప్రాజెక్ట్ అభివృద్ధి పనులకు కేంద్ర రక్షణ శాఖ సానుకూలంగా స్పందించిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌లోని బాపూఘాట్ వద్ద అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించడానికి కావాల్సిన 'గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ ' కోసం 83 ఎకరాల భూము లు ఇవ్వడానికి రక్షణ శాఖ అంగీకారం తెలిపింది. గోల్కొండ ఆర్టిలరీ పరిధి లోని రూ. 533 కోట్ల విలువైన భూములు బదలాయింపునకు ఆమోదం తెలిపిం ది. ఈ నేపథ్యంలో ఢిల్లీ పర్యటనలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను కలిసి సీఎం కృతజ్ఞతలు తెలపనున్నారు. అలాగే సికింద్రాబాద్ ఫ్లైఓవర్ నిర్మాణాలకు కంటోన్మెంట్ భూముల అప్పగింత, సైనిక్ స్కూల్, ఇతర రక్షణ భూముల బదలాయింపు అంశాలపై మరోసారి విజ్ఞప్తి చేయనున్నట్టు సమాచారం.

రైతు సమస్యలపై కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషితో చర్చలు

అభివృద్ధితో పాటు రైతులు ఎదుర్కొంటోన్న సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి కేంద్రం దృష్టికి తీసుకెళ్లనున్నారు. ముఖ్యంగా పారా బాయిల్డ్ బియ్యం, ధాన్యం ఉత్పత్తి, బకాయిల విడుదల అంశంపై కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషితో ముఖ్యమంత్రి భేటీ కానున్నట్టు సమాచారం. గత పర్యటనలో భాగంగా పారాబాయిల్డ్ బియ్యాన్ని సేకరించాలని సీఎం కోరారు. అలాగే ఈసారి భారీ దిగుబడి నేపథ్యంలో అంచనాకు మించిన సేకరణ, రాష్ట్రం లో బియ్యం సేకరణలో కలుగుతోన్న ఇబ్బందులపై చర్చించనున్నారు. దీంతో పాటు పాఠశాలలు, హాస్టళ్లు, ఐసీడీఎస్ కేంద్రాల ద్వారా ఫోర్టిఫైడ్ రైస్ కెర్నల్ (ఎఫ్ఆర్‌కే) పంపిణీని పునరుద్ధరించాలని కోరనున్నట్టు అధికార వర్గాలు తెలిపాయి.

**రైల్వే మంత్రితో భేటీ..**

వీటితో పాటు హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టు రెండో దశ విస్తరణ, దానికి సంబంధించిన నిధుల సమీకరణపై సీఎం ప్రత్యేక దృష్టి సారించారు. మెట్రో ప్రాజెక్టు కోసం ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఆర్ఎఫ్‌సీ) నుంచి రుణం పొందే అంశంపై చర్చించేందుకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ అపాయింట్మెంట్ కోరినట్టు తెలిసింది. ఈ భేటీలోడ మెట్రో రైల్ ప్రాజెక్ట్ పురోగతికి సహకరించాలని కోరనున్నారు. అయితేడ కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సమావేశం ఏర్పాటు చేయాల్సిందిగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ రాశారు. ఈ నెల 22 లేదా 23వ తేదీల్లో ఢిల్లీలో ఉంటాననీ.. రైల్వే మంత్రితో సమయం ఖరారు చేయిస్తే, ఇద్దరం కలిసి వెళ్లి తెలంగాణకు అత్యంత కీలకమైన ఈ అంశాలపై చర్చిద్దామని లేఖలో స్పష్టం చేశారు. మెట్రో రైల్ ప్రాజెక్టులో కేంద్ర ప్రభుత్వ జోక్యాన్ని కోరుతూ ఈ నెల 18నే అన్ని వివరాలతో కూడిన లేఖను పంపినట్టు సీఎం గుర్తుచేశారు. కాగాడ ఈ ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని ఒప్పంద పత్రాలు, అనుబంధ డాక్యుమెంట్లు, వాస్తవ రికార్డులతో ఢిల్లీలో ఉండాలని సీఎం అధికారులను ఆదేశించినట్టు సమాచారం. అలాగే కేంద్రమంత్రి పీయూష్ గోయల్ అపాయింట్‌మెంట్‌ను సీఎంఓ కోరినట్టు తెలిసింది. జహీరాబాద్ ఇండస్ట్రీయల్, వరంగల్ మెగా టెక్స్‌టైల్ పార్క్, హైదరాబాద్‌విజయవాడ పారిశ్రామిక కారిడార్, ఇతర అంశాలపై చర్చించనున్నట్టు సమాచారం. వీరితో పాటు కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఇతర మంత్రుల సమయం కోరినట్టు విశ్వసనీయంగా తెలిసింది.

# రెండేళ్ల పాలనపై ప్రోగ్రెస్ రిపోర్టులు

**మొదటిపేజీ తరువాయి**

సోమవారం తన క్యాంపు కార్యాలయంలో మంత్రులు, ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో చంద్రబాబు ఈ కీలక ఆదేశాలు జారీ చేశారు. 2024లో అధికారంలోకి వచ్చిన వెంటనే గత వైసీపీ ప్రభుత్వ పాలనపై ఏడు అంశాల్లో శ్వేతపత్రాలు విడుదల చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, పోలవరం ప్రాజెక్టు, అమరావతి రాజధాని, విద్యుత్, శాంతిభద్రతలు, మైనింగ్, ఎక్సైజ్ వంటి అంశాలపై వాస్తవ పరిస్థితులను ఆ శ్వేతపత్రాల ద్వారా ప్రజల ముందు ఉంచారు.

ఇప్పుడు ఆ శ్వేతపత్రాలకు కొనసాగింపుగా ఈ 'ప్రోగ్రెస్ రిపోర్ట్స్' ఉండాలని సీఎం సూచించారు. వివిధ శాఖల్లో వచ్చిన మార్పులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, పాలనా సంస్కరణలను సమగ్రంగా ఇందులో పొందుపరచాలన్నారు. ప్రభుత్వంపై వస్తున్న అసత్య ప్రచారాలను (ఫేక్ న్యూస్) తిప్పికొట్టేందుకు, వాస్తవాలను ప్రజల ముందు ఉంచి రాష్ట్రాన్ని ఎలా గాడిన పెట్టారో స్పష్టంగా తెలియజేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ నివేదికల ద్వారా రెండేళ్ల ప్రభుత్వ పనితీరును ప్రజలకు సమర్థవంతంగా చేరవేయడమే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

# ప్రశాంతంగా నీట్ రీ టెస్ట్

**మొదటిపేజీ తరువాయి**

ఈ నేపథ్యంలో ఆదివారం నీట్ పరీక్షను మరోసారి నిర్వహించారు. మధ్యాహ్నం 2:00 గంటల నుంచి సాయంత్రం 5:15 గంటల వరకు ఈ పరీక్ష జరిగింది. అయితే వికలాంగ అభ్యర్థులకు సాయంత్రం 6:20 గంటల వరకు పరీక్ష రాయడానికి అనుమతించారు. ఈ పరీక్షను ఇంగ్లీష్‌తో సహా 12 భారతీయ భాషలలో నిర్వహించారు. ఎన్టీఏ అధికారుల సమాచారం ప్రకారం 95,000కు పైగా పరీక్షా గదులలో మొత్తం 1,38,560 సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేశారు. వీటిని జాతీయ, రాష్ట్ర, మంత్రిత్వ శాఖల స్థాయిలో వర్చువల్‌గా పర్యవేక్షిస్తున్నామని ఎన్టీఏ అధికారులు తెలిపారు. అలాగే 51,311 జామర్‌లను అందుబాటులో ఉంచినట్టు కూడా చెప్పారు. పరీక్ష సజావుగా, నిష్పక్షపాతంగా జరిగేలా కేంద్రాల వద్ద డ్రోన్‌లను, అదనపు సిబ్బందిని మోహరించారు. దేశ రాజధానితో సహా అనేక రాష్ట్రాల్లో, పరీక్షా కేంద్రాల వెలుపల వేచి ఉన్న తల్లిదండ్రులు, సంరక్షకుల కోసం ఉచిత తాగునీరు, అల్పాహారం కూడా ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు. దేశరాజధాని ఓఖ్లాలోని ఎన్టీఏ ప్రధాన కార్యాలయం నుంచి పరీక్ష సజావుగా నిర్వహించేందుకు ఏర్పాట్లను కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ సమీక్షించారు. "పరీక్షను సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశాం" అని విద్యా మంత్రిత్వ శాఖ తెలిపింది. కొంత మంది అభ్యర్థులు, అభ్యర్థుల తల్లిదండ్రులతో ఈ సందర్భంగా ధర్మేంద్ర ప్రధాన్ మాట్లాడారు. తమ సమస్యలను వారు మంత్రికి తెలియచేశారు.

## తెలంగాణలో మాఫియా రాజ్యం నడుస్తుంది: కెటిఆర్

**మొదటిపేజీ తరువాయి**

కాంగ్రెస్ కనుసన్నల్లోనే రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్‌లో 180 ఎకరాల ప్రభుత్వ సీలింగ్ భూమిని ప్రైవేట్ వారికి రాసిచ్చిన విషయాన్ని కెటిఆర్ గుర్తుచేశారు

స్వయంగా ముఖ్యమంత్రే ప్రతి ఒక్కరినీ బెదిరిస్తూ మంత్రులు పారిశ్రామికవేత్తల తలలకు తుపాకులు పెడుతూ డబ్బులు ఇస్తారా చస్తారా అని బ్లాక్ మెయిల్ చేస్తున్నారని విమర్శించారు. రెండున్నర సంవత్సరాలుగా హైదరాబాద్ నగరంలో ఒక్క ఇల్లు కూడా కట్టని కాంగ్రెస్ పార్టీ వేలాది ఇండ్లను కూల్చేందుకు మాత్రం సిద్ధమవుతున్నారని ఆరోపించారు. ఉన్న సిటీని వదిలిపెట్టి సిఎం తాను కబ్జా చేసిన వేలాది ఎకరాలను కాపాడుకోవడం కోసమే ఫ్యూచర్ సిటీ పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. రేవంత్‌రెడ్డి తన భూములు చూసుకోవడానికే ఉనికిలో లేని ఫ్యూచర్ సిటీకి అప్పుడప్పుడు వెళ్లి వస్తున్నారని ఆరోపించారు. రాజేంద్రనగర్ స్థానిక ఎంఎల్ఏ అభివృద్ధి పేరుతో పార్టీ మారారని.. కానీ, ఈ రెండున్నర సంవత్సరాలలో చేసిన ఒక్క అభివృద్ధి పని అయినా చెప్పగలరా..? అని కెటిఆర్ ప్రశ్నించారు. ఎంతమంది పెద్ద నేతలు పోయినా గులాబీ సైన్యం బలంగా అలాగే ఉన్నదని చెప్పారు. రానున్న ఎన్నికల్లో కెసిఆర్‌ని తిరిగి ముఖ్యమంత్రిగా తీసుకువచ్చి గులాబీ జెండాను ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కెటిఆర్ పార్టీ సభ్యత్వ నమోదుతో పాటు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ఐఆర్ పైన కార్యకర్తలకు కెటిఆర్ దిశానిర్దేశం చేశారు.

# శారీరక ఫ్లెక్సిబిలిటీ మన లక్ష్యం కావాలి

**మొదటిపేజీ తరువాయి**

వేలాది మంది ఉత్సాహవంతులైన ప్రతినిధులు, సాధారణ ప్రజలతో కలిసి సామూహిక యోగాసనాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సంవత్సరం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని 'ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగా' అనే ప్రత్యేక నినాదంతో (థీమ్) నిర్వహించారు. వయసుతో సంబంధం లేకుండా శారీరక చలనశీలత, మానసిక ప్రశాంతత, రోగనిరోధక శక్తిని పెంపొందించుకోవడంలో యోగా ఎంతగానో దోహదపడుతుందని ఈ సందర్భంగా ప్రధాని నొక్కిచెప్పారు.రెడ్ రోడ్‌పై ఏర్పాటు చేసిన భారీ బహిరంగ వేదిక నుంచి మోదీ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. యోగా అనేది ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందిని అనుసంధానించే ఒక గొప్ప సామూహిక శక్తిగా ఎదిగిందని కొనియాడారు. "మనం 20 ఏళ్ల వయసులో ఉన్నప్పటి కంటే 40 ఏళ్ల వయసు వచ్చేసరికి మరింత శారీరక ఫ్లెక్సిబిలిటీని సాధించడమే మన లక్ష్యం కావాలి" అని పిలుపునిచ్చారు. కోల్‌కతా నగరం ఈ ప్రధాన జాతీయ కార్యక్రమానికి ఆతిథ్యం ఇవ్వడం ఇదే తొలిసారి కావడంతో, నగరవ్యాప్తంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఈ వేడుకల సన్నాహకంగా నగరంలో ముందస్తుగా 'దౌడ్ సే ధ్యాన్' (పరుగు నుండి ధ్యానం వైపు) మారథాన్, డ్రోన్ ప్రదర్శనలు నిర్వహించారు. ముఖ్యంగా గంగానదిపై 500 పడవల్లో ఒకేసారి యోగాసనాలు వేసి గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించేందుకు చేసిన ప్రయత్నం అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సహా పలువురు ఉన్నతాధికారులు రాజకీయాలకు అతీతంగా పాల్గొని యోగా విశిష్టతను చాటారు.భారతదేశం ప్రతిపాదించిన ఈ యోగా సంస్కృతి ప్రపంచవ్యాప్తంగా డిజిటల్, భౌతిక రూపాల్లో విస్తరించింది. విదేశాల్లోని దాదాపు 210 భారతీయ దౌత్య కార్యాలయాల సమన్వయంతో అంతర్జాతీయంగా 2,500కి

# చర్చలు షురూ

**మొదటిపేజీ తరువాయి**

చర్చలలో పాల్గొనేందుకు అమెరికా ఉపాధ్యక్షు డు జేడీ వాన్స్ ఇప్పటికే స్విట్జర్లాండ్ చేరుకున్నారు. తెల్లవారుజామున ఎమ్మెన్ వైమానిక స్థావరంలో సతీమణి ఉషా వాన్స్‌తో కలిసి దిగిన ఆయన సాయుధ గార్డులు పహరా కాస్తున్న అనేక చెక్ పాయింట్లు, పచ్చని కొండలను దాటుకుంటూ ఓ ఇరుకైన రహదారి మీదుగా రిసార్టుకు చేరుకున్నారు. బర్గెన్‌స్టాక్ పట్టణం లోని విలాసవంత మైన హోటల్ కాంప్లెక్స్‌లో చర్చలు జరుగుతున్నా యి. వాన్స్‌తో పాటు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రత్యేక ప్రతినిధి స్టీవ్ విట్‌కాఫ్, ట్రంప్ అల్లుడు జేర్డ్ కుష్నర్ కూడా చర్చలలో భాగస్వాములవుతున్నారు. తొలి విడత చర్చలకు మధ్యవర్తిత్వం వహించిన పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, సైనిక దళాల ప్రధానాధికారి అశిమ్ మునీర్ కూడా స్విట్జర్లాండ్ చేరుకున్నారు. 'ఇస్లామా బాద్ ఎంఓయూ' అమలుపై జరిగే ఉన్నత స్థాయి చర్చలలో వీరు కూడా పాల్గొంటారని పాక్ ప్రధాని కార్యాలయం సామాజిక మాధ్యమ వేదిక ఎక్స్‌లో తెలిపింది. ఖతార్ ప్రధాని షేక్ మహమ్మద్ బిన్ అబ్దుల్ రహమాన్ బిన్ జాసిమ్ అల్ థానీ కూడా చర్చలలో పాల్గొనే అవకాశం ఉన్నదని తెలుస్తోంది. చర్చలలో ఇరాన్ బృందానికి పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ బాఘర్ ఘలీబఫ్, విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ నేతృత్వం వహిస్తుండగా సీcయర్ సెక్యూరిటీ, సెంట్రల్ బ్యాంక్, చమురు అధికారులు సభ్యులుగా ఉన్నారు.

**ఎంఓయూలోని మరిన్ని విషయాలను బయటపెట్టిన పెజెష్కియాన్**

అమెరికాతో కుదుర్చుకున్న ఎంఓయూలో ఉన్న మరికొన్ని అంశాలను ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ బయటపెట్టా రు. ఆయన అందించిన వివరాల ప్రకారం స్తంభింపజేసిన ఇరాన్ ఆస్తులలో ఆరు బిలియన్ డాలర్లు ఖతార్ వద్ద ఉన్నాయి. ఎంఓయూ ప్రకారం ఇప్పుడు అవి ఇరాన్ కు తిరిగి వస్తాయి. 'ఎంఓయూలో నిబంధనలన్నీ మాకు అనుకూలంగా ఉన్నాయి. చర్చలు, సంప్రదింపులలో మేము సాధించినవి త్వరలోనే తెలుస్తాయి' అని పెజెష్కియాన్‌ను ఉటంకిస్తూ తస్నిమ్ వార్తా సంస్థ తెలియజేసింది. గతంలో అమెరికా వేటినైతే నిషేధించిందో ఇప్పుడు వాటినే ఇరాన్ ప్రజల హక్కు లుగా ప్రకటించిందని ఆయన చెప్పారు. స్విట్జర్లాండ్ చర్చలపై అసంతృప్తి వ్యక్తం చేసే వ్యక్తి ఎవరైనా ఉంటే ఆయన ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూయేనని వ్యాఖ్యాcచారు. 'మా వద్ద అణుబాంబు ఉండకూడదన్నది అమెరికా ప్రధాన ఉద్దేశం. మాకు అణుబాంబు వద్దని అమరుడైన మా సుప్రీం నేత పదే పదే చెప్పారు. అదే విషయాన్ని లిఖితపూర్వకంగా చెప్పాలని అమెరికా అడిగింది. మేము అలాగే రాసి ఇచ్చాం' అని అన్నారు. కాగా ఎంఓయూలోc 14 పాయింట్లలో మొదటి దానినే అమెరికా అమలు చేయలేకపోతోందని ఇరాన్ సుప్రీం నేత మొజ్తాబా ఖమేనీ సలహాదారు మహమ్మద్ మఖ్బర్ ఎద్దేవా చేశారు. లెబనాన్‌లో దాడులు సహా అన్ని రకాల సైcక చర్యలు ఆగిపోతాయని ఎంఓయూలో అమెరికా హామీ ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. ఒప్పందం కేవలం కాగితాలకే పరిమితమైనంత కాలం మధ్యప్రాచ్య చమురు సరఫరాలు నిలిచిపోతాయని స్పష్టం చేశారు. ఎంఓయూలో ఇచ్చిన హామీల అమలుకు పట్టుబడతామని ఇస్మాయిల్ బాఘై చెప్పారు.

**హార్ముజ్‌పై భిన్న వాదనలు**

తుది విడత చర్చలు జరిపేందుకు వీలుగా కాల్పుల విరమణను ఇరాన్, అమెరికా దేశాలు మరో 60 రోజులు పొడిగించిన విషయం తెలిసిందే. లెబనాన్‌లో ఇజ్రాయిల్ దాడులను నిరసిస్తూ హార్ముజ్ జలసంధిని మరోసారి మూసివేస్తున్నామని ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) ఇప్పటికే ప్రకటించింది. అయితే హార్ముజ్‌లో వాణిజ్య నౌకల రాకపోకలు యథావిధిగా కొనసాగుతున్నాయని, శనివారం యాభై ఐదు నౌకలు హార్ముజ్ మీదుగా ప్రయాణించాయని అమెరికా సెంట్రల్ కమాండ్ చెప్పింది. ఈ నౌకలలో 17 మిలియన్ బ్యారల్స్ చమురు అంతర్జాతీయ మార్కెట్లకు రవాణా అవుతోంది.

**లెబనాన్‌లో కొనసాగిన ఇజ్రాయిల్ దాడులు**

ఓ వైపు ఇరాన్, అమెరికా, పాకిస్తాన్, ఖతార్ నేతలు స్విట్జర్లాండ్‌లో చర్చలు ప్రారంభించగా మరోవైపు దక్షిణ లెబనాన్‌పై ఇజ్రాయిల్ సేనలు బాంబు దాడులు కొనసాగించాయి. ఇజ్రాయిల్ వైపు నుంచి అనేక డ్రోన్లు లెబనాన్‌లోని లక్ష్యాల వైపు దూసుకొచ్చాయి. ఇజ్రాయిల్ దాడుల కారణంగా గత రెండు రోజులలో అనేక మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. శనివారం జరిగిన దాడులలో 16 మంది చనిపోగా 12 మంది గాయపడ్డారు. టైర్ జిల్లాలోని బరిష్ గ్రామంపై జరిగిన దాడిలో ఒకే కcటుంబానికి చెందిన నలుగురు చనిపోయారు. అలాగే పశ్చిమ బెక్కా వ్యాలీలోని సొహ్మార్‌లో ఓ ఇంటిపై జరిగిన దాడిలో అందులో నివసిస్తున్న నలుగురు మరణించగా ఒకరు గాయపడ్డారు. సిడన్ జిల్లాలోని ఖానారిట్‌పై జరిగిన దాడిలో ఏడుగురు చనిపోగా 13 మంది గాయపడ్డారు. శుక్రవారం వివిధ ప్రాంతాలపై ఇజ్రాయిల్ జరిపిన దాడులలో 83 మంది మరణించగా 141 మంది గాయపడ్డారని లెబనాన్ ప్రజారోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది.

**డీల్ కుదరకపోతే (హార్ముజ్‌లో సుంకాలు విధిస్తాం : ట్రంప్**

అరవై రోజుల కాల్పుల విరమణ గడువు ముగిసే లోగా ఇరాన్‌తో తుది ఒప్పందం జరగకపోతే హార్ముజ్ జలసంధిలో ప్రయాణించే నౌకలపై టోల్స్ (సుంకాలు) విధిస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించారు. 'కాల్పుల విరమణ అమలులో ఉన్నంత కాలం సుంకాలు ఉండవు. వాటిని విధించేది మేమే. మేము ఆ పని చేసే వరకూ అవి ఉండవు. ఒప్పందం కుదరని పక్షంలో మాత్రం మధ్యప్రాచ్య దేశాలకు అందించిన సేవల నిమిత్తంcగత, ప్రస్తుత, భవిష్యత్ ఖర్చుల భర్తీ కోసంcఅమెరికా స్వయంగా సుంకాలు విధిస్తుంది' అని ఆయన తన సామాజిక మాధ్యమ వేదిక ట్రూత్ సోషల్‌లో తెలిపారు.

**చర్చల ఎజెండాపై ఇరాన్ ఏమంది?**

ఇజ్రాయిల్-హిజ్బుల్లా మధ్య లెబనాన్‌లో జరుగుతున్న ఘర్షణలు ఈ చర్చల ఎజెండాలో అగ్ర స్థానంలో ఉంటాయని ఇరాన్ తెలియజేసింది. ఇచ్చిన హామీలన్నిం టినీ ఇజ్రాయిల్ ప్రభుత్వం ఉల్లంఘిస్తూనే ఉన్నదని, కాబట్టి చర్చలలో అదే ప్రధానాంశం అవుతుందని ఇరాన్ విదేశాంగ ప్రతినిధి ఇస్మాయిల్ బాఘై చెప్పారు. స్తంభింపజేసిన ఆస్తులను ఇరాన్ కు అందుబాటులోకి తేవడం, ఇరాన్ చమురు అమ్మకాలకు అవసరమైన లైసెన్సులు జారీ చేయడం కూడా చర్చల ఎజెండాలో ఉన్నాయని వివరించారు. కాగా కాల్పుల విరమణ కొనసాగుతుందన్న నమ్మకం ఉన్నదని స్విట్జర్లాండ్ బయలుదేరి వెళ్లడానికి ముందు వాన్స్ చెప్పారు. హార్ముజ్‌ను ఇరాన్ మూసివేసిందని చెప్పడానికి ఆధారాలేవీ లేవని ఆయన అన్నారు

# హ్యాపీ ఫాదర్స్ డే మై డియర్ డాడీ...

**● పెంట హర్షమల్లిక.. త్రీలోత్రీణీ...**




**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 21** మా తండ్రి గొప్పతనాన్ని , పిల్లల కోసం ఆయన పడే త్యాగాన్ని గుర్తు చేసు కుంటూ ప్రతి సంవత్సరం జూన్ మూడవ ఆదివారం 'ఫాదర్స్ డే' ను ఘనంగా జరుపుకుంటారు. అయితే , ఈ వేడుక వెనుక ఎంతో భావోద్వేగమైన చరిత్ర ఉంది. ఫాదర్స్ డే వెనుక ఉన్న కథ1909లో వాషింగ్టన్‌లోని స్పోకేన్‌కు చెందిన సోనోరా స్మార్ట్ డాడ్ అనే మహిళ మొదటి సారి గా ఫాదర్స్ డేను ప్రతి పాదించారు. ఆమె తల్లి మరణించిన తరువాత , ఒక అంతర్యుద్ధ సైనికుడైన ఆమె తండ్రి (విలియం జాక్సన్ స్మార్ట్) తన ఐదుగురు పిల్లలను ఒంటరి గా పెంచి ఎంతో కష్టపడ్డారు. తండ్రి చేసిన ఈ త్యాగానికి గుర్తింపుగా , మదర్స్ డే తరహాలోనే ఫాదర్స్ డే కూడా ఉండాలని సోనోరా భావించారు. ఆమె అవిశ్రాంత కృషి ఫలితంగా 1910 జూన్ 19న తొలి సారిగా ఫాదర్స్ డేను జరుపుకున్నారు. ఆ తర్వాత 1972లో అమెరికా అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్ దీనిని అధికారిక జాతీయ సెలవు దినంగా ప్రకటించారు. మరో విషాద కరమైన సంఘటన అమెరికాతో పాటు ఇతర దేశాల్లో దీని ఆవిర్భావానికి మరొక సంఘటన కూడా కారణం. 1903లో వెస్ట్ వర్జీనియాలోని ఒక బొగ్గు గని ప్రమాదంలో సుమారు 362 మంది ప్రాణాలు కోల్పోయారు. ఆ మృతుల జ్ఞాపకార్థం , మరుసటి సంవత్సరం 1904లో చర్చి ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక స్మారక ప్రార్థనలు జరిపారు. ఇది కూడా తండ్రుల స్మరణార్థం ఒక రోజు జరుపు కోవాలనే ఆలోచనకు పునాది వేసింది. ఫాదర్స్ డే ప్రాముఖ్యత కుటుంబ పోషణ కోసం ఒక తండ్రి పడే కష్టం , పిల్లలభవిష్యత్తు కోసం ఆయన చూపే అంకితభావానికి కృతజ్ఞతగా ఈ రోజును జరుపుకుంటారు. నాన్నతో గడిపిన మధురమైన జ్ఞాపకాలను గుర్తు చేసు కోవడం , ఆయనకు ఇష్టమైన బహుమతులు ఇవ్వడం , ఆయనకు సంతోషాన్నిచ్చే సమయాన్ని కేటాయించడం ఈ రోజు ప్రత్యేకత అందుకే మా నాన్నగారికి హ్యాపీ ఫాదర్స్ డే శుభాకాంక్షలు. మేము మరో జన్మలో కూడా మా డాడీకి పిల్లలుగానే పుట్టాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నాము.

# జిల్లా కోర్టు ఆవరణలో యోగ డే వేడుకలు...

**● ఆసనాలను ఆచరించిన జిల్లా ప్రధాన న్యాయ మూర్తి..న్యాయవాదులు**





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 21**జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ , యాదాద్రి భువనగిరి అధ్యక్షులు , జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయ రాజు అధ్యక్షతన కోర్టు ఆవరణలో ఆదివారం రోజు యోగ డే సందర్భంగా యోగ ఆసనాలను ఘనంగా నిర్వ హించారు. ఈ కార్య క్రమంలో మొదటి అదనపు జిల్లా న్యాయ మూర్తి పి. ముక్తిదా , స్పెషల్ సెషన్స్ జడ్జి మిలింద్ కాంబ్లి , జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి. మాధవి లత , ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి జి. స్వాతి , అదనపు జూనియర్ సివిల్ జడ్జి రఫీక్ , బార్ అసోసియేషన్ అధ్యక్షులు , కార్యదర్శి ఎన్. విద్యాసాగర్ , యాదగిరి , పి.పి. కేశవరెడ్డి , న్యాయ వాది యోగ ఇన్స్ట్రక్టర్ లు గడ్డం. శ్రీనివాస్ , భాస్కర్ , న్యాయవాదులు , కోర్టు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# యోగాతోనే మానసిక, శారీరక ఆరోగ్యం:

**● ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణ రావు**

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూన్ 21:**తెలంగాణ ప్రభుత్వ ఆయుష్ (ఆయుష్ ) విభాగం, జిల్లా యంత్రాంగం సంయుక్త ఆధ్వర్యంలో "యోగ ఫర్ హెల్తీ ఏజింగ్" (యోగ ఫర్ హెల్త్య్ ఆగేయింగ్ ) అనే అంశంపై ఆదివారం పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని యోగా శిబిరం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులతో కలిసి యోగా ఆసనాలు వేసి అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమానికి విచ్చేసిన ప్రభుత్వ విప్‌కు అధికారులు మొక్క అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి యోగా శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ, "భారతదేశం యోగాకు పుట్టినిల్లు. ప్రపంచవ్యాప్తంగా యోగా




ప్రాచుర్యం పొందడం ప్రతి భారతీయుడికి గర్వకారణం. యోగాను జీవితంలో భాగం చేసుకుంటే మానసిక ప్రశాంతత, శారీరక దృఢత్వం, ఆరోగ్యకరమైన జీవనశైలి అలవడుతుంది. మందుల కంటే యోగా ఆసనాలే ఆరోగ్యానికి మేలు చేస్తాయి. యోగా కేవలం వ్యాయామం మాత్రమే కాదు, అది సంపూర్ణ జీవన విధానం. సమాజంలో శాంతి, స్థిరత్వం నెలకొనాలంటే యోగా వంటి సాధన అవసరం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో



పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, జిల్లా వైద్యాధికారి డా. ప్రమోద్ కుమార్, డీసీపీ రాం రెడ్డి, సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ నరేష్, జిల్లా ఆయుష్ ఇన్‌చార్జ్ డా. అరుణ, కౌన్సిలర్లు, ఐటీఐ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, యోగా పండితులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, యోగా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్న వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు



**ప్రజా వాణి వేములవాడ టౌన్ 21 జూన్ 2026**విజయవాడలో కొలువై ఉన్న ఇంద్రకీలాద్రి శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని ఆదివారం వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, దర్శించుకున్నారు. వారితో పాటు వేములవాడ మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, నాయకులు కూడా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ మాట్లాడుతూ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ గారిపై కనకదుర్గమ్మ ఆశీస్సులు ఉండాలని అలాగే వేములవాడ పట్టణ ప్రజలు, వ్యాపారస్తులు, రైతంగం ఆయురారోగ్యాలతో, సంతోషంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురిసి, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు నిండాలని తాము ప్రత్యేకంగా ప్రార్థించామని ఆయన పేర్కొన్నారు. దర్శనానంతరం ఆలయ అధికారులు మున్సిపల్ చైర్‌పర్సన్ పుల్కం రాజుకు, ప్రజాప్రతినిధులకు అమ్మవారి శేష వస్త్రంతో వారిని సత్కరించి, వేద ఆశీర్వచనాలతో పాటు స్వామివారి లడ్డూ ప్రసాదాలను అందజేశారు.

# కలెక్టరేట్ లో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు...

- ఆసనాలను ఆచరించిన జిల్లా అధికారులు.
- యోగ ద్వారా మానసికంగా శారీరకంగా ఆరోగ్యం మెరుగు.
- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం. మనోహర్.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 21** 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన యాదాద్రి భువనగిరి జిల్లా యంత్రాంగం 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం–2026) సందర్భంగా ఆదివారం రోజు రాయగిరిలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడిఓసి) ప్రాంగణంలో సామూహిక యోగా ప్రదర్శన కార్యక్రమం ఘనంగా నిర్వహించ బడింది. జిల్లా కలెక్టర్ , జిల్లా మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్య క్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి , డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సెరికల్చర్) ,



నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ , విద్యార్థులు , ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ , ఫుడ్ సేఫ్టీ అధికారి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా వైద్య , ఆరోగ్య అధికారి డా. మనోహర్ , ఎన్ సి డి ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. వీణ , ప్రోగ్రామ్ ఆఫీసర్ వంశీకృష్ణ , వైద్య , ఆరోగ్య శాఖ



అధికారులు , సిబ్బంది , ఆయుష్ శాఖ అధికారులు , సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని యోగా ఆసనాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ యోగా ద్వారా శారీరక , మానసిక , ఆధ్యాత్మిక ఆరోగ్యం మెరుగుపడు తుందని , ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను భాగంగా చేసు కోవాలని సూచించారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగా ఒక ఉత్తమ సాధనమని పేర్కొన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు , ఉద్యోగులు , విద్యార్థులు , ప్రజలు ఉత్సాహంగా పాల్గొని అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేశారు.

# యోగాతోనే మానసిక, శారీరక ఆరోగ్యం సాధ్యం

**● సర్పంచ్ బొల్లం శ్రీధర్**



**బెజ్జంకి,జూన్ 21 (ప్రజావాణి)** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని బెజ్జంకి సర్పంచ్ బొల్లం శ్రీధర్ ఆధ్వర్యంలో ఆదివారం యోగా శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బొల్లం శ్రీధర్ మాట్లాడుతూ, భారతదేశం యోగాకు పుట్టినిల్లని, వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా యోగాకు లభిస్తున్న ఆదరణ ప్రతి భారతీయుడికి గర్వకారణమని పేర్కొన్నారు. యోగాను నిత్యజీవితంలో అలవాటు చేసుకోవడం ద్వారా మానసిక ప్రశాంతత, శారీరక దృఢత్వం, ఆరోగ్యకరమైన జీవనశైలి సాధ్యమవుతుందని తెలిపారు. మందులపై ఆధారపడటంకంటే యోగా ఆసనాలు ఆరోగ్య పరిరక్షణకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. యోగా కేవలం వ్యాయామం మాత్రమే కాకుండా సంపూర్ణ జీవన విధానమని, సమాజంలో శాంతి, స్థిరత్వం నెలకొనాలంటే యోగా వంటి సాధన అవసరమని తెలిపారు.

# డెంగ్యూ వ్యాధి పై అప్రమత్తత అవసరం

**● డెంగ్యూ గురించి అవగాహన కలిగి ఉండాలి**

**మంథని నియోజక వర్గం, జూన్ 21, ప్రజావాణి:**ప్రతి సంవత్సరం మే 16న భారత దేశంలో జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని జరుపు కుంటారు. ఈ దినోత్సవం ప్రధాన ఉద్దేశ్యం దేశవ్యాప్తంగా ప్రజల్లో డెంగ్యూ జ్వరం గురించి అవగాహన పెంచడం, నివారణ చర్యలను ప్రోత్సహించడం, అలాగే ఈ వ్యాధి యొక్క ప్రమాదకర తీవ్రతను గుర్తించి సకాలంలో చికిత్స తీసుకోవాలన్న సందేశాన్ని కలిగించడం. కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించ బడతాయి. డెంగ్యూ, డెంగ్యూ వైరస్ వల్ల కలిగే వైరల్ జ్వరం. ఇది ముఖ్యంగా ఏడిస్ ఈజిప్టి మరియు ఏడిస్ ఆల్బోపిక్టస్ అనే దోమల ద్వారా వ్యాపిస్తుంది. వర్షాకాలం ప్రారంభమైన తర్వాత నీటి నిల్వలు పెరిగిన నేపథ్యంలో ఈ దోమల ఉత్పత్తికి అనుకూలమైన పరిస్థితులు ఏర్పడి, డెంగ్యూ వ్యాప్తికి కారణమవుతున్నాయి. ఇటీవల జనాభా పెరుగుదల, వాతావరణ మార్పుల కారణంగా దేశ వ్యాప్తంగా డెంగ్యూ కేసులు ఏడు రోజూ పెరిగి పోతున్నాయి. ఇది ఇప్పుడు ఒక పెద్ద ప్రజా ఆరోగ్య సమస్యగా మారింది. డెంగ్యూ లక్షణాలలో అధిక జ్వరం, తీవ్రమైన తలనొప్పి, కళ్ల వెనుక భాగంలో నొప్పి, శరీరంలో ఎరుపు మచ్చలు, వాంతులు, రక్తస్రావం వంటి లక్షణాలు ఉంటాయి. కొంతమందిలో ఈ జ్వరం తీవ్రమైన రూపంలోకి మారి, రక్తపోటు తక్కువ కావడం, అంతర్గత రక్తస్రావం వంటి పరిస్థితులకు దారి తీయగలదు. అంతుచిక్కని ముప్పుగా మారే ఈ వ్యాధిని ఎదుర్కోవాలంటే ముందుగానే గుర్తించడం, జాగ్రత్త చర్యలు తీసుకోవడం చాలా అవసరం.



డెంగ్యూ నివారణకు వ్యక్తిగత, కుటుంబ, సామాజిక స్థాయిలో చర్యలు అత్యంత అవసరం. ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూడడం, దోమలు ఉత్పత్తి అయ్యే తాత్కాలిక నీటి నిల్వలను తొలగించడం, వారానికి ఒక

రక్షణ చర్యలు తీసుకోవాలి:

రోజు డ్రై డే పాటించి నీటి పాత్రలను ఖాళీ చేయడం వంటి చర్యలు చాలా ప్రభావ వంతంగా ఉంటాయి. దోమల కాటు నుండి రక్షణ కోసం పూర్తిగా శరీరాన్ని కప్పే బట్టలు ధరించడం, దోమలు నివారించే కాయిల్లు, క్రీములు వాడటం, దోమ తెరలు ఏర్పాటు చేయడం వంటి ప్రతిరక్షణ చర్యలు కూడా కీలకం. ఈ దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశ వ్యాప్తంగా వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు కలిసి ప్రజల్లో డెంగ్యూపై చైతన్యం కలిగించేందుకు ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తాయి. ముఖ్యంగా పోస్టర్లు, కరపత్రాల పంపిణీ, ప్రజలతో సమావేశాలు, ర్యాలీలు, డెంగ్యూ నివారణపై ప్రదర్శనలు జరుగుతాయి. ఆరోగ్య శాఖ డెంగ్యూ పట్ల ముందస్తుగా చర్యలు తీసుకునేలా జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో నిఘా వ్యవస్థను బలోపేతం చేస్తోంది. ఈ సంవత్సరం "ఆక్టివ్ ఈవెంట్ డెంగ్యూ సరౌండింగ్ హెల్తీ లివింగ్" ప్రకటించ బడింది. దీని ద్వారా ప్రజలందరూ ముందస్తు జాగ్రత్తలు పాటించడం, తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం, ఆరోగ్యకరమైన జీవన శైలిని పాటించడం ద్వారా డెంగ్యూను నివారించ గలమన్న సందేశం నొక్కి చెబుతోంది. డెంగ్యూ నివారణ ప్రభుత్వది మాత్రమే బాధ్యత కాదు. ప్రతి ఇంటి స్థాయి నుంచి సామూహిక స్థాయికి, ప్రతి వ్యక్తి నుంచి సమాజం వరకు ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వ్యవహరించి నప్పుడే డెంగ్యూపై విజయం సాధించగలం. మే 16న జరిగే జాతీయ డెంగ్యూ దినోత్సవం కేవలం ఒక ఆరోగ్య దినోత్సవంగా కాకుండా, సమిష్టిగా తీసుకోవాల్సిన కార్యాచరణ దిశగా మారాలని ఆశిద్దాం.

# విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించాలి -- ఆదిత్య హాస్పిటల్ చైర్మన్ మగ్గిడి తిరుపతి



**ప్రజావాణి -- జన్నారం**జన్నారం మండలంలోని విద్యార్థులు చదువులో రాణించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆదిత్య హాస్పిటల్ చైర్మన్ మగ్గిడి తిరుపతి పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యార్థులకు అనేక విద్యా మరియు ఉద్యోగ అవకాశాలను కల్పిస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకొని కష్టపడి చదవాలని సూచించారు. ఈ విద్యా సంవత్సరంలో జన్నారం మండలానికి చెందిన విద్యార్థులు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో మంచి ఫలితాలు సాధించడం అభినందనీయమని అన్నారు. నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తు అని పేర్కొంటూ, సమయపాలనతో పాటు టైమ్ టేబుల్ ప్రకారం చదివితే ఐఏఎస్, ఐపీఎస్, ప్రభుత్వ ఉద్యోగాలు మరియు ఇతర ఉన్నత ఉద్యోగాలను సాధించే అవకాశం ఉంటుందని తెలిపారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు మరియు మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. జన్నారం మండల ప్రజలకు ఆదిత్య హాస్పిటల్ ద్వారా అత్యవసర వైద్య సేవలు అందిస్తున్న వైద్యులు మరియు సిబ్బందికి ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారని తెలిపారు. ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్న ఆదిత్య హాస్పిటల్ యాజమాన్యాన్ని ప్రజలు అభినందిస్తున్నారని పేర్కొన్నారు. అలాగే విద్యార్థులు చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, పాఠశాలల్లో ఏవైనా విద్యా సంబంధిత సమస్యలు ఉంటే సంబంధిత అధికారులకు లేదా ప్రజావాణి ప్రతినిధులకు తెలియజేయాలని సూచించారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకుని జన్నారం మండలానికి మంచి పేరు తీసుకురావాలని అదిత హాస్పిటల్ చైర్మన్ మగ్గిడి తిరుపతి కోరారు.

సోమవారం,
జూన్ 22, 2026
మన సమస్త ప్రజావాణి
తెలుగు డైలీ
4

## జన్నారం మండలంలో నాసిరకం నిర్మాణ పనులపై విచారణ చేపట్టాలి: ప్రజల డిమాండ్





**ప్రజావాణి -- జన్నారం**ఖానాపూర్ నియోజకవర్గంలోని జన్నారం మండల పరిధిలో ఉన్న 29 గ్రామపంచాయతీలలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నాసిరకం మెటీరియల్ వినియోగిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సీసీ రోడ్లు, కల్వర్టులు, ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ ఆసుపత్రులు, క్వార్టర్లు మరియు ఇతర ప్రభుత్వ భవనాల నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం కేటాయించిన నిధులతో చేపడుతున్న పనుల్లో తక్కువ నాణ్యత గల సిమెంట్, నిర్మాణ సామగ్రి ఉపయోగిస్తూ కాంట్రాక్టర్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. పనుల నాణ్యతను పరిశీలించాల్సిన అధికారులు సరైన తనిఖీలు నిర్వహించకుండా బిల్లులకు అనుమతులు ఇస్తున్నారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ఈ నేపథ్యంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్ స్వయంగా జన్నారం మండలంలోని వివిధ గ్రామాల్లో జరుగుతున్న నిర్మాణ పనులను పరిశీలించి, నాసిరకం మెటీరియల్ వాడిన చోట్ల సమగ్ర విచారణ జరిపించాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే క్వాలిటీ కంట్రోల్ అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, నాణ్యత ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.అదేవిధంగా పనులను సక్రమంగా పరిశీలించకుండా బిల్లులు మంజూరు చేసిన అధికారులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వ నిధుల దుర్వినియోగాన్ని అరికట్టి, అన్ని అభివృద్ధి పనులు నాణ్యతతో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని జన్నారం మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి



**దేవరకొండ ప్రజావాణి జూన్ 21** తెలంగాణ భావజాల వ్యాప్తి కోసం తన జీవితాన్నే అంకితం చేసిన మహనీయులు, తెలంగాణ స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా ఈరోజు గుడిపల్లి గ్రామపంచాయతీలో గ్రామ సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వారిని స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూతం సైదులు, కొమ్ము నాగయ్య, భూతం శ్రీనివాస్, గంటల యాదయ్య, చిన్నపాక మహేష్, చిన్న పాక వెంకటమ్మ గ్రామపంచాయతీ సిబ్బంది ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## మిథున్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కళ్యాణ్ భరత్





**మన ప్రజావాణి తిరుపతి, జూన్ 21**రాజంపేట పార్లమెంట్ సభ్యుడు, వైఎస్సార్సీపీ నాయకుడు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని రాష్ట్ర విద్యార్థి విభాగ సంయుక్త కార్యదర్శి కళ్యాణ్ భరత్ శనివారం తిరుపతిలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పార్టీ కార్యకలాపాలు, ఎస్ఐఆర్ కార్యక్రమం, క్షేత్రస్థాయి పరిస్థితులు, కార్యకర్తల సమస్యలపై మిథున్ రెడ్డి ఆరా తీశారని కళ్యాణ్ భరత్ తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ శ్రేణులు అనుసరించాల్సిన వ్యూహాలపై మిథున్ రెడ్డి పలు సూచనలు, దిశానిర్దేశం చేశారని పేర్కొన్నారు.అలాగే విద్యార్థులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను మిథున్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, వాటి పరిష్కారానికి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో చంద్రగిరి నియోజకవర్గ విద్యార్థి విభాగ అధ్యక్షుడు చంగల్ రెడ్డి, జిల్లా సోషల్ మీడియా కార్యదర్శి నాగేంద్ర, విద్యార్థి నాయకులు ప్రవీణ్, కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాధికార సమరభేరిసభ పోస్టర్‌ను ఆవిష్కరణ



**జయ శంకర్ భూపాలపల్లి, జూన్ 21( ప్రజావాణి) :-** తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ ఈరోజు భూపాల పల్లి అంబేద్కర్ సెంటర్ లో జూలై 5న నిర్వహించనున్న ''రాజ్యాధికార సమరభేరి" సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు.అనంతరం రవి పటేల్ మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల అభ్యున్నతి కోసం రాజ్యాధికారమే లక్ష్యంగా తీన్మార్ మల్లన్న నిరంతరం పోరాటం చేస్తున్నారని తెలిపారు. ఆ పోరాటానికి మద్దతుగా నిర్వహించనున్న రాజ్యాధికార సమరభేరి సభకు భూపాలపల్లి జిల్లా నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు.ప్రతి పేదవానికి కార్పొరేట్ స్థాయిలో ఉచిత విద్య, వైద్యం అందాలని, బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల జీవితాల్లో మార్పు రావాలంటే ప్రజలంతా ఈ సభకు హాజరై తమ మద్దతు తెలియజేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం అనేక మంది త్యాగాల ఫలితంగా ఏర్పడిందని, అయితే ప్రస్తుతం కొందరి చేతుల్లో నలిగిపోతోందని అన్నారు.రెడ్డి, వెలమ ఆధిపత్య రాజకీయాలకు ముగింపు పలికి, బహుజన వర్గాలకు రాజ్యాధికారం సాధించేందుకు "రాజ్యాధికార సమరభేరి" మోగించాల్సిన అవసరం ఉందని రవి పటేల్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మోటపోతుల సమ్మయ్య, మడే సంతోష్, జినుకల శ్రీను, అశోక్, కృష్ణ ప్రశాంత్, శ్రీపతి, భద్రయ్య, రంజిత్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో ఆరోగ్యమే మహాభాగ్యం

- యోగతో శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతత: సింధు ఆదర్శ్ రెడ్డి
- అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి







**రామచంద్రపురం, జూన్ 21 (ప్రజావాణి):** భారతీనగర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ ఎంఐజీ కాలనీలో శ్రీ వాణి విద్యానికేతన్ స్కూల్ సమీపంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫ్యూజన్ ఫిట్‌నెస్ స్టూడియో ఆధ్వర్యంలో ప్రత్యేక యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారతీనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై యోగా సాధనలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యోగా శారీరక ఆరోగ్యాన్ని పెంపొందించడంతో పాటు మానసిక ప్రశాంతతను అందిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ యోగాను నిత్య జీవితంలో భాగంగా చేసుకుని ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. యోగాతో శరీరం, మనస్సు, ఆత్మకు సమతుల్యత లభిస్తుందని పేర్కొన్నారు.ఫ్యూజన్ ఫిట్‌నెస్ స్టూడియో ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాస్కర్ ముదిరాజ్, మణి, తిలావత్, రాకేష్ రెడ్డి, పవన్‌తో పాటు పలువురు యోగా ప్రేమికులు పాల్గొన్నారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు ఉత్సాహంగా పాల్గొని వివిధ యోగా ఆసనాలు, శ్వాస వ్యాయామాలు నిర్వహించారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఫ్యూజన్ ఫిట్‌నెస్ స్టూడియో నిర్వాహకులను పలువురు అభినందించారు. పాల్గొన్న వారందరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఈవో రమాదేవిపై జాతీయ ఎస్సీ కమిషన్‌కు ఫిర్యాదు..

- కులం పేరుతో అవమానించారంటూ మోచీ సంఘం అధ్యక్షుడి ఆవేదన..
- న్యాయం చేయాలంటూ జాతీయ ఎస్సీ కమిషన్‌కు ముత్యం వినతి..



**ప్రజావాణి వేములవాడ టౌన్ 21 జూన్ 2026**వేములవాడవేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి దేవస్థానం కార్యనిర్వహణ అధికారి రమాదేవి సహా పలువురు ఆలయ సిబ్బందిపై ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసు నమోదు చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర మోచీ సంఘం అధ్యక్షుడు కొండ్లెపు ముత్యం జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులకు ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు వివరాల ప్రకారం.. భీమేశ్వర ఆలయం ఎదురుగా కొబ్బరికాయల దుకాణం నిర్వహిస్తున్న తనను గత నెల రోజులుగా దుకాణం తొలగించాలని ఆలయ అధికారులు ఒత్తిడి చేస్తున్నారని పేర్కొన్నారు. జూన్ 18న రాత్రి సుమారు 8 గంటల సమయంలో ఈవో రమాదేవి ఆదేశాలతో సుమారు 30 మంది ఆలయ సిబ్బంది తన దుకాణం వద్దకు వచ్చి దౌర్జన్యానికి పాల్పడ్డారని ఆరోపించారు.ఈ సందర్భంగా తనను కులం పేరుతో దూషించడంతో పాటు అవమానించారని, అనుమతి లేకుండా దుకాణంలోకి ప్రవేశించి పరువు ప్రతిష్ఠలకు భంగం కలిగించారని ముత్యం ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈవో రమాదేవి, ఏఈవో శ్రావణ్, సూపరింటెండెంట్ నూగూరి నరేందర్, రామ్‌కిషన్‌రావు, భగవంతరావు, జయకుమారి, రాజేందర్, భరత్, గంగిశెట్టి సాయి, మరికొంత మంది దేవాలయ సిబ్బంది, పేర్లు తెలియని ఈసీఐఎఫ్ సిబ్బందిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ ఘటనపై ఇప్పటికే వేములవాడ పట్టణ సీఐ, సబ్ డివిజనల్ పోలీస్ అధికారి, జిల్లా ఎస్పీలకు లిఖితపూర్వక ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఘటన సమయంలో పలువురు ప్రత్యక్ష సాక్షులు ఉన్నారని పేర్కొంటూ, సంబంధిత అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని జాతీయ ఎస్సీ కమిషన్‌ను కోరారు.

# భక్తులకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ

- బోయకొండ గంగమ్మ ఆలయంలో ఏపీ గ్రామీణ బ్యాంకు సేవా కార్యక్రమం





**మన ప్రజావాణి చౌడేపల్లె, జూన్ 21:**మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన బోయకొండ గంగమ్మ దేవస్థానానికి విచ్చేసిన భక్తులకు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు చౌడేపల్లె శాఖ ఆధ్వర్యంలో ఆదివారం మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఎండల తీవ్రత దృష్ట్యా దర్శనానికి వచ్చే భక్తులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం కార్యనిర్వహణ అధికారి జె. ఏకాంబరం మాట్లాడుతూ, బోయకొండ గంగమ్మ అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తుల కోసం గ్రామీణ బ్యాంకు చేపట్టిన మజ్జిగ పంపిణీ కార్యక్రమం అభినందనీయమన్నారు. భక్తుల సంక్షేమానికి తోడ్పడే ఇటువంటి కార్యక్రమాలు ఇతర సంస్థలకు సైతం ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.బ్యాంకు ప్రాంతీయ కార్యాలయ ప్రతినిధి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు ఆర్థిక సేవలతో పాటు సామాజిక బాధ్యతలను కూడా బ్యాంకు సమర్థవంతంగా నిర్వహిస్తోందన్నారు. సమాజ సేవలో భాగంగా భవిష్యత్తులో మరిన్ని ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.శాఖ మేనేజర్ జి. సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, వేసవి వేడి కారణంగా ఆలయానికి వచ్చే భక్తులకు ఉపశమనం కల్పించాలనే ఉద్దేశంతో మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.కార్యక్రమంలో ప్రాంతీయ కార్యాలయ సిబ్బంది మనోహర్ రెడ్డి, నవీన్, దేవస్థానం సిబ్బంది, బ్యాంకు ఉద్యోగులు పాల్గొని భక్తులకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. బ్యాంకు చేపట్టిన ఈ సేవా కార్యక్రమంపై భక్తులు హర్షం వ్యక్తం చేస్తూ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆరోగ్యానికి మించిన ఆస్తి లేదు

- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్








**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** ఆరోగ్యానికి మించిన ఆస్తి లేదని, యోగతో ఆరోగ్యం సాధ్యమవుతుందని, ఆరోగ్యంతో అందమైన జీవితం సాధ్యపడుతుందని, ప్రతి ఒక్కరూ దైనందిన జీవితంలో యోగాను ఒక భాగంగా అలవర్చుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు. ఆదివారం స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో ఆయుష్, క్రీడల శాఖల ఆధ్వర్యంలో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం -- 2026 కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ స్వయంగా యోగా ఆసనాలు చేస్తూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, యోగ అనేది కేవలం వ్యాయామం మాత్రమే కాదని, శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతత, క్రమశిక్షణతో కూడిన జీవన విధానమని అన్నారు.యోగా దినమున జరిగే కార్యక్రమంలో ఆయుష్ శాఖ వారు పాల్గొనేవారని, ఇక్కడ పౌర సమాజం నుండి పెద్ద సంఖ్యలో పాల్గొనడం శుభసూచకమని అన్నారు. వయస్సుతో సంబంధం లేకుండా చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు కార్యక్రమంలో పాలుపంచుకుంటున్నారని అన్నారు. ప్రతి ఒక్కరూ యోగాను దైనందిన జీవితంలో భాగం చేసుకుని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని తెలిపారు. ప్రస్తుత కాలంలో మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, సాంకేతిక సౌకర్యాల పెరుగుదల కారణంగా మనిషి శారీరక శ్రమకు దూరమవుతూ అనేక రకాల అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని అన్నారు. ప్రతి మనిషికి ఉన్న అత్యంత విలువైన ఆస్తి ఆరోగ్యం అని, ఆరోగ్యం బాగోలేకపోతే జీవితంలో ఎంత సాధించినా దానిని పూర్తిగా ఆస్వాదించలేమని తెలిపారు. ఆరోగ్యంగా ఉండటమే ప్రతి వ్యక్తి జీవితానికి బలమైన పునాది అని కలెక్టర్ అన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, ఉప వైద్యాధికారి డా. వేణుమాధవ్, నోడల్ అధికారిణి డా. పద్మావతి, నేచురోపతి డాక్టర్ కనకమహాలక్ష్మి, జిల్లా అధికారులు, విద్యార్థులు, యువత, మహిళలు, యోగా సాధకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జెఈఈ అడ్వాన్స్‌డ్‌లో ఆల్ ఇండియా 450వ ర్యాంక్ సాధించిన బందెల కౌశిక్‌కు ఘన సన్మానం



**మంథని నియోజక వర్గం, జూన్ 21, ప్రజావాణి:** మంథని మండలం బట్టుపల్లి గ్రామానికి చెందిన బందెల పద్మ-లక్ష్మణ్ దంపతుల కుమారుడు బందెల కౌశిక్ జెఈఈ అడ్వాన్స్‌డ్‌లో ఆల్ ఇండియా 450వ ర్యాంక్ సాధించి ఐఐటీ బొంబాయిలో సీటు పొందిన సందర్భంగా గ్రామంలో ఘనంగా సన్మానించారు. మాజీ సర్పంచ్ బందెల లక్ష్మణ్, ప్రస్తుత సర్పంచ్ స్వరూప రవి, ఉప సర్పంచ్ బందెల కిష్టయ్య ఆధ్వర్యంలో కౌశిక్‌తో పాటు అతని తల్లిదండ్రులను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థి జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచడం బట్టుపల్లి గ్రామానికి గర్వకారణమని పేర్కొన్నారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల (బాలురు) మంథనిలో విద్యనభ్యసించిన కౌశిక్ విజయాన్ని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు ఉన్నత లక్ష్యాల సాధనకు కృషి చేయాలని పలువురు సూచించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పేద కుటుంబానికి అండగా నిలిచి సొంతింటి కల నెరవేర్చిన ముఖ్యమంత్రి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- సీఎం ఆదేశాలతో 24 గంటల్లో స్పందించిన జిల్లా యంత్రాంగం



**ఖమ్మం, బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** పేదల సంక్షేమం, అర్హులైన ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం మానవతా దృక్పథంతో పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం నగరానికి చెందిన ఓ నిరుపేద కుటుంబానికి సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం కేవలం 24 గంటల్లో స్పందించి డబుల్ బెడ్‌రూమ్ ఇంటిని కేటాయించడం ప్రజా సంక్షేమానికి నిదర్శనమని తెలిపారు. ఖమ్మం నగరానికి చెందిన విద్యార్థిని తురక దేవీప్రసన్న ఏఎస్ఆర్ ప్రభుత్వ కాలేజీలో చదువుతూ ఇంటర్ బైపీసీ ప్రథమ సంవత్సరంలో 434 మార్కులు రావడంతో పాటు జాతీయస్థాయి రెడ్ రిబ్బన్ క్విజ్ పోటీల్లో ప్రథమస్థానం సాధించగా, హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో శుక్రవారం గవర్నర్ శివప్రతాప్ శుక్లా సమక్షంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా దేవీప్రసన్న రూ.50వేల నగదు, జ్ఞాపికను అందుకుందని అన్నారు. అట్టి సందర్భంలో ముఖ్యమంత్రి విద్యార్థిని పలకరించి, కుటుంబ పరిస్థితి తెలుసుకోగా, తన తండ్రి లేరని, తల్లి జ్యోతి ఎన్నో కష్టాలుపడి ఇద్దరు కుమార్తెలను చదివిస్తోందని, ఉండేందుకు కనీసం ఇల్లు లేదని తెలిసి చలించిన ముఖ్యమంత్రి, ఆ కుటుంబానికి రెండు పడక గదుల ఇంటిని మంజూరు చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో పాటు కలెక్టర్ దివాకర టిఎస్ లను ఆదేశించారు. సీఎం ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం వేగంగా స్పందించి క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించిందని, కుటుంబ పరిస్థితులను పరిశీలించిన అధికారులు, ఆ కుటుంబం నివాస సమస్యతో ఇబ్బందులు పడుతోందని నిర్ధారించిందని కలెక్టర్ తెలిపారు. అనంతరం ఎలాంటి జాప్యం లేకుండా ఇంటి కేటాయింపు ప్రక్రియను పూర్తి చేసి, ఖమ్మం నగరంలోని వైఎస్ నగర్ డబుల్ బెడ్‌రూమ్ గృహ సముదాయంలో రెండు పడక గదుల ఇంటిని కేటాయించినట్లు, శనివారం ఖమ్మం అర్బన్ తహసీల్దార్ జయచందర్, దేవీప్రసన్న కుటుంబ సభ్యులకు ఇంటి కేటాయింపు ఉత్తర్వులను అందజేశారన్నారు. ఇంటి కేటాయింపు ఉత్తర్వులను అందుకున్న కుటుంబ సభ్యులు సొంతింటి కోసం ఎదురుచూస్తున్న తమ కల నెరవేరిందని ఆనందం వ్యక్తం చేశారు. తమ సమస్యను గుర్తించి వెంటనే పరిష్కారం చూపిన ముఖ్యమంత్రి, జిల్లా మంత్రివర్యులు, అధికార యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూపేదలు, బలహీన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఎవరికైనా సమస్య ఉంటే ప్రభుత్వం తప్పకుండా అండగా నిలుస్తుందని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చివరి అర్హుడి వరకు చేరాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం వేగంగా స్పందించి పేద కుటుంబానికి సొంతింటి కల నెరవేర్చిన తీరుపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజల కష్టాలను అర్థం చేసుకుని వెంటనే పరిష్కారం చూపడం అభినందనీయమని పేర్కొంటూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# నీటి చర్యం విద్యుత్తు సౌర్యానికి పాల్పడుతున్న కాంట్రాక్టర్

- చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు
- కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాల డిమాండ్







**మంథని నియోజకవర్గం, జూన్, 21 ప్రజావాణి:** మంథని తమ్మచెరువు నుంచి అనుమతులు లేకుండా నీటిని తరలిస్తూ, విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్నారనే ఆరోపణలు స్థానికంగా తీవ్ర చర్చకు దారితీశాయి. కేఎస్ఆర్ అండ్ కంపెనీ కాంట్రాక్టర్ నూతన రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనుల కోసం చెరువులో మోటార్లు ఏర్పాటు చేసి వేల లీటర్ల నీటిని వినియోగిస్తున్నట్లు స్థానికులు వీడియోలు విడుదల చేశారు. మీటర్ లేకుండా నేరుగా విద్యుత్ లైన్ ద్వారా మోటార్లు నడుపుతున్నారని ఆరోపించారు.
చెరువు కట్టపై విద్యుత్ తీగలు ఉండటంతో ఉదయం, సాయంత్రం వాకింగ్‌కు వచ్చే ప్రజలకు ప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా ప్రజల ఆస్తి అయిన చెరువు నీటిని వాణిజ్య అవసరాలకు వినియోగించడం, విద్యుత్ చౌర్యంపై రెవెన్యూ, ఇరిగేషన్, విద్యుత్, మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్ డిమాండ్ చేశారు. చర్యలు లేకపోతే జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు

# భీమేశ్వరాలయంలోని శిల్పం బుద్ధునిది కాదు..!

- హిందూ భక్తుని శిల్పమేనని చరిత్ర పరిశోధకుల అభిప్రాయం.





**సిరిసిల్ల జిల్లా //వేములవాడ // జులై -21 (ప్రజావాణి) ఆర్ సి ఇంచార్జ్, తాటిపల్లి. నరసింహస్వామి.** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ చారిత్రక భీమేశ్వరాలయంలో ఉన్న పడుకున్న మానవ శిల్పాన్ని గతంలో "బుద్ధుని మహాపరినిర్వాణ శిల్పం"గా భావించి ప్రచారం చేసినట్లు చరిత్ర పరిశోధకుడు, డిస్కవరీ మ్యాన్ రెడ్డి రత్నాకర్ రెడ్డి తెలిపారు. అయితే, ఆలయాన్ని తాజాగా ప్రత్యక్షంగా పరిశీలించిన అనంతరం తన అభిప్రాయాన్ని సవరించుకున్నట్లు వెల్లడించారు. భీమేశ్వరాలయంపై 30 రోజుల ఛాలెంజ్‌లో భాగంగా రూపొందించిన వీడియోల్లో ఆలయం అడుగుభాగంలో ఉన్న పడుకున్న మానవ శిల్పాన్ని పొరపాటున బుద్ధుని మహాపరినిర్వాణ శిల్పంగా పేర్కొన్నానని ఆయన చెప్పారు. అయితే, శిల్పాన్ని క్షుణ్ణంగా పరిశీలించగా దానిలో యజ్ఞోపవీతం (జంధ్యం) స్పష్టంగా కనిపించడంతో పాటు, శిల్పానికి చిరు బొజ్జ కూడా చెక్కినట్లు గుర్తించినట్లు తెలిపారు. ఈ రెండు లక్షణాలు హిందూ భక్తుని రూపాన్ని సూచిస్తున్నాయని, బుద్ధుని మహాపరినిర్వాణ శిల్పాల్లో ఇటువంటి లక్షణాలు సాధారణంగా కనిపించవని ఆయన అభిప్రాయపడ్డారు. అందువల్ల, భీమేశ్వరాలయంలోని ఈ శిల్పం బుద్ధునిది కాకుండా హిందూ భక్తుని శిల్పమే అయ్యి ఉండే అవకాశం ఎక్కువగా ఉందని పేర్కొన్నారు. అలాగే భీమేశ్వరాలయం ఆది నుంచి శైవక్షేత్రంగానే కొనసాగిందని, ఇప్పటివరకు ఈ ఆలయం బౌద్ధారామంగా లేదా జైన దేవాలయంగా ఉన్నట్లు నిర్ధారించే ఆధారాలు లేవని తెలిపారు. పురావస్తు, చారిత్రక అంశాలపై పరిశోధనలు చేసే సమయంలో కొత్త ఆధారాలు లభించినప్పుడు గత అభిప్రాయాలను సవరించుకోవడం పరిశోధనలో సహజ ప్రక్రియేనని, వాస్తవాలను ప్రజలకు తెలియజేయడం పరిశోధకుల బాధ్యత అని రెడ్డి రత్నాకర్ రెడ్డి పేర్కొన్నారు.

# ఫాదర్స్ డే రోజున ప్రధాని మోదీపై వ్యంగ్య వ్యాఖ్యలు చేసిన

- ఎంపీ గడ్డం వంశీకృష్ణ



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూన్ 21:** ఫాదర్స్ డే సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై విమర్శనాత్మక వ్యాఖ్యలు చేశారు. సోషల్ మీడియా వేదికగా స్పందించిన ఆయన, కేంద్ర ప్రభుత్వం గత పదేళ్లలో ఇచ్చిన హామీలు, తీసుకున్న నిర్ణయాలను ప్రస్తావిస్తూ ప్రధాని మోదీకి "ప్రత్యేక ఫాదర్స్ డే శుభాకాంక్షలు" తెలిపారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "డీమోనిటైజేషన్ ఫాదర్, డ్రామా-బాజ్ పాలిటిక్స్ ఫాదర్, మెలోడీ డిప్లొమసీ ఫాదర్, రూపాయి విలువ పతనానికి ఫాదర్, ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాల హామీ ఫాదర్, నల్లధనం ఫాదర్, నీట్ పేపర్ లీకులు, స్కామ్‌ల ఫాదర్, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్న హామీ ఫాదర్, ప్రతి ఖాతాలో రూ.15 లక్షలు జమ చేస్తామన్న హామీ ఫాదర్, అచ్చే దిన్ ఫాదర్" అంటూ వ్యంగ్య వ్యాఖ్యలు చేశారు. దేశంలోని యువత, నిరుద్యోగులు, రైతులు, సామాన్య ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై ప్రజలు సమాధానాలు కోరుతున్నారని, కేంద్ర ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో విఫలమైందని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు జవాబుదారీతనం అత్యంత ముఖ్యమని, ఎన్నికల హామీలు కేవలం ప్రచార నినాదాలుగానే మిగలకూడదని వంశీకృష్ణ అన్నారు. ప్రజల జీవితాలను ప్రభావితం చేసే అంశాలపై కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన సమాధానాలు ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. చివరగా "యే హై ఆజ్ కా భారత్. హ్యాపీ ఫాదర్స్ డే నరేంద్ర మోదీ జీ. జై హింద్! జై భారత్!" అంటూ తన సందేశాన్ని ముగించారు.

## మాందారిపేటలో సీసీ కెమెరాల ఏర్పాటుకు శ్రీకారం
## టెక్నీషియన్‌కు రూ.20 వేలు అందజేత -- అన్ని గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్సై జక్కుల పరమేశ్వర్



**ప్రజావాణి శాయంపేట** మండలంలోని మాందారిపేట గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ఆదివారం శ్రీకారం చుట్టారు. గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్ ఆధ్వర్యంలో శాయంపేట సీఐ సుధాకర్ రెడ్డి, ఎస్ఐ జక్కుల పరమేశ్వర్ సమక్షంలో టెక్నీషియన్‌కు రూ.20 వేల నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై జక్కుల పరమేశ్వర్ మాట్లాడుతూ, గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల నేరాల నియంత్రణ, ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు ముందుకు వచ్చి తమ గ్రామాల్లో కూడా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# యూరియా యాప్ మాకొద్దు... పాత పద్ధతి కావాలి.



**నసరుల్లాబాద్ జూన్ 21 (ప్రజావాణి)** నసురుల్లాబాద్ మండల కేంద్రంలో ఆదివారం రోజున బి ఆర్ ఎస్ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిగా విచ్చేసిన జిల్లా రైతు బంధు మాజీ అధ్యక్షుడు అంజిరెడ్డి మాట్లాడుతూ. యూరియా యాప్ తీసుకురావడంపై త్రీవంగా నష్టపోవడం జరుగుతుందని త్రీవ ఆవేదనతో చేశారు. యాప్ ద్వారా రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు. వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు రాబోయే రోజులలో పెద్ద ఎత్తైన రైతుల తరఫున ఆందోళన చేపడుతామని ఆయన తెలిపారు. యూరియా యాప్ ద్వారా యూరియా తీసుకపోవడం రైతులకు తీరని నష్టాన్ని కలిగిస్తుందని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వెంటనే యూరియా యాప్ ని రద్దు చేయాలని కోరడం జరిగింది. అనంతరం ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి చిత్రపటానికి పూలమాలవేసి నివారాలు అర్పించారు. తెలంగాణ ఉద్యమంలో చేసిన కృషిని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో గుడిసెల నరసింహులు గౌడ్, టేకుర్ల సాయిలు,, లక్ష్మణ్, మామిడి భూమయ్య సాయిలు అంబర్ సింగ్, చందర్ మొగులయ్య అనిల్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు,

# ప్రజావాణి -- జన్నారం మండల ప్రజలకు విజ్ఞప్తి

జన్నారం మండలంలోని 29 గ్రామపంచాయతీల పరిధిలో నివసిస్తున్న ప్రజలకు తెలియజేయునది ఏమనగా, ప్రజలకు సంబంధించిన సమస్యలు, ఫిర్యాదులు, ప్రభుత్వ కార్యాలయాలలో ఎదురవుతున్న ఇబ్బందులు, అధికారుల నిర్లక్ష్యం, అవినీతి లేదా అక్రమాల గురించి ఎవరైనా ప్రజలు, పేదలు, వికలాంగులు, షెడ్యూల్డ్ కులాల వారు మరియు ఇతర బాధితులు ఉంటే తమ సమస్యలను ముందుకు తీసుకురావాలని కోరుతున్నాము. పోలీస్ స్టేషన్‌లలో ఫిర్యాదులు స్వీకరించకపోవడం, స్పందించకపోవడం, రెవెన్యూ కార్యాలయాలలో దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచడం, గ్రామపంచాయతీ కార్యాలయాలలో ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పడం వంటి ఘటనలు ఎక్కడైనా జరిగితే వాటిని మా దృష్టికి తీసుకురావాలి. దుర్గం లింగేశ్వర్ ఖానాపూర్ నియోజకవర్గం ప్రజావాణి రిపోర్టర్‌గా ప్రజల సమస్యలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, సమస్య పరిష్కారం అయ్యే వరకు ప్రజల పక్షాన నిలబడి పోరాడేందుకు సిద్ధంగా ఉన్నాము. ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న అధికారులు, సిబ్బంది లేదా ప్రజాప్రతినిధుల వ్యవహారాలను వెలుగులోకి తీసుకువచ్చి, న్యాయం జరిగే వరకు కృషి చేస్తాము. జన్నారం మండల అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజలకు న్యాయం కల్పించడమే మా లక్ష్యం. అందువల్ల ప్రజలు తమ సమస్యలు, ఫిర్యాదులు మరియు గ్రామాభివృద్ధికి సంబంధించిన అంశాలను నిర్భయంగా తెలియజేయాలని కోరుతున్నాము. "ప్రజా సమస్యల పరిష్కారమే మా లక్ష్యం -- న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిద్దాం." ప్రజావాణి రిపోర్టర్, జన్నారం మండలం, ఖానాపూర్ నియోజకవర్గం. ఫోన్ నెంబర్ 9989165293

## నట్టే సైదయ్య ను పరామార్శించిన.. మాజీ రాజ్యసభ సభ్యులు సూర్యాపేట జిల్లా,పార్టీ అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ హుజూర్నగర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి



**గరిడేపల్లి ప్రజావాణి జూన్ 21** గరిడేపల్లి మండలం, కల్మలచెరువు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు నట్టే సైదయ్య ఇటీవల హుజూర్నగర్ లో జరిగిన బిఆర్ఎస్ పార్టీ మీటింగ్ కి వెళ్లి వస్తుండగా, గోపాలపురం బ్రిడ్జి సమీపంలో ఉన్న మిల్లుకు సంబంధించిన రేకులు గాలి దుమారానికి రోడ్డుపైకి వచ్చి, బైక్ పై వస్తున్న నట్టే సైదయ్య పై పడటంతో రెండు కాళ్లు విరిగి, సూర్యాపేట అమ్మ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న.. విషయం తెలుసుకుని ఈరోజు వెళ్లి కలిసి పరామార్శించి, ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకోవడం జరిగింది. సైదయ్యను పార్టీ పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది వారి వెంట నేరేడుచర్ల మాజీ మండల అధ్యక్షుడు హరిబండ సురేష్ బాబు, మాజీ ఎంపిటిసి ఎల్లబోయిన లింగయ్య, బి ఆర్ ఎస్ నాయకులు చిట్యాల శీను, బండ్ల గోపాలు ప్రధాని వీరస్వామి సతీష్ తదితరులు పాల్గొన్నారు

# జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో యోగా దినోత్సవం



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవా సంస్థ (డీఎల్ఎస్ఏ) కార్యదర్శి పి. దేవి మానస ఆధ్వర్యంలో యోగా అవగాహన మరియు సాధన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఇన్‌చార్జి ప్రధాన జిల్లా న్యాయమూర్తి డా. జి.వి. మహేష్ నాథ్ ముఖ్య అతిథిగా హాజరై యోగాభ్యాసం చేసి, యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇతర న్యాయాధికారులు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు రమేష్, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని యోగాసనాలు, ప్రాణాయామం నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా శిక్షకురాలు సంధ్య, హైదరాబాద్ లాఫ్టర్ యోగా నేషనల్ యూనివర్సిటీ వ్యవస్థాపకులు మారికంటి వెంకట్‌లను సన్మానించి వారి సేవలను కొనియాడారు.

సోమవారం, జూన్ 22, 2026
మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ



## రాముల గుట్ట తాండ యువకులకు క్రికెట్ కిట్ అందజేసిన ఎన్ఆర్ఐ కోనేరు శశాంక్.



**నస్రుల్లాబాద్ జూన్ 21 (ప్రజావాణి)** నస్రుల్లాబాద్ మండల పరిధిలో ఆదివారం రోజున రాముల గుట్ట తండా యువకులకు ఎన్ఆర్ఐ కోనేరు శశాంక్ క్రికెట్ కిట్టు పంపిణీ చేశారు. జిల్లా కౌన్సిలర్ నెంబర్ అధ్యక్షుడు సున్నం సాయిలు చేతుల మీదుగా క్రికెట్ కిట్టు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడాలను ట్రస్ట్ ఫౌండేషన్ కృషి చేస్తుందన్నారు. యువకులు, చిన్నారులు అందరూ కలిసి ఎన్నారై కోనేరు శశాంక్ అన్న కి ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలోజిల్లా కౌన్సిలర్ నెంబర్ సాయిలు. అలపాటి హరికృష్ణ, నవీన్, బిజెపి నాయకులు అనిల్, అరిగే నారాయణ,ఉల్లేంగ గోపి,శ్రీకాంత్, జైపాల్, గ్రామ పెద్దలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు,

## ప్రకృతి వ్యవసాయంపై కార్యశాల





**గరిడేపల్లి ప్రజావాణి జూన్ 21**తేది 23-06-2026 వేదిక: కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లి ఉదయం 10-00 గంటల కు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశాల మేరకే కేతి బచావో అభియాన్ కార్యక్రమంలో భాగంగా రైతులకు ప్రత్యామ్నాయ పంటలను పండించాలని రసాయనిక ఎరువులు తగ్గించి సేంద్రియ ఎరువుల ద్వారా ప్రకృతి వ్యవసాయం ప్రోత్సహించాలనితేదీ 23-06- 2026 న గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రంలో రైతులకు కార్యశాల నిర్వహిస్తున్నాము ఇట్టి కార్యక్రమానికి బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కోశాధికారి గౌరవ కన్మంత రెడ్డి అశోక్ రెడ్డి అధ్యక్షత వహిస్తారు ముఖ్య అతిథిగా గౌరవ శానంపూడి సైదిరెడ్డి ఎక్స్ ఎమ్మెల్యే పాల్గొంటారు ఇట్టి కార్యక్రమానికి గౌరవ మాజీ శాసనసభ్యులు సంకినేని వెంకటేశ్వరరావు జిల్లా బిజెపి అధ్యక్షులు గౌరవశ్రీమతి చల్ల శ్రీలత రెడ్డి బిజెపి రాష్ట్రకార్యవర్గ సభ్యులు బొబ్బ భాగ్యరెడ్డి మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి సూర్యాపేట మాజీ మున్సిపల్ చైర్మన్ గౌరవ శ్రీ జుట్టుకొండ సత్యనారాయణ సూర్యాపేట జిల్లా కిసాన్ మోర్చా కన్వీనర్ కంచర్ల నరసింహా రెడ్డి మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి వంగవీటి శ్రీనివాసరావు జిల్లాఉపాధ్యక్షులు ఆకుల బిక్షమయ్యగౌడ్ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిట్టిబాబు బిజెపి సీనియర్ నాయకులు రామినేని కృష్ణయ్య చిత్తలూరి సోమయ్య ,మరియు రైతులు రైతు సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరుచున్నవారు కుక్క డప్పు వెంకటేశ్వర్లు
బిజెపి మండల అధ్యక్షులు గరిడేపల్లి సెల్ నెంబర్ : 9573446909

## యోగ గురువు రాజేందర్‌కు సన్మానం



**ఆర్మూర్ టౌన్, జూన్ 21(ప్రజావాణి):** ఆర్మూర్ పట్టణంలోని అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్మూర్‌కు చెందిన ప్రముఖ యోగ గురువు రాజేందర్ ని స్ఫూర్తి సేవ సొసైటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. యోగా ద్వారా ప్రజల్లో ఆరోగ్య చైతన్యం కల్పిస్తున్న ఆయన సేవలను కొనియాడుతూ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు, యోగా సాధకులు పాల్గొన్నారు.

## ఖని డిగ్రీ కాలేజీ లో అంతర్జాతీయ యోగ దినోత్సవం



**ప్రజావాణి // గోదావరిఖని** గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక యోగాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపల్ ఎ. సాంబశివరావు మాట్లాడుతూ, "ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగ" అనే ఈ ఏడాది థీమ్ శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో దోహదపడుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ నిత్యం యోగ సాధన చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం కామర్స్ అధ్యాపకుడు వి. ఆంజనేయులు, విద్యార్థిని భార్గవి ఆధ్వర్యంలో అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఎన్‌సీసీ క్యాడెట్లకు పలు యోగాసనాలను సాధన చేయించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాశీబుగ్గ లోని ఎస్. బి.ఎస్ హైస్కూలో యోగా దినోత్సవం జరిగింది..

- ప్రిన్సిపల్ పి వెంకటరావు ఆధ్వర్యములో ఘనంగా నిర్వహించారు
- హాజరైన హ్యూమన్ రైట్స్ మెంబర్ ఎం రాజారావు









**పలాస ప్రజావాణి ప్రతినిధి** శ్రీకాకుళం జిల్లాలో నీ పలాస నియోజక వర్గంలో కాశీబుగ్గ లోని ఎస్. బీ.ఎస్ హైస్కూల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగా కార్యక్రమం జరిగింది.

ఎస్ బీఎస్ ల్లో ఆదివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ పి వెంకటరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మానవ హక్కులు హక్కుల సంఘము కౌన్సిల్ మెంబర్ ఎం .రాజారావు మాట్లాడుతూ యోగా యొక్క ప్రాముఖ్యతను వివరించారు. యోగా ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెరుగుతాయని, ప్రతిరోజూ యోగా సాధన చేయడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవచ్చని తెలిపారు ఈ క్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్దులు పాల్గొన్నారు.

# ఎస్‌డీపీఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆవిష్కరణ ఆకలి,భయం లేని సమాజమే లక్ష్యం..

- సామాజిక న్యాయమే సిద్ధాంతం
- హైదరాబాద్ హఫీజ్‌పేట్‌లో ఘనంగా ప్రకటన ఎంఐఎం,విపక్షాలకు జాతీయ నేతల సవాల్

**శేరిలింగంపల్లి,జూన్ 21(మన సమగ్ర ప్రజావాణి): -** సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా ( ఎస్‌డీపీఐ ) తెలంగాణ రాష్ట్రంలో తన ప్రస్థానాన్ని మరింత విస్తృతం చేస్తూ నూతన రాష్ట్ర కమిటీని అధికారికంగా ప్రకటించింది. హైదరాబాద్‌లోని న్యూ హఫీజ్‌పేట్‌లో గల ఫ్రెండ్స్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరిగిన ఘనమైన బహిరంగ కార్యక్రమంలో ఈ నూతన పదాధికారుల ఎంపికను ఖరారు చేశారు. దేశవ్యాప్తంగా ఇప్పటికే 14 రాష్ట్రాల్లో బలీయమైన ఉనికిని చాటుకున్న ఎస్‌డీపీఐ,ప్రస్తుతం తెలంగాణను తన 15వ రాష్ట్రంగా చేర్చుకుంటూ సంస్థాగత నిర్మాణాన్ని పూర్తి చేసుకుంది. ఢిల్లీలోని ఫిక్కీ (ఎఫ్ ఐ సి సి ఐ) ఆడిటోరియంలో ప్రారంభమైన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల (ఫార్మేషన్ డే) సందర్భాన్ని పురస్కరించుకుని ఈ కమిటీని ప్రకటించడం గమనార్హం. ఈ సదస్సులో ఎస్‌డీపీఐ జాతీయ ఉపాధ్యక్షుడు మహమ్మద్ షఫీ, జాతీయ ప్రధాన కార్యదర్శి రియాజ్ ఫరంగిపేటే, జాతీయ వర్కింగ్ కమిటీ సభ్యుడు అథౌల్లా ఖాన్,ప్రముఖ మహిళా నాయకురాలు షీబా మినాయ్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రకటించిన నూతన కమిటీకి మన్సూర్ సాహెబ్ అధ్యక్షుడిగా, బాల్కీ సాహెబ్ ఉపాధ్యక్షుడిగా ,మరియు అఫాన్ సాహెబ్ ప్రధాన కార్యదర్శిగా ఎంపికయ్యారు.ప్రజా సమస్యలపైనే మా పోరాటం ఈ సందర్భం గా జాతీయ నేతలు మాట్లాడుతూ,సామాజిక న్యాయం, సమాన త్వం, మరియు భారత రాజ్యాంగ విలువల పరిరక్షణే ఎస్‌డీపీఐ







యొక్క మూల సిద్ధాంతాలని స్పష్టం చేశారు.పార్టీలో నాయకులు, కార్యకర్తలు అనే తేడాలు ఉండవని, ప్రజా శ్రేయస్సు కోసం అందరూ సమానంగా శ్రమించాల్సి ఉంటుందని పిలుపునిచ్చారు. తెలంగాణ వ్యాప్తంగా పార్టీని గ్రామ స్థాయి మరియు బూత్ స్థాయి నుంచి బలోపేతం చేయడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు వెల్లడించారు.ప్రస్తుత పాలకుల తీరుపై జాతీయ ప్రతినిధులు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. అధికారంలో ఉన్న ప్రభుత్వం కేవలం హిందూ-ముస్లిం రాజకీయాలకే పరిమితమైందని, ప్రజల అసలు సమస్యలను పక్కనబెట్టేసిందని మండిపారు.మరోవైపు, ప్రధాన ప్రతిపక్షాలు కేవలం తమ వారసత్వ రాజకీయాలను కాపాడుకోవడానికి, తమ పార్టీలను ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలుగా మార్చుకోవడానికే పరిమితమయ్యాయని ఆరోపించారు.ఎస్‌డీపీఐ అనేది ఏ ఒక్క కుటుంబానికో లేదా వ్యక్తికో చెందిన సంస్థ కాదు. దీనికి అసలైన అధిపతులు ఈ దేశ ప్రజలే. ఆకలి నుండి విముక్తి - భయం నుండి విముక్తి అనే నినాదంతో మేము ప్రజల ముందుకు వెళ్తున్నాం. కూడు, గూడు, బట్ట, విద్య, వైద్యం లాంటి కనీస హక్కుల సాధన కోసం మా బూత్ స్థాయి కమిటీలు ప్రతి ఇంటికీ వెళ్లి నిరంతరం పోరాడతాయి అని నేతలు స్పష్టం చేశారు.రాజకీయ పొత్తులపై స్పష్టత.. ఎంఐఎంకు సవాల్ రాజకీయ పొత్తుల వ్యూహంపై పార్టీ నేతలు కీలక వ్యాఖ్యలు చేశారు. సమాజ శ్రేయస్సు కోసం, పీడిత వర్గాల హక్కుల కోసం పనిచేసే ఏ ప్రజాస్వామ్య, లౌకికవాద భావజాలం కలిగిన పార్టీలతోనైనా కలిసి పనిచేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. అయితే, భారతీయ జనతా పార్టీ (బీజేపీ)తో మాత్రం ఎలాంటి పొత్తులు ఉండవని ఖరాకండిగా చెప్పారు.ఇదే క్రమంలో ఎంఐ ఎం పార్టీకి నాయకత్వం ప్రత్యక్ష సవాల్ విసిరింది. అవసరమైతే ప్రజా సమస్యలపై ఎంఐఎంతో కలిసి పనిచేసేందుకు ఎస్‌డీపీఐ సిద్ధంగా ఉందని,కానీ కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు భయపడకుండా, లౌకిక విలువలతో ప్రజల పక్షాన నిలబడే ధైర్యం వారికి ఉందా? అని ప్రశ్నించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో ఒక బహుజన ప్రత్యామ్నాయ శక్తిగా ఎదగడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పని చేస్తాయని ఈ సందర్భంగా పలు తీర్మానాలను ఆమోదించారు.

# కార్మికుల సమస్యల పరిష్కారానికి సమశీల పోరాటమే సరైన మార్గం

- సమావేశంలో పాల్గొన్న ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. వెంకటేశ్వర్లు

**పలాస ప్రజావాణి ప్రతినిధి** శ్రీకాకుళంలో జిల్లాలో భవిష్యత్తు పోరాట కర్తవ్యాలను నిర్దేశించిన ఐఎఫ్టియు జిల్లా నిర్మాణ జనరల్ బాడీ సమావేశం ఏకగ్రీవంగా ఎన్నికైన శ్రీకాకుళం జిల్లా ఐఎఫ్టియు నూతన కమిటీ అధ్యక్షునిగా మామిడి క్రాంతి, ప్రధాన కార్యదర్శిగా సవలాపురపు కృష్ణవేణి ఏకగ్రీవ ఎన్నిక...భారతదేశంలో మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబరకోడ్ల రద్దు కోసం సమరశీల పోరాటాలను సాగించాలని, ఈ పోరాటాల్లో ఐఎఫ్టియు శ్రేణులు అగ్రభాగాన నిలవాలని ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం శ్రీకాకుళం ఎన్జీవో హోంలో నిర్వహించిన ఐఎఫ్టియు శ్రీకాకుళం జిల్లా నిర్మాణం జనరల్ బాడీ సమావేశంలో ఆయన ప్రధాన వక్తగా పాల్గొని మాట్లాడారు. నూతనంగా ఎన్నికైన ఐఎఫ్టియు జిల్లా కమిటీ అనేక సమస్యలపై రాజీలేని పోరాటాలను నిర్వహించాలని పోరాటం ద్వారానే సమస్యలకు పరిష్కారం లభిస్తాయనే లక్ష్యంతో కర్తవ్యాలను నిర్దేశించుకోవాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో పలు ప్రజా సంఘాల నుంచి నాయకులు తాంద్ర ప్రకాష్, సన్నశెట్టి రాజశేఖర్ తదితరులు పాల్గొని సందేశాలను ఇచ్చారు. సమావేశానికి మామిడి క్రాంతి , జుత్తు వీరాస్వామి సవలాపురపు కృష్ణవేణి అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. పలు దీర్ఘకాలిక సమస్యలపై ఇష్ట జనరల్ బాడీ సమావేశం తీర్మానాలను ఆమోదించింది.భవిష్యత్తు పోరాట కర్తవ్యాలను రూపొందించు కుంది. అనంతరం జరిగిన ఐ ఎఫ్ టి యు శ్రీకాకుళం జిల్లా





నూతన కమిటీని సమావేశం ఏకంగా ఎన్నుకుంది.
ఐఎఫ్టియు జిల్లా నూతన కమి టీ వివరాలు....
ఐఎఫ్టియు శ్రీకాకుళం జిల్లా నూతన కమిటీ అధ్యక్షునిగా మామిడి క్రాంతి ( శ్రీకాకుళం ), ఉపాధ్యక్షులుగా జుత్తు వీరాస్వామి ( నీలావతి ), ప్రధాన కార్యదర్శిగా సవలాపురపు కృష్ణవేణి ( శ్రీకాకుళం పెద్దపాడు తంగివానిపేట ) కార్యదర్శిగా దంత వెంకన్న (సింగుపురం), కోశాధికారిగా పోతనపల్లి మల్లేశ్వరరావు ( పలాస బొడ్డపాడు) కార్యవర్గ సభ్యులుగా బర్ల గోపి (భవన నిర్మాణ కార్మికుడు-సూదికొండ), పి. ఆనందరావు ( ఐస్ బండి కార్మికుడు- పలాస), పి. షణ్ముఖరావు ( పలాస క్యాజూ కళాసీ ), కిర్రు దానేసు ( పూసర్లపాడు ఆటో కార్మికుడు ), కురమాన నాగమణి ( ఇంటి పనుల కార్మికురాలు, పెద్దపాడు), ఎచ్చెర్ల పుణ్యవతి (ఇంటి పనుల కార్మికురాలు- తంగివాని పేట) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.









# మధుమేహం, బీపీ నివారణకు యోగ

- జిల్లా వైద్యాధికారిణి డా సి ఉమా గౌరీ

**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా జూన్21 ( ప్రజావాణి )** గాడిపల్లి పరమేశ్వర్ మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. సి. ఉమా గౌరి ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం సమన్వయంతో అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలను నేడు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్‌సీడీ ప్రోగ్రామ్ అధికారి డా.చంద్రకళ మీడియాతో మాట్లాడుతూ, యోగా అనేది భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన వారసత్వమని పేర్కొన్నారు. యోగా కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాకుండా, శరీరం, మనస్సు ఆత్మ మధ్య సమతుల్యతను సాధించే సమగ్ర జీవన విధానమని తెలిపారు. ప్రతిరోజూ యోగా చేయడం ద్వారా ఒత్తిడి, ఆందోళన, నిద్రలేమి వంటి సమస్యలను తగ్గించుకోవచ్చని, అలాగే మధుమేహం, రక్తపోటు, ఊబకాయం, గుండె సంబంధిత వ్యాధులు వంటి అసంక్రమిత వ్యాధులను నివారించడంలో యోగా కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. ప్రస్తుత వేగవంతమైన జీవనశైలిలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి





యోగా అత్యంత ప్రభావవంతమైన సాధనమని, ప్రతి ఒక్కరూ రోజుకు కనీసం 30 నిమిషాల పాటు యోగా సాధన చేయడం ద్వారా శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత భావోద్వేగ సమతుల్యతను పొందవచ్చని తెలిపారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి యోగాను దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని విద్యార్థులు ప్రజలందరికీ పిలుపునిచ్చారు, కార్యక్రమంలో భాగంగా యోగా ఆసనాలు, ప్రాణాయామం ధ్యాన విధానాలను



ప్రదర్శించి,యోగా వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. లావణ్య రెడ్డి,జిల్లా ప్రోగ్రామ్ అధికారులు డా. శ్రీదేవి, డా. నాగరాజ్, డిప్యూటీ కమిషనర్ బోగేశ్వర్, అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డా. గోలి శ్రీకాంత్, ఆయుష్ విభాగానికి చెందిన ఆయుర్వేద వైద్యాధికారి డా. శ్రీదేవి, హోమియో వైద్యాధికారి డా. అనఘ్, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఉప్పరపల్లిలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**చెన్నారావుపేట జూన్ 21 ప్రజావాణి** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఉప్పరపల్లి గ్రామంలో బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రైల్వే బోర్డు మెంబర్ సంగెం శంకర్ మాట్లాడుతూ.. యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన వారసత్వమని, శారీరక, మానసిక ఆరోగ్యానికి ఇది ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ నిత్యజీవితంలో యోగాను భాగం చేసుకొని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. యోగా గురువు విష్ణు పర్యవేక్షణలో జరిగిన





ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఈదునూరి విజయ్ కుమార్ రెడ్డి, అశోక్, రాజు, వెంకటేష్, మల్లేశం, ధర్మ, రాజ్ కుమార్, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పేద విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసిన దేశము బీసీ సెల్ స్టేట్ నేత లొడగల కామేశ్వరర రావు

- ఎమ్మెల్యే గౌతు శిరీష ఆ దేశాలు మేరకు నిరుపేద విద్యార్థులకు పుస్తకాల పంపిణీ





**పలాస ప్రజావాణి ప్రతినిధి :**పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరానగర్‌లో, పాతపట్నం అమ్మవారి ఆలయం సమీపంలో నిరుపేద విద్యార్థులకు పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పలాస నియోజకవర్గ ఎమ్మెల్యే గౌతు శిరీష సేవా కార్యక్రమాల్లో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి లొడగల కామేశ్వరరావు యాదవ్ విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కామేశ్వరరావు యాదవ్ గారు మాట్లాడుతూ, విద్య అనేది జీవితాన్ని మార్చే అత్యంత శక్తివంతమైన ఆయుధం. పుస్తకాలు మనిషికి జ్ఞానాన్ని, వ్యక్తిత్వాన్ని, విలువలను అందించే మౌన గురువులు. ప్రతి చిన్నారి చదువులో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే పుస్తకాలతో స్నేహం చేయాలి" అని అన్నారు.ఎమ్మెల్యే గౌతు శిరీష ఎల్లప్పుడూ విద్య, వైద్యం, సామాజిక సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు చేరువవుతున్నారని ఆయన పేర్కొన్నారు. పుస్తకాలు అందుకున్న విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు. వారి తల్లిదండ్రులు కూడా ఈ కార్యక్రమాన్ని అభినందించారు.ఈ సేవా కార్యక్రమానికి స్థానిక యువకుడు రవితేజ గారు పుస్తకాల సమీకరణలో సహకారం అందించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నర్సిపురం నీటి సంఘం అధ్యక్షుడు గణేష్ నాలుగో వార్డు సీనియర్ నాయకుడు రామకృష్ణ , రవితేజ, స్థానిక నాయకులు, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీశైలంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమం

- 1000 మందితో యోగా కార్యక్రమము
- యోగా వలన మనస్సుకు ప్రశాంతత
- యోగా వలన ఆధ్యాత్మిక ఉన్నతిని సాధించవచ్చు
- ఆరోగ్యకరమైన జీవనానికి యోగా తొలిమెట్టు







**నంద్యాల జిల్లా శ్రీశైలం జూన్ 21 ( ప్రజావాణి)**దేవస్థానం ఈ రోజు (21.06.2026) అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఎంతో ఘనంగా నిర్వహించింది.ఈ కార్యక్రమము నిర్వహించేందుకు ఆలయ ముందుభాగంలో గల గంగాధరమండపం వద్ద ప్రత్యేక వేదిక ఏర్పాటు చేయబడింది. గంగాధర మండపం నుంచి నంది మండపం వరకు ఆయా ఏర్పాట్లను చేసి యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమములో ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ పోతుగుంట రమేష్‌నాయుడు, కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు, ధర్మకర్తల మండలి సభ్యులు మరియు ధర్మకర్తల మండలి ప్రత్యేక ఆహ్వానితులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమము నిర్వహించేందుకు ఆలయ ముందుభాగంలో గల గంగాధరమండపం వద్ద ప్రత్యేక వేదిక ఏర్పాటు చేయబడింది. గంగాధర మండపం నుంచి నంది మండపం వరకు ఆయా ఏర్పాట్లను చేసి యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ముందుగా సంప్రదాయాన్ని అనుసరించి అర్చకస్వాములు, అధికారులు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తరువాత ఒంగోలు నగరానికి చెందిన చిన్నారులు రాధారమణి శివస్తోత్రానికి సంప్రదాయ నృత్యం ప్రదర్శించారు.కార్యక్రమానికి విచ్చేసిన ప్రముఖ యోగా శిక్షకులు, యోగాచార్య, శ్రీ గంధవళ్ల బాలసుబ్రహ్మణ్యం, ఒంగోలు వారు ఆయా అంశాలను వివరిస్తూ అందరిచేత యోగాసనాలు చేయించారు.ప్రతి ఆసనానికి కూడా వీరు వివరణ ఇస్తూ, యోగాపరమైన అంశాలను అధునిక వైద్య విజ్ఞానంతో అనుసంధానం చేస్తూ ఆయా విశేషాలను, యోగా వల్ల కలిగే ప్రయోజనాలను పేర్కొన్నారు.కార్యక్రమం ముగింపు సందర్భంగా ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ పోతుగుంట రమేష్‌నాయుడు మాట్లాడుతూ ప్రపంచానికి యోగాని అందించిన మహోన్నత సంప్రదాయం మన ఋషులు మనకు ఏర్పర్చారని, పారంపర్యంగా వాటిని మనం అందిపుచ్చుకున్నామని, భవిష్యత్ తరాలకు దీనిని అందించాలని అన్నారు. ఈ యోగాను భావిపౌరులైన మన చిన్నారులకు నేర్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఆలయాలు కేవలం భక్తికి మాత్రమే కాకుండా విద్యకు, వైద్యానికి మరెన్నింటికో నిలయంగా ఉండేవన్నారు. ఆలయాలలో యోగా చేస్తే రెట్టింపు శక్తి, ఉత్సాహనిస్తుందన్నారు.ఆ తరువాత కార్యనిర్వహణాధికారి వారు మాట్లాడుతూ యోగా అంటే కేవలం ఆసనాలు మాత్రమే కాదని, అది ఒక జీవన విధానమని, ఈ ఆసనాలతో మన నిత్యజీవితములో మనం అనుభవించే ఒత్తిడి, శ్రమ మొదలైన వాటిని అతిసులభంగా నివారించుకోవచ్చునని పేర్కొన్నారు. గత 15 రోజులుగా ప్రతీరోజు యోగా శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నామని, అందుకు సహకరించిన యోగాచార్యులకు ధన్యవాదాలు తెలిపారు.ధర్మకర్తల మండలి సభ్యులు డా. చిట్టిబొట్ల భరద్వాజశర్మ మాట్లాడుతూ మన శరీరం లో ఉన్న వాత, పిత్త, శ్లేష్మాలను సరైన తీరులో నియంత్రించకపోవడమే అనారోగ్యానికి కారణమని, యోగా ద్వారా వాటిని సరిదిద్దుకొని ఆరోగ్యాన్ని పొందడం మన బాధ్యత అని అన్నారు.ధర్మకర్తల మండలి సభ్యులు శ్రీ మేడా మురళీధర్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఎన్నో దేశాలలో యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారని, కాబట్టి యోగా ఎంతో ప్రాధాన్యత కలిగిన అంశం అన్నారు. దేవస్థానంలో కార్యక్రమము చక్కగా జరిగిందని, భక్తులకు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలిగించే ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం ఆలయాల బాధ్యత అన్నారు.ధర్మకర్తల మండలి ప్రత్యేక ఆహ్వానితులు శ్రీ కారుపర్తి నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి పని సంకల్పంతో నెరవేరుతుందని, మనం ఆరోగ్యంగా ఉండాలనే సంకల్పంతో ముందడుగు వేయాలని,అందుకు యోగాను అనుసరించాలన్నారు. మన శరీరంలో ఆయా భాగాలలో ఆయా దేవతలు ఉంటారని, యోగాను క్రమం తప్పకుండా చేయడం వలన ఆ దేవతల అనుగ్రహం కలుగుతుందన్నారు. ఏమి చేయాలన్నా పరమేశ్వరాను గ్రహం తప్పనిసరి అన్నారు.యోగా గురువు శ్రీ గంధవళ్ల బాలసుబ్రహ్మణ్యం శారీరక ఆసనాలు, శ్వాసపై ధ్యాస, ధ్యానం, ప్రాణాయామం, ముద్రలు మొదలైనవన్నీ యోగాలోని ప్రధాన క్రియలు అని చెప్పారు. ఆరోగ్యకరమైన జీవితం, సుఖసంతోషాలు, బాధల నుండి విముక్తి, మానసిక ప్రశాంతత మొదలైనవన్నీ కూడా యోగసాధన ద్వారా పొందవచ్చునని అన్నారు.యోగావలన శారీరకంగా, మానసికంగా, ఆధ్యాత్మికంగా ఎన్నో మంచిఫలితాలు లభిస్తాయన్నారు.కార్యక్రమములో వీరు త్రికోణాసనం, వజ్రాసనము, భుజంగాసనం, శలభాషనం మొదలైన ఆసనాలను చేయిస్తూ వాటివలన కలిగే ప్రయోజనాలను వివరించారు. ఆసనాల తరువాత సూక్ష్మవ్యాయమం చేయించబడింది. సూక్ష్మవ్యాయమం తరువాత ప్రాణాయామం చేయించబడింది. కపాలభాతి, అనులోమ విలోమ, శీతలి, భ్రామరి మొదలైన విధానాలతో ప్రాణాయామం కొనసాగింది.ప్రాణాయామం తరువాత ధ్యానం చేయించబడింది. చివరగా శాంతిమంత్రాలతో ఈ యోగా కార్యక్రమం ముగించబడింది.ఓంకార ఆకృతిలో యోగా యోగాసనాల అనంతరం ఓంకారం ఆకృతిలో యోగాసాధకులు యోగాను ఆచరించారు. దేవస్థానం ఆగమ పాఠశాల విద్యార్థులు మరియు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ఓంకారం ఆకృతిలో నెలకొని ఈ యోగాను నిర్వహించడం జరిగింది. సంప్రదాయబద్ధంగా ఓంకార ఆకృతిలో దేవస్థానం యోగాను నిర్వహింపజేయడం పట్ల పలువురు భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

# పలాస నియోజకవర్గ వైఎస్సార్ సీపీ పార్టీలో పెరుగుతున్న గ్రూపులు

- మాజీ మంత్రి అప్పలరాజు పై పెరుగుతున్న అసమ్మతి
- పలాస మున్సిపాలిటీ చైర్మన్ బల్ల గిరిబాబు తగ్గేది లేదంటున్న ఆయన వర్గీయులు
- ముందుకు వచ్చిన మూడో రాజకీయ వ్యక్తి దువ్వాడ శ్రీధర్












**పలాస ప్రజావాణి ప్రతినిధి** పలాస నియోజక వర్గం.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో గ్రూపులు పెరుగుతున్నాయి. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి శ్రీకాకుళం జిల్లా పలాస నియోజక వర్గంలో మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు వైఖరిపై సొంత పార్టీ నేతలు, కార్యకర్తలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారనీ ఇక్కడ చర్చ జరుగుతుంది. క్యాడర్‌ను సమన్వయం చేసుకోవడంలో ఆయన విఫలమవ్వడం వల్ల, మాజీ మంత్రి డాక్టర్ అప్పలరాజు సొంత గ్రామం నుంచే 300 కుటుంబాలు వైఎస్సార్ సీపీని వీడి టీడీపీలో చేరడం అక్కడ గ్రూపు రాజకీయాలకు నిదర్శనంగా నిలుస్తోందనీ చెప్పక తప్పదు.పలాస వైసీపీలో వర్గ విభేదాలు ఉన్నాయి . గతంలో జరిగిన పలాస వైసీపీ ప్లీనరీ సమావేశంలో మున్సిపల్ ఛైర్మన్ బల్ల గిరిబాబుకు వేదికపై చోటు దక్కలేదు. దీంతో అవమానానికి గురయ్యానని భావించిన ఆయన, సమావేశం నుంచి వాకౌట్ చేసి సంచలనం సృష్టించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నాయకులకో దండం, పదవికి రాజీనామా చేస్తా.. వైసీపీ ప్లీనరీ నుంచి బయటకు వచ్చిన సందర్భం ఉంది. అంతే కాకుండా స్థానికంగా నాయకుల భూ కబ్జాల ఆరోపణలు, అవినీతి వ్యవహారాలపై సొంత పార్టీలోనే నిజనిర్ధారణ కమిటీలు వేయడం అప్పట్లో తీవ్ర చర్చనీయాంశమైంది. పలాస వైసీపీలో భారీ వలసలు పెరిగాయని గణాంకాలు వెల్లడిస్తున్నాయి మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు ఏకపక్ష పోకడలు, స్థానిక క్యాడర్‌ను పట్టించుకోకపోవడం వల్ల దీనివల్ల పార్టీ అట్టడుగు స్థాయి నుంచి బలహీనపడుతోందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.. పలాస వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లో ఉన్న గ్రూపులు పై అధిష్టానం దృష్టి సారించాలని ఇక్కడ చర్చ జరుగుతుంది..

# ఎండీఆర్ ఫౌండేషన్‌కు 23వ జాతీయ అవార్డు

- సామాజిక సేవలకు జాతీయ స్థాయిలో గుర్తింపు



**పటాన్‌చెరు, జూన్ 21 (ప్రజావాణి):** పటాన్‌చెరు కేంద్రంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎండీఆర్ ఫౌండేషన్ మరో అరుదైన గౌరవాన్ని సొంతం చేసుకుంది. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని తెలుగు విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో నిర్వహించిన "పర్యావరణ మిత్ర నేషనల్ అవార్డ్స్--2026" కార్యక్రమంలో ఫౌండేషన్‌కు 23వ జాతీయ అవార్డు లభించింది.ఈ అవార్డును హర్యానా, హిమాచల్ ప్రదేశ్ మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ముఖ్య అతిథిగా పాల్గొని ఎండీఆర్ ఫౌండేషన్ ప్రతినిధులకు అందజేశారు. కార్యక్రమంలో యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు కూన వేణు, జాతీయ చైర్మన్ డా. యామినేని ఉప్పలరావు, సినీ నటి పూజిత జొన్నలగడ్డ, అంతర్జాతీయ మోడల్ ఆశ్రిత రొయ్యూరు తదితర ప్రముఖులు పాల్గొన్నారు.పటాన్‌చెరులో గత ఎన్నో సంవత్సరాలుగా ఎండీఆర్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న అనాథ శవాల అంత్యక్రియలు, పేదలకు ఆర్థిక సహాయం, విద్యార్థులకు విద్యా ప్రోత్సాహం, వైద్య సహాయం, రేషన్ కిట్ల పంపిణీతో పాటు పలు సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి ఈ జాతీయ అవార్డును ప్రదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా ఎండీఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, "ఫౌండేషన్‌కు లభించిన 23వ జాతీయ అవార్డును గౌరవంగా స్వీకరిస్తున్నాం. ఈ గుర్తింపు మా సేవా బాధ్యతను మరింత పెంచింది. ప్రజల ఆశీర్వాదాలు, సహకారంతో భవిష్యత్తులో మరింత విస్తృతంగా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తాం" అని పేర్కొన్నారు.ఎండీఆర్ ఫౌండేషన్‌కు జాతీయ అవార్డు లభించడంతో పలువురు సామాజిక కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు అభినందనలు తెలిపారు.

# చారాల ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, గ్రామస్తులతో యోగాభ్యాసం





**మన ప్రజావాణి చౌడేపల్లి, జూన్ 21**అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా చారాల ఉన్నత పాఠశాలలో శనివారం ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు ప్రత్యేక యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు రాజేంద్రబాబు ఆధ్వర్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులకు వివిధ యోగాసనాలు, ప్రాణాయామాలు చేయించి వాటి ప్రాముఖ్యతను వివరించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి రేణుక మాట్లాడుతూ, యోగా శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని, ప్రతిరోజూ యోగా చేయడం ద్వారా ఏకాగ్రత, ఆరోగ్యం మెరుగుపడతాయని విద్యార్థులకు తెలియజేశారు. యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప సంపద అని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు సహదేవయ్య, నాగరాజరెడ్డి, రమణబాబు, నారాయణ, సుబ్రహ్మణ్యం, మార్ కొండయ్య, ప్రతిమ, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు. అనంతరం ధ్యానం (మెడిటేషన్)తో కార్యక్రమాన్ని ముగించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని యోగా సాధన చేశారు.

# రోడ్డు ప్రమాదం కుటుంబంలో నింపిన విషాదం

- చెట్టును ఢీకొట్టిన కారు ముగ్గురు మృతి





**ములకలపల్లి/మన ప్రజావాణి (జూన్ 21):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం మాదారం - పూసిగూడెం ప్రధాన రహదారి మార్గం మధ్యలో చెట్టుకు ఢీ కొట్టిన కారు ఒకే కుటుంబంలోని ముగ్గురు మృతి. చిన్న బాబుతో సంధ్య, సాయికుమార్ మృతి. సాయికుమార్ తల్లి జ్యోతిని ఆస్పత్రికి తరలింపు. వారిని భద్రాచలం వాస్తువులుగా గుర్తించారు. ఆదివారం సెలవు కావడంతో ములకలపల్లిలోని బంధువుల ఇంటికి వెళ్లి పరామర్శించి, తిరిగి భద్రాచలం వెళు తుండగా ప్రమాదం జరిగింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు.

# యోగడే మరియుమ్యూజిక్ డే మరియు ఫాదర్స్ డే సందర్భంగా హైదరాబాద్ సిటీ కల్చర ల్ సినీ గీతాలతో అలరించారు




**హైదరాబాద్ జూన్ 21 (ప్రజావాణి)** హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్ మ్యూజిక్ డే ఫాదర్ డే సందర్భంగా సీటీ కల్చరల్ నందు లక్కీ ఈవెంట్ సీజన్ 8 బాలసుబ్రహ్మణ్యం ఘంటసాల మధురమైన పాటలతో ప్రేక్షకులను అలరించారు

# పల్లకీ ఉత్సవం



**నంద్యాల జిల్లా శ్రీశైలం జూన్ 21 (ప్రజావాణి)**లోకకల్యాణంకోసం దేవస్థానం ఈ రోజు (21.06.2026) రాత్రి శ్రీ స్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహిస్తుంది.ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూలా నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా (సర్కారి సేవగా) జరిపించబడుతుంది .ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవాసంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది. అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.

సోమవారం ,
జూన్ 22, 2026
మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ



# నిత్య అన్నదానంతో మానవత్వాన్ని చాటుతున్న సాయి రూప ట్రస్ట్...!

- సాయి రూప ట్రస్ట్ అన్నప్రసాదం వేదిక అన్నదాత సుఖీభవ.



**సిరిసిల్ల జిల్లా //వేములవాడ // జూలై -21 (ప్రజావాణి) ఆర్ సి ఇంచార్జ్, తాటిపల్లి. నరసింహస్వామి.**రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని ఆదివారం రోజున మధ్యాహ్నం నిరాశ్రయులకు మరియు ఆకలితో అలమటిస్తున్న అన్నార్తులకు, వీధియాచకులకు అన్నప్రసాదశీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాజన్న ఆలయం ఆవరణంలో సాయిరూప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్న ప్రసాదం వాటర్ బాటిల్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు పిల్లీ బాబురావు మాట్లాడుతు వారి పేరు మీద అన్న ప్రసాదం వాటర్ బాటిల్స్ యాచాకులకి పంపిణి చేయడం జరిగింది అలాగే ప్రతి దాతలకు పేరు పేరు నా ధన్యవాదములు మాకు సహకరించిన దాతలు సాబున్ కార్ సాయి ప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా మాకు ఈ కార్యక్రమం సహకరించారు ఈ కార్యక్రమం లో ట్రస్టు కోశాధికారి దూలం భూమేష్ గౌడ్, ఎద్దండి రాజు, సాబున్ కార్ శ్రీనివాస్ ,వాసాల హరిప్రసాద్ ,గౌశీటీ నవీన్ , తదితరులు పాల్గొన్నారు.

# పేదల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం: భూక్య గోపాల్ నాయక్



**చెన్నారావుపేట జూన్ 21 ప్రజావాణి** మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ ముగ్గు పోసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు బాధవత్ మంజుల-బాలు దంపతులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గోపాల్ నాయక్ మాట్లాడుతూ.. పేద ప్రజల అభ్యున్నతి, సమగ్ర అభివృద్ధి ఒక్క కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమని స్పష్టం చేశారు. తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించిన స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి, గ్రామ కాంగ్రెస్ నాయకులకు లబ్ధిదారులు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూక్య బుజ్జి సురేష్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పులిశెరు రాజేందర్, మైనార్టీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి షేక్ కయాజ్,బాధవత్ వీరు, ముత్యం భద్రయ్య, చందర్, బాలు నాయక్, తేజవత్ భద్రు, శివ, శ్రీకాంత్, శ్రీను, రమేష్, బన్సీ, నర్సమ్మ, సుక్కి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా తెలంగాణ రక్షణ సేన జెండా పండుగ



**చెన్నారావుపేట జూన్ 21 ప్రజావాణి** మండలంలో తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) జెండా పండుగను డా॥ బోడ అనిల్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి, పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నర్సంపేట బాధ్యులు అనిల్ నాయక్ మాట్లాడుతూ.. రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో మండలంలో అత్యధిక స్థానాలు గెలిచి కవితమ్మకు కానుకగా ఇద్దామన్నారు. పార్టీ ప్రధాన అజెండా అయిన పాంచజన్యం (ఉచిత విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయం, సామాజిక తెలంగాణ) అంశాలను ప్రతి కార్యకర్త గ్రామస్థాయిలో ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు అరుణ్, శ్రీనివాస్, ప్రవీణ్, రాజేష్, శ్రీకాంత్, వంశీ, రామ్ చరణ్, తన్వేష్, హనీఫ్, అస్లాం పాషా, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి పిల్లల విద్యాభ్యాసం కోసం చేయూతదాతల సహకారంతో రూ 1,36,000 విరాళం అందజేత



**జమ్మికుంట జూన్ 21 (ప్రజావాణి)**జమ్మికుంట పద్మశాలి వీధికి చెందిన ఆడెపు లక్ష్మణ్ ఇటీవలే మృతి చెందగా మృతుడి పిల్లల ఉన్నత అభ్యాసం కోసం స్థానిక వేద పండితులు డింగరి హరికృష్ణ మాచార్యులు స్థానిక వ్యాపారి గర్రెపల్లి అరుణ్ శ్రీ మార్కండేయ గ్రూప్ ఆధ్వర్యంలో దాతలు చేయుటతో విద్యా సహాయ నిధిని సేకరించారు దాతలు 1,36,000 విరాళాలను అందజేయగా ఆదివారం మృతుడి భార్య కావ్య కుమారుడు కార్తీక్ కూతురు సాహితికి అందజేశారుసాహితి బీటెక్ రెండవ సంవత్సరం కుమారుడు 9వ తరగతి విద్యాభ్యాసం చేస్తున్నారు గుమాస్తాగా పనిచేస్తున్న లక్ష్మణ్ మృతితో పేద కుటుంబానికి సహాయం చేసేందుకు చేయూతనివ్వడంతో కూతురు పేరిట లక్ష రూపాయల ఫిక్స్ డిపాజిట్ పత్రాలను, రూ. 36,000 నగదును అందజేశారుదాతలు డింగరి హరికృష్ణ ఆచార్యులు గర్రెపల్లి అరుణ్ కేదారేశ్వర్.బచ్చు వీరు లింగం గుడిపాటి వీరారెడ్డి అరుకాల వీరేశలింగం విఠల్ దాస్ శ్యాంసుందర్ జి బలరాం బొద్దుల రవీందర్ తదితరులు చేయూ తనిచ్చిన వారిలో ఉన్నారు

# గురిజాలలో యువతి అదృశ్యం



**చెన్నారావుపేట జూన్ 21 ప్రజావాణి** స్థానిక మండల పరిధిలోని గురిజాల గ్రామానికి చెందిన కొక్కు సుహాసిని (19) అనే యువతి శనివారం నుండి అదృశ్యమైనట్లు ఆమె తల్లి మమత ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.?పోలీసుల కథనం ప్రకారం... గురిజాల గ్రామానికి చెందినా కొక్కు మమత కుమార్తె సుహాసిని సాయంత్రం 6 గంటలకు మానసిక స్థితి సరిగా లేని కుమార్తె ఇంట్లో ఎవరికీ చెప్పకుండా ఎటో వెళ్లిపోయిందని తల్లి ఆవేదన వ్యక్తం చేశారు. బంధువులు, చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభించకపోవడంతో ఆదివారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ ఇస్తారి తెలిపారు.

# అటాక్ కాదు... అద్భుతం! మార్షల్ ఆర్ట్స్ లో శ్రీ చైతన్య విద్యార్థి సత్తా....!

- ప్రతిష్టాత్మక బ్లాక్ బెల్ట్ సొంతం.
- విద్యార్థికి యాజమాన్యం ఘన సత్కారం.




**సిరిసిల్ల జిల్లా //వేములవాడ // జూలై -21 (ప్రజావాణి) ఆర్ సి ఇంచార్జ్, తాటిపల్లి. నరసింహస్వామి.**కరాటే గ్రేడింగ్ పరీక్షల్లో వేములవాడకు చెందిన విద్యార్థి అద్భుత ప్రతిభ కనబరిచి బ్లాక్ బెల్ట్ సాధించి నట్టు రాజన్న సిరిసిల్ల ఒ కి నా వా స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఫౌండర్, మాస్టర్ అబ్దుల్ మన్నాన్ తెలిపారు. కరీంనగర్ పట్టణంలోని ఇంగ్లీష్ యూనియన్ స్కూల్‌లో ఆదివారం ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించారు .వేములవాడ ఒకినావా స్పోర్ట్స్ కరాటే అకాడమీ మాస్టర్ అబ్దుల్ మన్నన్ పర్యవేక్షణలో శిక్షణ పొందుతున్న శ్రీ చైతన్య పాఠశాల పదో తరగతి విద్యార్థి దూలం యశ్వంత్ ఈ పరీక్షల్లో తన సత్తా చాటాడు. కరాటేలో అత్యంత కఠినమైన కటాస్, కుమిటే విన్యాసాలను అద్భుతంగా ప్రదర్శించి ప్రతిష్టాత్మక 'బ్లాక్ బెల్ట్' కైవసం చేసుకున్నాడు. ఒకినావా మార్షల్ ఆర్ట్స్ చీఫ్ ఎగ్జామినర్ కే. వసంత్ కుమార్ చేతుల మీదుగా యశ్వంత్ బ్లాక్ బెల్ట్‌తో పాటు ప్రశంసా పత్రాన్ని అందుకున్నాడు.కరాటే గ్రేడింగ్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన యశ్వంత్‌ను ఒకినావా స్పోర్ట్స్ కరాటే అకాడమీ జిల్లా అధ్యక్షులు కొండ దేవయ్య, శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం ముద్రకోల రాజు, ప్రిన్సిపాల్ సుదీష్ కుమారి ప్రత్యేకంగా అభినందించారు. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి పాఠశాల కీర్తిని దశదిశలా చాటడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కరాటే శిక్షకులు కొమురవెల్లి భూమేష్, చింతకుంట తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గంలో డా" జితేందర్ తనుగుల తెలంగాణ అధ్యక్షులు ఆదేశాల మేరకు తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆత్మీయ సమావేశం









**మన సమగ్ర ప్రజావాణి జూన్ 21 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** సంగారెడ్డి జిల్లా అందోల్ మండలం జోగిపేటలోని ముదిరాజ్ భవన్‌లో తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ సభ్యులకు ఐడి కార్డులు, హెల్త్ కార్డులు పంపిణీ కార్యక్రమం తో పాటు మెమెంటోలు అందజేశారు. అలాగే అందోల్ నియోజకవర్గ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టీ వై జె ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహబూబ్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రమణి అశోక్ జిల్లా కార్యదర్శి కామగళ్ల నరేష్ పాలుగోన్నారు. జోగిపేట్ టీ వై జె ఎఫ్ నాయకులు మాట్లాడుతూ జిల్లాలోనియోజకవర్గాల్లో జర్నలిస్టుల పట్ల జరుగుతున్న వివక్షను ఖండించారు. అక్రిడిటేషన్ ఉన్నవారికే సమాచారం ఇవ్వడం, కార్యక్రమాలకు ఆహ్వానించడం, చిన్న పత్రికలు మరియు చిన్న ఛానళ్లలో పనిచేస్తున్న విలేకరులను తక్కువగా చూడడం వంటి చర్యలను మానుకోవాలని కోరారు. "మేము కూడా జర్నలిస్టులమే. చిన్న పత్రికైనా, చిన్న ఛానల్ అయినా ప్రజలకు సమాచారంఅందించడంలో మా పాత్ర ఎంతో కీలకం. అందరికీ సమాన గౌరవం, అవకాశాలు కల్పించాలి" అని వారు పేర్కొన్నారు"మేము కూడా జర్నలిస్టులమే. చిన్న పత్రికైనా, చిన్న ఛానల్ అయినా ప్రజలకు సమాచారం అందించడంలో మా పాత్ర ఎంతో కీలకం. అందరికీ సమాన గౌరవం, అవకాశాలు కల్పించాలి"అని వారు పేర్కొన్నారు..జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ కోసం టీ వై జె ఎఫ్ మరింత చురుకుగా పనిచేయాలని, విలేకరుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని సమావేశంలో అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహబూబ్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రమణి అశోక్, జిల్లా కార్యదర్శి కామగళ్ల నరేష్, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులు కమ్మకోల్ యాదయ్య ప్రకాష్, అందోల్ నియోజకవర్గ అధ్యక్షుడుజె రాజు,ప్రధాన కార్యదర్శి జె భాగయ్య ఎం. బుచ్చయ్య, ఉపాధ్యక్షుడు నాగరాజు, కోశాధికారి భాగయ్య, సుకుమార్ ఆర్గనైజేషన్ సెక్రటరీ పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు

# మానాన్న త్యాగానికి నిలువెత్తు రూపం

- మా నాన్నను అర్థం చేసుకో ఆయన కోపం వెనుక ఉన్న ప్రేమని చూడు
- ఒకఆలోచించే బాధ్యతతన కన్నీళ్లను చెమట రూపంలో దాచేస్తూ కుటుంబం కోసం తన కలలను బలిపీఠం



**జమ్మికుంట జూన్ 21 ( ప్రజావాణి)**మానాన్న అనేది కేవలం ఒక పిలుపు కాదుమనకంటే ముందు మన గురించి ఆలోచించే ఒక బాధ్యతతన కన్నీళ్లను చెమట రూపంలో దాచేస్తూ కుటుంబం కోసం తన కలలను బలిపీఠం ఎక్కించే ఒక నిశ్శబ్ద యోధుడు ఈరోజు నువ్వు ఒక కొడుకువి లేదా కూతురివి కావచ్చునీ దృష్టిలో నాన్న అంటేనిన్ను ఎప్పుడూ మందలించే వ్యక్తి లాగానో నీకు నచ్చినవి వెంటనే కొనివ్వని మనిషి లాగానోలేదా నీ స్వేచ్ఛను అడ్డుకునే ఒక కఠినాత్ముడి లాగానో అనిపించవచ్చు ఆయన కోపం వెనుక ఉన్న ప్రేమ ఆయన మాటల వెనుక ఉన్న భయం నీకు ఇప్పుడు అర్థం కాకపోవచ్చుకానీ కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదు గుర్తుంచుకోఈరోజు నువ్వు కొడుకువి లేదా కూతురివికానీ రేపు నువ్వు కూడా ఒక నాన్నవి లేదా అమ్మవి అవుతావుసరిగ్గా అప్పుడే నీకు అసలైన జీవితం అంటే ఏంటో తెలుస్తుందినీ బిడ్డ కోసం నీ అవసరాలను ఎలా చంపుకుంటావో అప్పుడు అర్థమవుతుందినీ పిల్లలు తప్పు చేస్తుంటే ఒక తండ్రిగా పడే ఆవేదన ఏంటో అప్పుడు తెలుస్తుందిరేపు నీ పిల్లలు నిన్నుఎదిరించినప్పుడుఈరోజు మీ నాన్న పడుతున్న బాధేంటో నీకు అక్షరాలా అనుభవంలోకి వస్తుందిపది రూపాయలు ఖర్చు పెట్టడానికి నాన్న ఎందుకు రెండు సార్లు ఆలోచించేవాడోనువ్వు సంపాదించేటప్పుడు నీకు అర్థమవుతుందినువ్వు నాన్న స్థానంలో కూర్చున్నప్పుడే ఆయన మోసిన బరువు ఏంటో నీకు తెలుస్తుంది కానీఆ బరువు ఏంటో తెలుసుకోవడానికి నువ్వు నాన్న అయ్యేంత వరకు వేచి చూడకుఅప్పటికి నువ్వు నిజం తెలుసుకున్నాఆ నిజాన్ని చెప్పడానికి నీ నాన్న నీ దగ్గర ఉండకపోవచ్చుఅందుకేఈరోజే మీ నాన్నను అర్థం చేసుకోఆయన కోపం వెనుక ఉన్న ప్రేమని చూడు. ఆయన పడుతున్న కష్టం వెనుక ఉన్న నీ భవిష్యత్తుని చూడుతండ్రి ఉన్నప్పుడే ఆయన విలువ తెలుసుకోప్రేమించు గౌరవించుఈ పితృ దినోత్సవం రోజున ఆయనకు ఖరీదైన బహుమతులు ఇవ్వకపోయినా పర్వాలేదు కానీనాన్న నేను నిన్ను అర్థం చేసుకున్నాను నీ కష్టాన్ని వృధా కానివ్వనుఅనే ఒక నమ్మకాన్ని ఇవ్వుఒక తండ్రికి అంతకు మించిన గొప్ప బహుమతి మరొకటి లేదుకన్న తండ్రులందరికీకాబోయే తండ్రులందరికీపితృ దినోత్సవ శుభాకాంక్షలు

# ఈవో రమాదేవి పై నిప్పులు: జాతీయ ఎస్సీ కమిషన్ ను ఆశ్రయించిన బాధితులు...

- కులం పేరుతో అవమానించారంటూ మోచీ సంఘం అధ్యక్షుడి ఆవేదన..
- న్యాయం చేయాలని జాతీయ ఎస్సీ కమిషన్‌ను ఆశ్రయించిన ముత్యం...





**సిరిసిల్ల జిల్లా //వేములవాడ // జూలై -21 (ప్రజావాణి) ఆర్ సి ఇంచార్జ్, తాటిపల్లి. నరసింహస్వామి.**రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి దేవస్థానం కార్యనిర్వహణ అధికారి (ఈవో) రమాదేవి సహా పలువురు ఆలయ సిబ్బందిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర మోచీ సంఘం అధ్యక్షుడు కొండ్లెపు ముత్యం ఆదివారం జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచందర్‌కు ఫిర్యాదు చేశారు. గోదావరిఖనిలో జరిగిన ఓ కార్యక్రమానికి హాజరైన ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు.ఫిర్యాదు వివరాల ప్రకారం, భీమేశ్వర ఆలయం ఎదురుగా కొబ్బరికాయల దుకాణం నిర్వహిస్తున్న తనను గత నెల రోజులుగా దుకాణం తొలగించాలని ఆలయ అధికారులు ఒత్తిడి చేస్తున్నారని ముత్యం పేర్కొన్నారు. జూన్ 18న రాత్రి సుమారు 8 గంటల సమయంలో ఈవో రమాదేవి ఆదేశాల మేరకు సుమారు 30 మంది ఆలయ సిబ్బంది తన దుకాణం వద్దకు వచ్చి దౌర్జన్యానికి పాల్పడ్డారని ఆరోపించారు. ఈ సందర్భంగా తనను కులం పేరుతో దూషించి అవమానించడంతో పాటు, అనుమతి లేకుండా దుకాణంలోకి ప్రవేశించి పరువు ప్రతిష్టలకు భంగం కలిగించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈవో రమాదేవి, ఏఈవో శ్రావణ్, సూపరింటెండెంట్ నూగూరి నరేందర్, రామ్‌కిషన్‌రావు, భగవంతరావు, జయకుమారి, రాజేందర్, భరత్, గంగిశెట్టి సాయి తదితర దేవస్థాన సిబ్బంది, అలాగే పేర్లు తెలియని ఈసీఐఎఫ్ సిబ్బందిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ఘటనపై ఇప్పటికే వేములవాడ పట్టణ సీఐ, సబ్‌డివిజనల్ పోలీసు అధికారి, జిల్లా ఎస్పీకి లిఖితపూర్వక ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఘటన సమయంలో పలువురు ప్రత్యక్ష సాక్షులు ఉన్నారని పేర్కొంటూ, సంబంధిత అధికారులపై తక్షణ చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని జాతీయ ఎస్సీ కమిషన్‌ను కోరారు.

ఈ సందర్భంగా తిప్పాపూర్ కౌన్సిలర్ మైలారం శ్రీనివాస్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# ఎస్బిఐ లైఫ్ ఆఫీసులో ఘనంగా ఫాదర్స్ డే వేడుకలు

- ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ చేసిన ఐదుగురు కస్టమర్ల(ఫాదర్)ను లైఫ్ మిత్ర తవటం సంపత్ కుమార్ ఆధ్వర్యంలో

**జమ్మికుంట జూన్ 21 (ప్రజావాణి)**హుజురాబాద్ పట్టణంలోని ఎస్బిఐ లైఫ్ ఆఫీసులో ఫాదర్స్ డే ను పురస్కరించుకొని ఆదివారం ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ చేసిన ఐదుగురు కస్టమర్ల(ఫాదర్)ను లైఫ్ మిత్ర తవటం సంపత్ కుమార్ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది స్వీట్స్ పంచిపెట్టి ఫాదర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు సమాజంలో కుటుంబంలో ఫాదర్ లకు ప్రత్యేక గుర్తింపు బరువు బాధ్యతలు ఉంటాయని ఈ సందర్భంగా ఎస్బిఐ డివిజనల్ సీనియర్ మేనేజర్ సతీష్ యూనిట్ మేనేజర్ బి రమేష్ లు పేర్కొన్నారు. కుటుంబ సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని తండ్రులు పిల్లలకు కుటుంబ సభ్యులకు ప్రతి ఒక్కరికి ఇన్సూరెన్స్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు

సన్మానం పొందిన వారిలో లైఫ్ ఇన్సూరెన్స్ చేసిన కస్టమర్లు కడవెరువు సత్యం వోడ్నాల రామకృష్ణ, మంచికట్ల సమ్మయ్య, సందుపట్ల సదానందం రాజు లను అధికారులు శాలువాలతో ఘనంగా సన్మానించి స్వీట్స్ తినిపించి ఫాదర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్లు కార్యాలయ ఉద్యోగులు పలువురు తండ్రులు పాల్గొన్నారు





# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

- భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడి పిలుపు మేరకు
- భారతీయ జనతా పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు యువకులు
- స్థానిక ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని యోగా సాధన చేశారు




**జమ్మికుంట జూన్ 21 (ప్రజావాణి)**భారతీయ జనతా పార్టీ ఇల్లందకుంట మండల శాఖ ఆధ్వర్యంలో ఇల్లందకుంట మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదిక లో యోగా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందిఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు యువకులు స్థానిక ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని యోగా సాధన చేశారు. యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను భాగంగా చేసుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారుఒక భూమిఒక ఆరోగ్యం కోసం యోగాఅనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమం విజయవంతంగా సాగింది. యోగ భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప వరమని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగా ఎంతో దోహదపడుతుందని తెలియచేయటం జరిగిందిఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి అబ్బిడి తిరుపతి రెడ్డి, యోగా గురు శ్యామ్ జీ ఉప్పుల రమేష్,ఇంగ్లే ప్రభాకర్ కంకణాల రవీందర్ రెడ్డి కొత్త శ్రీనివాస్.కంకణాల సురేందర్ రెడ్డి, ధార సురేష్.రేణుకుంట్ల కుమార్ఎండీ షఫీ రావుల విజయ్ బాబుచింతల ఐలయ్య,సామ కర్ణాకర్ రెడ్డి,తుపాకుల సతీష్ తిప్పరబోయిన సమ్మయ్యదేవునూరి లచ్చన్నజిల్లెల్ల శ్రీపాల్ రెడ్డి ఒద్దుల దేవేందర్ రాయమల్లు స్వామిదాస్ తదితరులు పాల్గొన్నారు



# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని

- గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సమావేశం
- ఈనెల 24వ తేదీన ఎమ్మెల్యేల క్యాంపు ఆఫీసుల ముందు ధర్నాలు నిర్వహిస్తామని డిమాండ్
- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ తెలిపారు



**జమ్మికుంట జూన్ 21 (ప్రజావాణి)**తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ కరీంనగర్ జిల్లా కమిటీ సమావేశం ఏండిగా రవీందర్ రావు అధ్యక్షతన హుజురాబాద్ మండల కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించడం జరిగినదిఈ యొక్క సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన కొప్పుల శంకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నప్పటికీగ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదని ఎన్నికల ముందు తన మేనిఫెస్టోలో పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేస్తామని ఉద్యోగ భద్రత కల్పిస్తామని చెప్పి, ఇప్పటికీ అనేక మార్లు ప్రభుత్వం దృష్టికి పంచాయతీరాజ్ శాఖ మంత్రి దృష్టికి విన్నపాలు చేసినప్పటికీ ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేదనిపెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికుల కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని పీఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా సదుపాయం అందించాలని అనేక ఏళ్ల తరబడి పోరాడుతున్నప్పటికీ ప్రభుత్వాలు మారుతున్న గాని పంచాయతీ కార్మికుల జీవితాలలో జీతాలలో ఎలాంటి మార్పు రాలేదని ఆరోపించారుపల్లెలను శుభ్రంగా ఉంచి గ్రామీణ ప్రజలకు నిరంతరం సేవలందిస్తున్న ఈ యొక్క పంచాయతీ కార్మికుల శ్రమను ప్రభుత్వం గుర్తించకపోవడం దుర్మార్గమని ఇచ్చేదే 9500 వేతనం దానిని కూడా ప్రతి నెల ఇవ్వకుండా రెండు నెలలు ఆరు నెలలకుఒకసారిచెల్లిస్తుందనిపత్రికలలోమీడియా ఛానల్లో మాత్రంప్రతి నెల ఒకటో తారీకు వేతనాలు చెల్లిస్తాం ప్రభుత్వమే ప్రతి నెల పంచాయతీ కార్మికులకు 50 కోట్ల బడ్జెట్ కేటాయిస్తమని భారీగా ప్రకటనలు ఇచ్చుకొని కార్మికులను మోసం చేయడం తప్పితే ఇంకోటి కాదన్నారురాష్ట్ర కమిటీ పిలుపుమేరకు దశలవారీగా ఆందోళనలు చేపడుతున్నాము అనితెలిపారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే చలో ప్రజా భవన్ ముట్టడ, చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కాశిపాక శంకర్ ఎలుక పెల్లి సారయ్య కమిటీ సభ్యులు వడ్లురి లక్ష్మీనారాయణ బోఇని స్వరూప రుద్రారం నాంపల్లి రామగిరి మల్లయ్య బండ సమ్మయ్య ఎల్లయ్య ఇమ్మటి శ్రీకాంత్ చొప్పదండి బిక్షపతి, ఆకునూరు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

# ధర్మకర్తల మండలి సమావేశం

**నంద్యాల జిల్లా శ్రీశైలం జూన్ 21( ప్రజావాణి)**ఈ రోజు (21.06.2026) దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీపోతుగుంట రమేష్‌నాయుడుగారి అధ్యక్షతన ధర్మకర్తల మండలి 8వ సమావేశం నిర్వహించబడింది దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు, ధర్మకర్తల మండలి సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఈనాటి సమావేశంలో మొత్తం 45 అంశాలు చర్చించబడ్డాయి. వీటిలో 34 అంశాలు ఆమోదించబడ్డాయి. మిగతా వాటిల్లో 7 అంశాలను వాయిదా వేయడం జరిగింది. 4 అంశాలు తిరస్కరించబడ్డాయి.సమావేశం ప్రారంభంలో సామాన్య భక్తుల మౌలిక సదుపాయాల కల్పన పట్ల ప్రత్యేకంగా చర్చించడం జరిగింది. క్యూ కాంప్లెక్సు నిర్మాణం, క్షేత్రంలో సామాన్య భక్తుల సౌకర్యాల కేంద్రం ( అమినిటీస్ కాంప్లెక్సు), క్షేత్రపరిధిలో మరిన్ని శౌచాలయాల ఏర్పాటు తదితర అంశాలు చర్చించబడ్డాయి.

కాగా సమావేశంలో తీసుకోబడిన ముఖ్యమైన నిర్ణయాల గురించి ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీపోతుగుంట రమేష్‌నాయుడు వివరించారు. క్షేత్రపరిధిలోని పార్కింగ్ ప్రదేశాలు, ఆరుబయలు ప్రదేశాలలో హైమాస్ట్ టవర్ లైటింగ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగింది.దేవస్థానం నిర్వహిస్తున్న ఉచిత వైద్యశాలకు అవసరమైన మందులు, సూదిమందులు మరియు ల్యాబ్ పరికరాలను ఇ --ప్రొక్యూర్మెంట్ ద్వారా కొనుగోలుకై టెండర్లను ఆహ్వానించుటకు తీర్మానించడమైనది.క్షేత్రపరిధిలో నంది మండపం నుంచి ఆర్.టి.సి బస్టాండ్, లాకర్ల షెడ్డు నుంచి గంగాధర మండపం, బస్టాండ్ కూడలి మొదలైనచోట్ల ఆక్టోగోనల్ విద్యుత్ స్తంభాలు, రింగు బ్రాకెట్లు మరియు ఎల్.ఈ.డి విద్యుద్దీపాలను ఏర్పాటు చేయుటకు తీర్మానించడమైనది.

గణేశ్‌సదన్ మరియు మల్లికార్జునసదన్ డార్మిటరీలలో రూ. 38,50,000/- అంచనా వ్యయంతో బంకర్‌బెడ్లను ఏర్పాటు చేయుటకు తీర్మానించడమైనది.భక్తుల సౌకర్యార్థం దేవస్థానం నిర్మించిన కాటేజీలు, అతిథిగృహాలు, వసతి సముదాయాలు, ప్రధానాలయం, డార్మిటరీలు, క్యూ కాంప్లెక్సు మొదలైనచోట్ల అవసరం మేరకు సివిల్ మెయింటనెన్స్ పనులు మరియు అవసరమైన మరమ్మతులు చేయుటకు తీర్మానించడం జరిగింది.




ఆధ్యాత్మిక గ్రంథాల ప్రచురణలో భాగంగా శ్రీశైలఖండం, శ్రీశైలస్తోత్ర కదంబం, శ్రీశైలఖండాంతర్గత భ్రమరాంబా మల్లికార్జునపూజావిధానం గ్రంథాలను పునర్ముద్రించాలని తీర్మానించడం జరిగింది.పంచమఠాలలో అతీప్రాచీనమైన ఘంటామఠం పునర్మిర్మాణ పనులలో పలు ధపాలుగా లభించిన తామ్రశాసనాలను ఆర్కియాలాజీకల్ సర్వే ఆఫ్ ఇండియా, మైసూరు వారు పరిష్కరించియున్నారు. సదరు శాసనాల వివరాలను గ్రంథరూపములో ముద్రించాలని తీర్మానించడం జరిగింది.జనరల్ మెయింటెనెన్సులో భాగంగా రూ. 5 లక్షల అంచనా వ్యయంతో ఇ -- ప్రొక్యూర్మెంట్ టెండరు ద్వారా ఎలక్ట్రికల్ మెటిరీయల్ కొనుగోలు చేయుటకు తీర్మానించడం జరిగింది.క్షేత్రపరిధిలో తగిన ప్రదేశాలలో ఎలక్ట్రిక్ వెహికల్ చార్జింగ్ సదుపాయాన్ని కల్పించాలని తీర్మానించడం జరిగింది.

# యోగతో ఆరోగ్యవంతమైన సమాజం లక్ష్యం: గూడెం మహిపాల్ రెడ్డి

- అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న గూడెం మహిపాల్ రెడ్డి, మాద్రి పృథ్వీరాజ్





**పటాన్‌చెరు, జూన్ 21 (ప్రజావాణి):** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన యోగాభ్యాస కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకుడు మాద్రి పృథ్వీరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యోగ అనేది కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదని, శరీరం, మనస్సు, ఆత్మ మధ్య సమతుల్యతను నెలకొల్పే సమగ్ర జీవన విధానమని అన్నారు. నేటి వేగవంతమైన, ఒత్తిడితో కూడిన జీవనశైలిలో యోగ ఆరోగ్యవంతమైన మరియు ఆనందకరమైన జీవితానికి మార్గదర్శిగా నిలుస్తోందని పేర్కొన్నారు.ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించేందుకు ప్రతి సంవత్సరం యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తూ, యోగ సాధనపై అవగాహన కల్పిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సేవలను ఆయన అభినందించారు. యోగను ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధు లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

- బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో యోగా గురువు దాసరి రవిందర్




**జమ్మికుంట జూన్ 21 (ప్రజావాణి)**అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో యోగా గురువు దాసరి రవిందర్ యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు ఈసందర్భంగా కొలకాని రాజు ఆకుల రాజేందర్ శీలం శ్రీనివాస్ మాట్లాడుతూ వేల సంవత్సరాల ముందే యోగులు రుషులు యోగా ద్వారా శారీరక పుష్టి, మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని నిరుపించారు కానీ బ్రిటిష్ విదేశీ పరిపాలనలో దేశ సంస్కృతి సంప్రదాయాలను ధ్వంసం చేశారని నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మనదేశం తో పాటు ప్రపంచ దేశాలు కూడా ఆరోగ్యంగా ఉండాలంటే యోగాను దినచర్యలో భాగంగా పాటించాలని మోడీ ప్రపంచ దేశాల్లో యోగా ప్రాముఖ్యతను తెలిపిన గొప్పవక్తి అని కొనియాడారు ప్రపంచ దేశాలన్నీ ఈ రోజుని యోగా దినోత్సవంగా పాటిస్తున్నాయని తెలిపారు ఈకార్యక్రమంలో రాజేష్ ఠాకుర్ కైలాసకోటి గణేష్ ఆకుల తిరుపతి కొండ్లె నగేష్ రాకేష్ ఠాకూర్ రమా రెడ్డి గంగాభవాని పల్లపు రవి నసీరుద్దీన్ బల్సుకూరి రాజేష్ అప్పాల రవిందర్ యాంసాని సమ్మయ్య, గండికోట సమ్మన్న తదితరులు పాల్గొన్నారు

# గిరిజన లంబాడీలకు రిజర్వేషన్ అమలై 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నిర్వహించనున్న “బంజారా బస్సు యాత్రను విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చిన

- నల్గొండ ఎమ్మెల్సీ మరియు తెలంగాణ ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్ కేతావత్ శంకర్ నాయక్




**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం జూన్ 21** గిరిజన లంబాడీలకు రిజర్వేషన్ అమలై 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నిర్వహించనున్న “బంజారా బస్సు యాత్ర” పోస్టర్‌ను టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ , ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం ఎమ్మెల్సీ మరియు తెలంగాణ ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్ కేతావత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గిరిజనుల హక్కుల పరిరక్షణ, రిజర్వేషన్ల సాధనలో సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు గిరిజన సమాజ అభ్యున్నతి కోసం చేపడుతున్న బంజారా బస్సు యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ నెల 25వ తేదీ నుంచి ప్రారంభమయ్యే యాత్రలో గిరిజన ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, యువత, మహిళలు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం మరియు హక్కుల సాధనకు కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉన్నాయని తెలిపారు.

# ఎన్ హెచ్ ఆర్ సిఎన్జీఓ ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ కు ఫోన్ కాల్ చేసి బెదిరింపులు

- బెదిరింపులకు గురి చేసిన సలేంద్ర రాజు పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్
- ఎన్ హెచ్ ఆర్ సి ఎన్జీఓజిల్లా జనరల్ సెక్రటరీ చెన్నూరి రవి



**జమ్మికుంట జూన్ 21 (ప్రజావాణి)**నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్జీఓ) ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ , వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ను ఫోన్ కాల్ చేసి భయభ్రాంతులకు గురి చేసిన వ్యక్తిని అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఎన్ హెచ్ ఆర్ సి (ఎన్జీఓ) వరంగల్ జిల్లా జనరల్ సెక్రటరీ చెన్నూరి రవి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా చెన్నూరి రవి మాట్లాడుతూ నర్సంపేట పట్టణానికి చెందిన సలేంద్ర రాజు అనే వ్యక్తి ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ కు ఫోన్ చేసి అసభ్య పదజాలంతో దూషించడంతో పాటు బెదిరింపులకు గురి చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. అంతటితో ఆగకుండా నా దగ్గర రౌడీ షీటర్లు ఉన్నారు నిన్ను కిడ్నాప్ చేసి చంపితే నీకు ఎవరు దిక్కు ఎవరురా అని బెదిరించినట్లు తెలిపారు. చంపేస్తా అని బెదిరింపులకు గురి చేసిన సలేంద్ర రాజు వల్ల జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ కు ప్రాణహాని ఉందని ఆందోళన వ్యక్తం చేశారు భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసు ఉన్నతాధికారులు నిందితుడు సలేంద్ర రాజు పై చట్టబద్ధంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఆర్ సి (ఎన్జీఓ) వరంగల్ జిల్లా కౌన్సిల్ మెంబర్ మద్దెల శ్యామ్ కుమార్ నర్సంపేట డివిజన్ జనరల్ సెక్రటరీ కడారి సురేష్, డివిజన్ సెక్రటరీ బర్ల యాకయ్య, నర్సంపేట టౌన్ వైస్ చైర్మన్ నూనె రంజిత్ కుమార్ లు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర జర్నలిస్ట్ ఫెడరేషన్ ఐడీ, హెల్త్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ మైనారిటీ నాయకులు





**మన సమగ్ర ప్రజావాణి జూన్ 21 సంగారెడ్డి జిల్లా ప్రతినిది** అందోల్ నియోజకవర్గంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర జర్నలిస్ట్ ఫెడరేషన్ ఐడీ కార్డులు మరియు హెల్త్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో కాంగ్రెస్ మైనారిటీ సీనియర్ నాయకులు చోటు ఖాన్ మరియు నజీర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సేవలను గుర్తిస్తూ నిర్వాహకులు వారికి శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం చేపడుతున్న కార్యక్రమాలను నాయకులు అభినందించారు. జర్నలిస్టుల ఆరోగ్య భద్రతకు హెల్త్ కార్డులు, గుర్తింపుకు ఐడీ కార్డులు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ ఫెడరేషన్ నాయకులు, సభ్యులు మరియు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## రాజరాంపల్లిలో పిడుగుపాటుకు గేదె మృతి

- రైతుకు సర్పంచ్ భరోసా



**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, ఎండపల్లి జూన్ 21 (ప్రజావాణి):** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజరాంపల్లి గ్రామంలో ఆదివారం రోజున సాయంత్రం 5 గంటల సమయంలో కురిసిన వర్షానికి హనుమాన్ గుడి సమీపంలో పిడుగు పడడంతో, మాచర్ల కుమారస్వామికి చెందిన సుమారు ఆరు సంవత్సరాల గేదె అక్కడికక్కడే మృతి చెందింది. ప్రమాద సమాచారం తెలుసుకున్న ఎండపల్లి మండల పశువైద్య సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని ప్రాథమిక విచారణ జరిపారు. పిడుగుపాటు వల్లే గేదె మరణించినట్లు పసువైద్యాధికారి బూర మనోజ్ కుమార్ నిర్ధారించారు. మృతి చెందిన గేదె మార్కెట్ విలువ సుమారు రూ. 80 వేల వరకు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. కంటికి రెప్పలా కాపాడుకున్న పాడి పశువు అకాల మరణం చెందడంతో బాధిత రైతు కుటుంబం కన్నీరుమున్నీరవుతోంది. విషయం తెలుసుకున్న రాజరాంపల్లి గ్రామ సర్పంచ్ సంఘ రమేష్ యాదవ్ వెంటనే బాధిత రైతు కుమారస్వామిని కలిసి పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకుని వారిని ఓదార్చారు. అనంతరం సర్పంచ్ రమేష్ యాదవ్ ఫోన్ ద్వారా స్థానిక ఎమ్మెల్యే, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఈ విషయాన్ని వివరించారు. కష్టాల్లో ఉన్న రైతును ప్రభుత్వం తరఫున ఆదుకుంటామని, రావలసిన నష్టపరిహారాన్ని త్వరగా అందేలా శాయశక్తులా కృషి చేస్తానని సర్పంచ్ ఈ సందర్భంగా రైతు కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మైలారంలో భక్తిశ్రద్ధలతో ఆలయ వార్షికోత్సవం



**ప్రజావాణి శాయంపేట :** మండలంలోని మైలారం గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ ఉమా మహేశ్వర స్వామి 9 వ వార్షికోత్సవ వేడుకలను ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దేవాలయ ప్రధాన అర్చకులు గూడా వెంకట్రాం నర్సయ్య ఆధ్వర్యంలో దేవాలయ చైర్మన్ రంగు శ్రీనివాస్ సమక్షంలో స్వామి వారికి రుద్రాభిషేకం, రుద్రహోమం, పూర్ణాహుతి నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాత్రి ఉమా మహేశ్వర స్వామి కళ్యాణం కన్నుల పండువగా నిర్వహించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని తనివితీరా మొక్కుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ ఏర్పాట్లు చేశారు. ఈ వేడుకలలో ఆలయ కమిటీ సభ్యులు, సర్పంచ్ నూనె దివ్య తిరుపతి, ఉప సర్పంచ్ మస్కే కుమార్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఉమా మహేశ్వర స్వామి దేవాలయ వార్షికోత్సవ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**ప్రజావాణి శాయంపేట** మండలంలోని మైలారం గ్రామంలో శ్రీ ఉమా మహేశ్వర స్వామి దేవాలయ 9వ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు. ఎమ్మెల్యే కు పూర్ణకుంభ స్వాగతం పలికిన ఆలయ అర్చకులు , ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పురాతన దేవాలయాల అభివృద్ధి పనులకు సంపూర్ణ సహకారం అందిస్తూ,ప్రతి ఒక్కరిలో దైవభక్తి పెంపొందిస్తున్నామని అన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మహాశివుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. నూతన కమిటీకి అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే శ్రీ ఉమా మహేశ్వర స్వామి దేవాలయ నూతన చైర్మన్ గా నియమింపబడ్డ రంగు శ్రీనివాస్ ను అభినందించారు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, దేవాలయ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కు విన్నవించారు నూతన కమిటీ బాధ్యులు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, నాయకులు చల్లా చక్రపాణి , మసికె కుమార్ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు

## తల్లిదండ్రులను వృద్ధాశ్రమాలకు పంపొద్దు -- డా. మద్దిశెట్టి సామేలు



**దమ్మపేట/మన ప్రజావాణి (జూన్ 21):** ఫాదర్స్ డే సందర్భంగా ప్రజలకు డా" మద్దిశెట్టి సామేలు ఒక ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. నేడు చాలామంది సోషల్ మీడియా వేదికలలో తండ్రులకు శు భాకాంక్షలు తెలియజేశారు. సమాజంలో అనేక మంది తల్లిదండ్రులు వృద్ధాశ్రమాల్లో ఒంటరి జీవితాన్ని గడుపుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నప్పటి నుంచి తమ పిల్లలను ప్రేమగా పెంచి, చదివించి, ప్రయోజకులను చేసిన తల్లిదండ్రులను వృద్ధాప్యంలో నిర్లక్ష్యం చేయడం బాధాకరమని పేర్కొన్నారు. జీవిత చరమాంకంలో తమ పిల్లలు, మనవలు-మనవరాళ్లతో కలిసి ఆనందంగా గడపాలని ప్రతి తల్లిదండ్రి కోరుకుంటారని తెలిపారు. ఫాదర్స్ డే సందర్భంగా ప్రతి ఒక్కరూ తమ తల్లిదండ్రులను గౌరవించి, ప్రేమతో చూసుకోవాలని, సాధ్యమైనంత వరకు వారిని వృద్ధాశ్రమాలకు పంపకుండా కుటుంబ సభ్యులతో కలిపి ఉంచాలని డా. మద్దిశెట్టి సామేలు విజ్ఞప్తి చేశారు.

# యూరియా కొరతపై కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం: దుద్దాల అంజిరెడ్డి

**ప్రజావాణి, బీర్కూర్, జూన్ 21:** రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండలాల వారీగా నిర్వహిస్తున్న ప్రెస్‌మీట్లలో భాగంగా బీర్కూర్ మండల కేంద్రంలో ఆదివారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బీర్కూర్ గ్రామ సర్పంచ్ ధర్మతేజ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు దుద్దాల అంజిరెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అవసరమైన యూరియా ఎరువులను సకాలంలో అందించడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ప్రస్తుతం రైతులు యూరియా కోసం పడిగాపులు కాచే పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా, కాంప్లెక్స్ ఎరువులు సమృద్ధిగా అందుబాటులో ఉండేవని పేర్కొన్నారు. అయితే



కాంగ్రెస్ పాలనలో ఎరువుల పంపిణీలో తీవ్ర నిర్లక్ష్యం కనిపిస్తోందని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే, ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు క్యాబినెట్ హోదాలో ఉన్నప్పటికీ నియోజకవర్గ రైతుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యారని విమర్శించారు. రైతులకు ఇబ్బందులు కలిగిస్తున్న యూరియా పంపిణీ యాప్ విధానాన్ని వెంటనే రద్దు చేసి, గతంలో మాదిరిగానే రైతులకు సులభంగా ఎరువులు అందించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు సంక్షేమం విషయంలో ప్రభుత్వం తక్షణమే స్పందించి యూరియా కొరతను నివారించాలని, లేకుంటే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు అనిల్, బోడ రామచందర్, వసంతరావు, రాములు, సంతోష్, ఖాజా ఖాన్, ఎల్లప్ప, రైతు ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై బూత్ లెవెల్ ఏజెంట్లతో మంత్రి దామోదర్ రాజనర్సింహ అవగాహన సమావేశం

**మన సమగ్ర ప్రజావాణి జూన్ 21 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** ఆందోల్ నియోజకవర్గంలో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంపై ఆందోల్, వట్పల్లి, పుల్కల్, చౌటకూరు మండలాలకు చెందిన బూత్ లెవెల్ ఏజెంట్స్ లతో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డిలోని తన నివాసంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్క పౌరుడు ఓటరుగా నమోదు అయ్యేలా బూత్ లెవెల్ ఏజెంట్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఓటర్ల జాబితాలో ఉన్న తప్పులను గుర్తించి సవరణలు చేపట్టేందుకు కృషి చేయాలని, అర్హులైన ఓటరు ఓటర్ల జాబితా నుండి తొలగింపు లేకుండా చూడాలన్నారు. ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు మూలస్తంభమన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహ. ప్రతి ఓటరు తమ ఓటు హక్కుపై అవగాహన పెంపొందించే దిశగా బూత్ లెవెల్ ఏజెంట్లు కృషి చేయాలన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియపై ప్రతి ఏజెంట్ పూర్తి అవగాహన కలిగి ఉండాలని, దాని ముఖ్య ఉద్దేశాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ఓటర్ల జాబితా పారదర్శకంగా, ఖచ్చితంగా ఉండేందుకు ఎన్నికల సంఘం చేపడుతున్న ఇంటెన్సివ్ రివిజన్ పై బూత్ లెవెల్ ఏజెంట్లతో మంత్రి దామోదర్ రాజనర్సింహ అవగాహన సమావేశం ఆందోల్ నియోజకవర్గంలో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంపై ఆందోల్, వట్పల్లి, పుల్కల్, చౌటకూరు





మండలాలకు చెందిన బూత్ లెవెల్ ఏజెంట్స్ లతో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డిలోని తన నివాసంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్క పౌరుడు ఓటరుగా నమోదు అయ్యేలా బూత్ లెవెల్ ఏజెంట్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఓటర్ల జాబితాలో ఉన్న తప్పులను గుర్తించి సవరణలు చేపట్టేందుకు కృషి చేయాలని, అర్హులైన ఓటరు ఓటర్ల జాబితా నుండి తొలగింపు లేకుండా చూడాలన్నారు. ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు మూలస్తంభమన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహ. ప్రతి ఓటరు తమ ఓటు హక్కుపై అవగాహన పెంపొందించే దిశగా బూత్ లెవెల్ ఏజెంట్లు కృషి చేయాలన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియపై ప్రతి ఏజెంట్ పూర్తి అవగాహన కలిగి ఉండాలని, దాని ముఖ్య ఉద్దేశాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ఓటర్ల జాబితా పారదర్శకంగా, ఖచ్చితంగా ఉండేందుకు ఎన్నికల సంఘం చేపడుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో బూత్ లెవెల్ ఏజెంట్ల పాత్ర ఎంతో కీలకమన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహ. ఈ సమావేశంలో ఆందోల్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, బూత్ లెవెల్ ఏజెంట్లు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో బూత్ లెవెల్ ఏజెంట్ల పాత్ర ఎంతో కీలకమన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహ. ఈ సమావేశంలో ఆందోల్ నియోజక వర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతి నిధులు, బూత్ లెవెల్ ఏజెంట్లు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొందుర్గు లో మండల కేంద్రంలో ప్రొఫెసర్ జయ శంకర్ సార్ గణ నివాళి ..

- తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ 15 వ వర్ధంతిని నిర్వహించిన బిఆర్ఎస్ శ్రేణులు..
- అవిశ్రాంత పోరాట యోధులు ప్రొఫెసర్ జయశంకర్ సార్ గారు
- మాజీ వైస్ ఎంపీపి రాజేష్ పటేల్ మాజీ మండల అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి..
- మాజీ జెపిటిసి తనయుడు ఎదిర రామకృష్ణ మరియు ప్రజా ప్రతినిధులు...





**షాద్ నగర్ ప్రజావాణి జూన్ 21:** నియోజకవర్గంలోని కొందుర్గు మండల కేంద్రం లోని జీ యం పటేల్ మినీ ఫ0న్షన్ హాల్లో నిర్వహించిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త, ఉద్యమ ప్రదాత ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జీవితం ఆరంభం నుండి చివరి శ్వాస వరకు తెలంగాణ ఉద్యమానికే అంకితమైంది. ఆయన ఉద్యమ ప్రస్థానం 1952 నాటి ముల్కీ ఉద్యమం నుండి మొదలై, 2014లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు వరకు ఒక అవిశ్రాంత పోరాటంగా కొనసాగింది. తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమ కారులు సిద్ధాంతకర్త, తెలంగాణ జాతిపిత, తెలంగాణ ఉద్యమానికి తన జీవితాన్ని త్యాగం చేసిన ఆచార్య జయశంకర్ సార్ 15 వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన కొందుర్గ్ మండల భారత రాష్ట్ర సమితి నాయకులు.. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, మాజి జెడ్పీటీసీ కుమారుడు ఎదిర రామ కృష్ణ, మాజి వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, మాజి ఎంపీపీ పోతు రాజు జంగయ్య, రెడ్డి నర్సింలు, జగదీశ్వర్ గౌడ్, కుమారుడు పోతు రాజు గోపాల్, రామగల్ల సుందర్, ఆకుల మా మానయ్య, కారు రకొండ యాదగిరి, జి విజయకుమార్, కరాటే శంకర్, గ్రామ సర్పంచ్ చౌడా పురం ప్రభాకర్, ఉప సర్పంచ్ చంద్రశేఖర్, అబ్దుల్ కలాం, నాగం కృష్ణ, గూడెం భీమయ్య, బేగరి ప్రవీణ్, జంగం గోపాల్, వాసూరి, అన్నారం రవీందర్‌గౌడ్, నల్లమోని శంకర్, నందులాల్, గుడిసె సచిన్, కే ప్రేమ్ కుమార్, కాశ మల్లేష్, డబ్బు శీను, కుమ్మరి బాలరాజ్ గట్ల రాజు, ఏం రాజు, తదితరులు పాల్గొన్నారు....

# డ్రైవర్ల నిర్లక్ష్యంతో పెరుగుతున్న ప్రమాదాలు

**ప్రజావాణి పరకాల** ఆర్టీసీ డిపో పరిధిలో బస్సు డ్రైవర్ల నిర్లక్ష్యం నిత్యకృత్యంగా మారింది. అతివేగంతో వాహనాలను నడుపుతూ, ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతాల్లో కూడా అదుపులేని వేగంతో దూసుకెళ్తున్న బస్సుల వల్ల పాదచారులు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.

వరుస ప్రమాదాలు.. విషాదంగా మారుతున్న ప్రయాణం

గడిచిన కొద్ది రోజులుగా పరకాల పరిసర ప్రాంతాల్లో ఆర్టీసీ బస్సుల కారణంగా వరుస ప్రమాదాలు చోటుచేసుకోవడం స్థానికులను ఆందోళనకు గురిచేస్తోంది. శుక్రవారం పరకాల బస్టాండ్‌లో జరిగిన ప్రమాదంలో పెద్దకోడెపాక గ్రామానికి చెందిన కోగిల బాల సమ్మయ్య తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్నారు. ఈ ఘటన మరవకముందే, ఆదివారం నాగారం గ్రామ పరిధిలో మరో ఘోర ప్రమాదం జరిగింది. కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండలం బుజూనూరుకు చెందిన సరిగొమ్ముల హైమ, తన భర్త రవిందర్‌తో కలిసి ద్విచక్ర వాహనంపై పరకాలకు వస్తుండగా, వెనుక నుంచి అతివేగంగా వచ్చిన ఆర్టీసీ బస్సు వారిని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో హైమ పరిస్థితి విషమంగా ఉండగా, రవిందర్ స్వల్ప గాయాలతో బయటపడ్డారు.

పట్టించుకోని డ్రైవర్లు. ప్రాణాలు గతంలోనూ ఇలాంటి ఘోరాలే చోటుచేసుకున్నాయి. వరంగల్-2 డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు హనుమకొండ నుండి భూపాలపల్లి వెళ్తూ, పరకాల బస్టాండ్‌లోకి మలుపు తీసుకునే క్రమంలో రాధమ్మ అనే వృద్ధురాలిని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆమె అక్కడికక్కడే మరణించారు. ఇలా వెలుగులోకి వచ్చినవి కొన్ని మాత్రమేనని, లెక్కకు మించిన ప్రమాదాలు బయటకు రావడం లేదని స్థానికులు వాపోతున్నారు. ప్రధాన రహదారులు, మలుపులు, జనసంచారం ఎక్కువగా ఉండే చోట్ల డ్రైవర్లు కనీస జాగ్రత్తలు పాటించడం లేదని ప్రజలు మండిపడుతున్నారు.

కఠిన చర్యలు చేపట్టాలి: డిమాండ్ చేస్తున్న ప్రయాణికులు

రద్దీ సమయంలో కూడా వేగాన్ని నియంత్రించని డ్రైవర్ల తీరుపై ప్రయాణికులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఆర్టీసీ ఉన్నతాధికారులు ఇప్పటికైనా మేల్కొని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న డ్రైవర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ప్రమాదాలను నివారించేందుకు బస్టాండ్ పరిసరాల్లో, జనసమ్మర్థం ఉండే ప్రాంతాల్లో వేగ పరిమితులు విధించాలని, డ్రైవర్లకు నిరంతరం అవగాహన సదస్సులు నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు.

# యోగతో ఆరోగ్యం.... ఆరోగ్యంతో ఆనందం

- యోగా ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి
- ...ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్




**షాద్ నగర్ ప్రజావాణి జూన్ 21:** 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని షాద్‌నగర్ పట్టణం మల్లికార్జున కాలనీలోని పతంజలి యోగా సెంటర్‌లో పానుగంటి శశిధర్ ఆధ్వర్యంలో ఘనంగా యోగా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, రోగాలు వచ్చిన తర్వాత యోగా చేయడం కంటే ఆరోగ్యంగా ఉన్నప్పటి నుంచే యోగా సాధనను అలవాటు చేసుకోవడం ఎంతో మంచిదని అన్నారు. ప్రతిరోజూ కనీసం అరగంటపాటు యోగా చేస్తే శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని పేర్కొన్నారు. మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవాలని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబానికి, సమాజానికి ఉపయోగపడగలమని చెప్పారు. అలాగే ఈర్ష్య, ద్వేషాలను విడిచిపెట్టి ప్రశాంతమైన జీవనం గడపాలని, యోగా ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. "మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది" అని ఆయన అన్నారు. కార్యక్రమంలో పట్టణంలోని యోగా గురువులను ఎమ్మెల్యే చేతుల మీదుగా శాలువాలతో ఘనంగా సత్కరించారు. యోగా సాధన ద్వారా అనేక రోగాల నుంచి ఉపశమనం పొందిన వారు తమ అనుభవాలను పంచుకుని యోగా విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్, బీజేపీ నాయకులు శ్రీవర్ధన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం, బండారు రమేష్, కౌన్సిలర్లు పెంటయ్య, కొప్పునూరు ప్రవీణ్, జమాల్పూర్ సంతోషి చందూలాల్, యోగా గురువులు వరలక్ష్మి, లింగమయ్య, రామచంద్రయ్య, వెంకటయ్య , కుమారస్వామి, రామయ్య, గవ్వయ్య, రమేష్, విజయ్, యోగా సాధకులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, పెద్ద సంఖ్యలో పట్టణ ప్రజలు పాల్గొన్నారు....

# భద్రాచలం లయన్స్ క్లబ్ చైర్మెన్ గా బానోతు మంగిలాల్ నాయక్ ఎన్నిక



**భద్రాచలం మన ప్రజావాణి (జూన్ 21):** భద్రాచలంలో జరిగిన లయన్స్ క్లబ్ మీటింగ్ లో భద్రాచలం లయన్స్ క్లబ్ చైర్మెన్ గా పిచుకలపాడు మాజీ సర్పంచ్ బానోతుమంగి లాల్ నాయక్ భద్రాచలం లయన్స్ క్లబ్ చైర్మెన్ గా ఎన్నికయ్యారు. చైర్మెన్ గా ఎన్నికైన శుభ సందర్భంగా బానోతుమంగి లాల్ నాయక్ కు ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి. హాథీరామ్ నాయక్, ఫారెస్ట్ ఎఫ్డిఓ ద్యాలయ గోవింద్ నాయక్, శోభన్, రవికుమార్, రాంబాబు, వీరన్న, నాగేంద్ర, పార్వతి, పద్మా, నికిల్ పవార్, లిఖినేష్, ఉపాధ్యాయులు, బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# షాద్‌నగర్ తెలంగాణ ఉద్యమ చరిత్రలో అపూర్వ ఘట్టం

- తెలంగాణ అమరుల స్థూప నిర్మాణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- వచ్చే ఆదివారం తెలంగాణ అమరవీరుల స్తూప ఆవిష్కరణ



**షాద్ నగర్ ప్రజావాణి జూన్ 21:** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్మాణంలో ఉన్న తెలంగాణ అమరుల స్థూప పనులను స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఆదివారం పరిశీలించారు. షాద్‌నగర్ తాలూకా జేఏసీ ఆధ్వర్యంలో, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో నిర్మిస్తున్న ఈ స్థూప నిర్మాణ పనులను తెలంగాణ ఉద్యమకారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిపై ఎమ్మెల్యే సంతృప్తి వ్యక్తం చేస్తూ, మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు చేపట్టాల్సిన అదనపు ఏర్పాట్లపై నిర్వాహకులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరుల త్యాగాలకు గుర్తుగా నిర్మిస్తున్న ఈ స్థూపం తెలంగాణ ఉద్యమ స్ఫూర్తికి, ఉద్యమకారుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. నియోజకవర్గ చరిత్రలో ఈ స్మారకం చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. వచ్చే ఆదివారం తెలంగాణ అమరుల స్థూపాన్ని ప్రారంభించనున్నట్లు జేఏసీ నాయకులు మూల జనార్ధన్, తిప్పిశెట్టి కరుణాకర్ ఎమ్మెల్యేకు వివరించారు. అనంతరం తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు వెంకటరామిరెడ్డితో ఎమ్మెల్యే చర్చించారు. స్థూప నిర్మాణానికి సహకరిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు వెంకటరామిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..

# విలేకరి ఫోన్‌కు స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు -- 14వ వార్డులో సమస్యలు, కౌన్సిలర్ ఎక్కడ అంటూ ప్రజల ఆవేదన





**మన సమగ్ర ప్రజావాణి జూన్ 21 (జోగిపేట్ ) సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** జోగిపేట మున్సిపాలిటీ 14వ వార్డులో విద్యుత్ స్తంభాలకు వేలాడుతున్న వైర్లు, ఇతర మౌలిక వసతుల సమస్యలతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలుమార్లు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కాకపోవడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని ఓ విలేకరి విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా, డివిజనల్ ఇంజనీర్ శ్రీనివాస్ వెంటనే స్పందించి సిబ్బందిని సంఘటనా స్థలానికి పంపించారు. లైన్మెన్ మల్లికార్జున్ తన బృందంతో కలిసి ప్రమాదకరంగా వేలాడుతున్న వైర్లను సరిచేసి సమస్యను పరిష్కరించారు. అయితే వార్డులో నెలకొన్న ఇతర సమస్యలపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. "వార్డుకు కౌన్సిలర్ ఉన్నాడా లేదా అన్న అయోమయంలో ఉన్నాం. ప్రజా సమస్యలను పట్టించుకునే వారు కనిపించడం లేదు" అంటూ స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. విలేకరి ఫోన్‌కు స్పందించి వెంటనే చర్యలు తీసుకున్న విద్యుత్ శాఖ అధికారులను ప్రజలు అభినందిస్తూనే, వార్డు ప్రజాప్రతినిధులు కూడా ప్రజల సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరుతున్నారు.

# "లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్" నియోజకవర్గానికి నీళ్లు ఇచ్చినప్పుడే జయశంకర్‌కు నిజమైన నివాళి

- తెలంగాణ జాతిపితలు ప్రొఫెసర్ జయశంకర్, కొండా లక్ష్మణ్ బాపూజీ
- భూసేకరణకు రాజకీయాలకు అ తీతంగా సహకరించాలి
- షాద్‌నగర్‌లో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి వేడుకలు






**షాద్ నగర్ ప్రజావాణి జూన్ 21:** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో తెలంగాణ సృష్టికర్త, జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి వేడుకలు తాలూకా జేఏసీ అధ్యక్షుడు మూల జనార్ధన్, మార్కెట్ డైరెక్టర్ టి. కరుణాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని ప్రజా సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు, జర్నలిస్టులు, రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్‌తో పాటు పలువురు కౌన్సిలర్లు, తెలంగాణ ఉద్యమకారులు కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ తదితరులు ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, ప్రొఫెసర్ జయశంకర్ కలలుగన్న నీళ్లు, నిధులు, నియామకాల లక్ష్యాలను సాధించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. షాద్‌నగర్ నియోజకవర్గానికి కేపీ లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ రూపంలో సాగు, తాగునీరు అందబోతోందని తెలిపారు. త్వరలోనే భూసేకరణ కార్యక్రమం ప్రారంభమవుతుందని, సుమారు 300 ఎకరాల వరకు షాద్‌నగర్ నియోజకవర్గంలో భూములు సేకరించనున్నట్లు చెప్పారు. పరిగి నియోజకవర్గంలో మరింత విస్తృతంగా భూసేకరణ జరుగుతుందని వెల్లడించారు.

ఈ ప్రాజెక్టు ప్రాంత అభివృద్ధి, వ్యవసాయ మనుగడకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొంటూ రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు, రైతులు భూసేకరణకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ కలలుగన్న తెలంగాణ ఆశయాలను విస్మరించిందని, ఉద్యమకారులను నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. ఉద్యమకారులు, జర్నలిస్టులను వేధింపులకు గురిచేసిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు చెక్ పెట్టారని, భవిష్యత్తులో కూడా అదే పరిస్థితి కొనసాగుతుందని అన్నారు. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ విషయంలో కొందరు రాజకీయ స్వార్థంతో ఒకప్పుడు ఒకలా, ఇప్పుడు మరోలా మాట్లాడుతున్నారని విమర్శించారు. ప్రాజెక్టు వస్తే ఒక విధంగా, రాకపోతే మరో విధంగా మాట్లాడుతున్న "90 గాళ్లు" ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. మరి కొందరు అచ్చోసిన ఆంబోతుల్లా రోడ్లపై తిరుగుతూ సభలు, సమావేశాలు నిర్వహిస్తూ అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణకు నిజమైన జాతిపితలు ప్రొఫెసర్ జయశంకర్, కొండా లక్ష్మణ్ బాపూజీ అని స్పష్టం చేశారు. రాజకీయ స్వార్థపరులు, మూర్ఖులు ఎన్నటికీ జాతిపితలు కాలేరని వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమానికి సిద్ధాంతకర్తగా జయశంకర్ సార్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సీనియర్ జర్నలిస్టులు కెపి, నరసింహారెడ్డి, షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు పి. వెంకట్‌రాంరెడ్డి, పట్టణ సీనియర్ నాయకుడు చెంది తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్, కౌన్సిలర్లు దిలీప్ కుమార్, కొప్పునూర్ ప్రవీణ్, ముభారక్, జమాల్‌పూర్ చందూలాల్, కాంగ్రెస్ నాయకులు మంగులాల్ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ త్రిప్పిశెట్టి కరుణాకర్, పంచాయతీరాజ్ చాంబర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాధేపల్లి సిద్ధార్థ, కాంగ్రెస్ యువనేత జాంగారి రవి, జేఏసీ నాయకులు ఎం. జనార్ధన్, తెలంగాణ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. వెంకట్‌రెడ్డి, నక్క బాలరాజు యాదవ్, నర్సింహులు, గొర్ల రాము, మంగలి బాలరాజు, క్రాంతికుమార్, శేఖర్‌రెడ్డి, కశన్న, తెలంగాణ విద్యావంతుల వేదిక నాయకుడు టీజీ శ్రీనివాస్, తెలంగాణ ఉద్యమకారుల వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు మేకల వెంకటేష్, బీరప్ప, అదెట్ల రాజు, కుడుముల మల్లేష్, డాక్టర్ విటలయ్య, దొడ్డి రవీందర్, శేఖర్ గౌడ్, సలీం, సింగపాగ శివకుమార్, సునీల్‌రెడ్డి, యువసత్త అధ్యక్షుడు లక్ష్మణ్‌కుమార్, షాద్‌నగర్ టీఎన్‌జీఓ అధ్యక్షుడు జక్కుల శ్రీనివాస్ యాదవ్, టీఎంఆర్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపాగ జంగయ్య, యువనాయకుడు గుట్ట రాజు, ఉద్యోగ సంఘాల నాయకులు రామారావు, సత్యనారాయణ గౌడ్, సురేష్‌కుమార్, బిజిలి సత్యం, కత్తి చంద్రశేఖర్ అప్పా, రోమియో రమేష్, నందిగామ శేఖర్, గంగనమోని సత్తయ్య, వీర్లపల్లి అన్వర్, సాజిద్, నర్సప్పగూడ కృష్ణ, ఉద్యోగ సంఘాల నాయకులు, కాంగ్రెస్ నాయకులు, జేఏసీ నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు..

# భూమి పంచాయితీలో తండ్రీకొడుకులపై దాడి: కేసు నమోదు

**చెన్నారావుపేట జూన్ 21 ప్రజావాణి** భూమి పట్టా మార్పిడి విషయంలో జరిగిన గొడవలో తండ్రీకొడుకులపై దాడి చేసిన వ్యక్తులపై పోలీసులు కేసు నమోదు చేశారు. హెడ్ కానిస్టేబుల్ ఇస్తారి తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలోని అమీనాబాద్ గ్రామ శివారులో బానోతు రాంచేందు 2021లో కొనుగోలు చేసిన 38 గుంటల భూమిని, అమ్మిన వ్యక్తి బానోతు రాములు చనిపోవడంతో అతని కుమారుడు బానోత్ హరి పట్టా చేసుకున్నాడు. దీనిపై ఆదివారం పెద్దమనుషుల సమక్షంలో మాట్లాడేందుకు రాగా, బానోతు హరి,శంకర్ అనే వ్యక్తులు రాంచేందుపై టూవీలర్ తాళంచెవితో దాడి చేసి ఎడమ దవడపై తీవ్రంగా గాయపరిచినట్లు బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నాడు. గొడవ ఆపడానికి వచ్చిన రాంచేందు కుమారుడిని కిందపడేసి ముక్కుపై పిడికిలితో గుద్దడంతో రక్తం కారిందనీ బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బానోతు హరి, శంకర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ ఇస్తారీ పేర్కొన్నారు.

# అనారోగ్యంతో చికిత్స పొందుతున్న జర్నలిస్ట్ ను పరామర్శించిన మంత్రి దామోదర్ రాజ నర్సింహ





**ప్రజావాణి, అందోలు ప్రతినిధి:** అందోలు నియోజకవర్గ పరిధిలోని అల్లాదుర్గం మండల వార్త దినపత్రిక సీనియర్ జర్నలిస్ట్,తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం(ఐజేయూ) మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు కే. భూమయ్య గత కొద్ది రోజుల క్రితం బ్రెయిన్ స్ట్రోక్ కు గురై హైద్రాబాద్ లోని బోయిన్ పల్లిలో హెకా రిహబ్ హాస్పిటల్ లో చేరారు. ఈ సమాచారం తెలుసుకున్న రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ ఆదివారం ఆసుపత్రికి చేరుకొని భూమయ్యను పరామర్శించి ఆయనకు మనోధైర్యాన్ని కల్పించారు. మెరుగైన చికిత్స అందించాలని అక్కడికి వైద్యులకు సూచించారు. ప్రతిరోజు ఇతని ఆరోగ్య పరిస్థితిపై తనకు నివేదిక ఇవ్వాలన్నారు. ధైర్యం కోల్పోవద్దని అన్ని విధాలుగా తాను అండగా ఉంటానని భూమయ్య కుటుంబానికి మంత్రి భరోసా ఇచ్చారు. మంత్రితో పాటు మెదక్ జిల్లా టీయూడబ్ల్యూజె అధ్యక్షులు శంకర్ దయాళ్ చారి, ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్ తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

# ప్రజా ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ఉద్యమిస్తాం..

- సంగారెడ్డి జిల్లా టీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాలయ్య.
- జోగిపేటలో టీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ







**ప్రజావాణి, అందోలు ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలపై టీఆర్ఎస్ పార్టీ ఉద్యమంలో ముందుంటుందని జిల్లా టీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బాలయ్య అన్నారు. అందోలు నియోజకవర్గ కేంద్రమైన జోగిపేట పట్టణంలో ఆచార్య జయశంకర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక హనుమాన్ చౌరస్తాలో ఇటీవల మాజీ ఎమ్మెల్సీ కవిత స్థాపించిన టీఆర్ఎస్ పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాలయ్య మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ చూపిన బాటలోనే కొత్త టీఆర్ఎస్ పార్టీ నడుస్తుందన్నారు. ఆచార్య జయశంకర్ తెలంగాణ ఉద్యమానికి సిద్ధాంతకర్త అని కొనియాడారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను ఆయన తన రచనల ద్వారా ప్రపంచానికి చాటిచెప్పారన్నారు. టీఆర్ఎస్ అధినేత కవిత పార్టీ జయశంకర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తుందని చెప్పారు. విద్య, వైద్య, వ్యవసాయ రంగాల్లో కొత్త సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. రాబోవు రోజుల్లో రాష్ట్రంలో టీఆర్ఎస్ పార్టీ ప్రత్యామ్నాయ శక్తిగా ఎదగడం ఖాయమన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలపై ఎప్పటికప్పుడు ఆందోళనలు చేపట్టి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. అందోలు నియోజకవర్గ సమస్యలపై పోరాటం చేస్తామన్నారు. తాము అధికారంలోకి వస్తే ఉచిత విద్య, వైద్యం అందిస్తామని, మంచినీరు, రోడ్లు, వైద్య సౌకర్యాల మెరుగుదలకు కృషి చేస్తామన్నారు. అలాగే విద్యార్థి, యువజన విభాగాలను బలోపేతం చేస్తామని చెప్పారు. పార్టీ కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి జయశంకర్ ఆశయాలు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకుడు ఎండీ ఖలీల్‌తో పాటు అందోలు, టేక్మాల్ మండలాలకు చెందిన కార్యకర్తలు పాల్గొన్నారు.

# వికారాబాద్‌లో ప్రశాంతంగా ముగిసిన నీట్ పరీక్ష 89.55 శాతం హాజరు



**ప్రజా వాణి,?వికారాబాద్ జిల్లా,జూన్ 21:** జిల్లాలో ఆదివారం నిర్వహించిన నీట్ పరీక్షలు ప్రశాంతంగా,పారదర్శకంగా ముగిశాయి. జిల్లా అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్,ఎల్ బి డి.ఎస్.పి.అంజయ్య,సిటీ కో-ఆర్డినేటర్ సాయి లతతో కలిసి ఐదు పరీక్షా కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేసి,కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.?ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.అభ్యర్థులకు ఇబ్బంది కలగకుండా తాగునీరు,విద్యుత్,సీసీ కెమెరాలు,సీటింగ్ ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షించినట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 1,215 మంది అభ్యర్థులకు గాను1,088 మంది హాజరుకాగా,127 మంది గైర్హాజరయ్యారు. మొత్తంగా 89.55 శాతం హాజరు నమోదైంది. ఈ తనిఖీల్లో తహశీల్దార్లు విజయ్ కుమార్,లక్ష్మి నారాయణ,మున్నీర్, మనోహర్ చక్రవర్తి,ఆనంద్ రావు,నెమతి అలీతో పాటు విద్యా,పోలీస్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 2018-19లో 5.32 కోట్ల ప్రయాణికులు ప్రస్తుతం 1.29 కోట్లకు పరిమితం

**హైదరాబాద్:**ఒకప్పుడు హైదరాబాద్ మహా నగరంలో ప్రజా రవాణా అంటే మొదట గుర్తుకువచ్చేది ఎంఎంటీఎస్? రైళ్లు. అవి లోకల్?గా నడుస్తూ ప్రజలకు అద్భుతమైన సేవలను అందించేవి. ఇతర ప్రాంతాల నుంచి హైదరాబాద్?కు వచ్చిన వారికి ఇవి లోకల్?గా వెళ్లేందుకు ఎంతో సహాయపడేవి. ఒక్క మాటలో చెప్పాలంటే ఇవి ప్రజా రవాణాలో కీలక పాత్ర పోషిస్తూ వెన్నెముకగా నిలిచేవి. కానీ ఇప్పుడు వాటి ఆదరణ ఊహించనంత స్థాయిలో తగ్గింది. ఇలా ఎందుకు జరిగింది? దానికి గల కారణాలు ఏంటి? పునర్? వైభవానికి తీసుకోవాల్సిన చర్యలు ఏంటనే విషయాల్ని ఇప్పుడు తెలుసుకుందాం.2018-19లో 5.32 కోట్ల ప్రయాణికులు : ఈ లోకల్ రైళ్లు ఏటికేడాది రవాణా మార్గానికి దూరమవుతున్నాయి. 2018-19 మధ్యలో ఈ రైళ్లలో 5.32 కోట్ల మంది ప్రయాణించేవారు. ఆ సంఖ్య 2024-25కి 1.29 కోట్లకు పరిమితమైంది. ఈ ఆరేళ్లలో తేడాను గమనిస్తే దాదాపు 76 శాతం ప్రయాణికులకు ఎంఎంటీఎస్ దూరమయ్యింది.ప్రధాన కారణాలు ఇవి : ఏ ప్రయాణికుడైనా సమయం చూసుకుని స్టేషన్?కు వస్తాడు. అనుకున్న టైంకి రైలు వస్తే



అతని గమ్యానికి కూడా అనుకున్న సమయానికి చేరుకుంటాడు. కానీ రైలు సమయానికి రాకుండా ఆలస్యమైతే ప్రస్తుతం ఎంఎంటీఎస్ రైల్వే సేవల్లో కూడా సమయపాలన లోపలే ప్రధాన కారణమని తెలుస్తోంది. ఈ రైళ్లకు సంబంధించి టైం టేబుల్ ఉంది. అయినా రైలు స్టేషన్‌కు ఎప్పుడు వస్తుందని చెప్పలేని పరిస్థితి ఏర్పడింది. అలాగే ఈ రైల్వే స్టేషన్ల నుంచి సిటీ బస్సులు నడవవు. దాంతో స్టేషన్ దిగిన వెంటనే ప్రయాణికులకు సరైన బస్సు సౌకర్యం లేనందున ఈ రైళ్లపై ప్రయాణికులు ఆసక్తి చూపటం లేదు.సరైన ట్రాక్?లు లేకపోవటం : ఎంఎంటీఎస్ రైళ్లకు ప్రత్యేక ట్రాక్‌లు లేకపో వటం మరొక కారణం. మెయిల్, సూపర్‌ఫాస్ట్, ఎక్స్‌ప్రెస్ సరకు రవాణా రైళ్లకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చి ఆ ట్రాక్?లపై వాటినే పంపిస్తున్నారు. దీంతో ఎంఎంటీఎస్ రైళ్లు తరచూ స్టేషన్లలోనే నిలిచిపోతున్నాయి. కొన్నిసార్లు 15-20 నిమిషాల పాటు సిగ్నల్? కోసం వేచి చూడాల్సి వస్తోందని ప్రయాణికులు చెబుతున్నారు. దీనివల్ల వారు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.భద్రత భయం, సౌకర్యాల కొరత : కొన్ని రైళ్లలో పోకిరీల సంచారం అధికంగా ఉంటుంది. దీనివల్ల మహిళా ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయంలో తగిన భద్రతా సిబ్బంది లేకపోవటం ఆందోళనకు గురి చేస్తోంది. మరోవైపు ఎంఎంటీఎస్?కు పోటీగా సిటీలో మెట్రో సేవలు ప్రారంభమయ్యాయి. మెట్రో రైళ్లలో ఆధునిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. ఇవి కూడా ఎంఎంటీఎస్? రైళ్లపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. ఇక కొవిడ్? సమయంలో వీటి సేవలను నిలిపివేయటంతో ప్రజలు ఇతర రవాణా మార్గాలను ఎంచుకున్నారు. ఎంఎంటీఎస్ రైళ్లలో ఉచిత ప్రయాణానికి అనుమతిస్తే టికెట్ల ద్వారా ప్రస్తుతం వస్తున్న ఆదాయాన్ని తాము చెల్లిస్తామంటూ రాష్ట్ర ప్రభుత్వం గత నెలలో లేఖ రాయగా, రైల్వే బోర్డు బదులిచ్చింది. ఎంఎంటీఎస్? రైళ్ల నిర్వహణ ఖర్చుతో పోలిస్తే వస్తున్న ఆదాయం చాలా తక్కువని, అలాంటి ఉచిత సేవలు అందించలేమని పేర్కొంది.పునర్ వైభవానికి చేయాల్సినవి ఇవే :ఎంఎంటీఎస్ రైళ్లకు ప్రత్యేక ట్రాక్‌లు ఏర్పాటు చేయాలి. రైళ్ల సంఖ్య, ఫ్రీక్వెన్సీ పెంచాలి. సమయపాలన పాటించాలి.ఏసీ కోచ్‌లు ప్రవేశపెట్టాలి. మహిళల భద్రత కోసం ఆర్‌పీఎఫ్, జీఆర్పీని కాపలాగా ఏర్పాటు చేయాలి. రియల్ టైమ్ ట్రైన్ ట్రాకింగ్ వ్యవస్థను తీసుకురావాలి.మెట్రో, టీఎస్ఆర్టీసీతో మెరుగైన అనుసంధానం కల్పించాలి.గతంలో సగటున రోజుకు 121 ఎంఎంటీఎస్ రైళ్లు తిరిగేవి. ప్రస్తుతం ఆ సంఖ్య 80-88 మాత్రమే ఉంది. రైళ్ల సంఖ్యనూ గణనీయంగా పెంచాలి.

# అవగాహనా రాహిత్యంతో ఎస్‌బీఐ భూముల వేలం.



**హైదరాబాద్ :**రేవంత్ రెడ్డి చేసిన తప్పుకు సిగ్గుపడకుండా ఇతరుల మీద నిందలు ఎందుకు వేస్తున్నారని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఫైర్ అయ్యారు. రాయదుర్గం నాలెడ్జ్ సిటీలో తమ 5.09 ఎకరాల భూమిని ప్రభుత్వం విక్రయించడాన్ని హైకోర్టులో ఎస్‌బీఐ సవాల్ చేసిన విషయం తెలిసిందే. ఎస్‌బీఐ వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేసిన రాష్ట్ర ప్రభుత్వం ఎస్‌బీఐ నిబంధనలు ఉల్లంఘించారని ఆరోపిస్తోంది. ఎస్‌బీఐలోని ప్రభుత్వ డిపాజిట్లు, ఖాతాలను ఇతర బ్యాంకులకు మార్చే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్టు ఇప్పటికే వార్తలు కూడా వచ్చాయి.ఈ క్రమంలో నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. ఎస్బీఐ లాంటి దేశంలోని అతి పెద్ద బ్యాంకును బ్లాక్ మెయిల్ చేసే తరహాలో అనుకూల మీడియాలో కథనాలు రాయిస్తుండడం ఈ ప్రభుత్వ పనితనానికి పరాకాష్ట అని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అవగాహనా రాహిత్యంతో ఎస్బీఐ భూములను వేలం వేసిందని..ఈ ప్రభుత్వానికి వేలం వెర్రిగా భూముల అమ్మకం మీద ఉన్న శ్రద్ధ వాటి సాంకేతిక, పర్యావరణ అంశాల మీద లేదన్నారు.అందుకే నాడు కంచె గచ్చిబౌలి, మూసీ స్థలాల ఆక్రమణకు కుట్ర, ఇప్పుడు రాయదుర్గం భూముల వేలంలో సర్కారు అవగాహన రాహిత్యం బయటపడిందన్నారు. రాయదుర్గం భూముల వేలంపై ఎస్బీఐ బ్యాంకు కోర్టును ఆశ్రయించడాన్ని బీఆర్ఎస్ పార్టీకి ఆపాదిస్తూ చేస్తున్న ప్రచారాలను ఖండిస్తున్నానన్నారు.

# యోగా జీవితంలో భాగస్వామ్యం కావాలి.



**సిద్దిపేట, జూన్ 21:** మన జీవితంలో యోగా ఒక భాగస్వామ్యం కావాలని ప్రజలకు మెదక్ లోక్‌సభ సభ్యుడు, ఎంపీ ఎం.రఘునందన్ రావు పిలుపునిచ్చారు. ఆదివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా సిద్దిపేట పట్టణంలోని క్రికెట్ స్టేడియంలో జ్యోతి ప్రజ్వలనం చేసి యోగాను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రఘునందన్ రావు, జిల్లా కలెక్టర్ హైమావతితోపాటు పట్టణ ప్రజలు, వాకర్స్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ.. ప్రజలందరికీ 12వ అంతర్జాతీయ యోగా శుభాకాంక్షలు తెలిపారు. పని ఒత్తిడి ఎంత ఉన్నా ప్రతిరోజు యోగా చేయాలని ప్రజలకు స్పష్టం చేశారు. 75 సంవత్సరాల్లో కూడా ప్రధాని నరేంద్ర మోదీ ఇంత ఆరోగ్యంగా ఉన్నారంటూ అందుకు యోగానే కారణమని ఆయన వివరించారు. భారతదేశంలో అతి ప్రాచీనమైన విద్య యోగా అని సిద్ధిపేట జిల్లా కలెక్టర్ హైమావతి తెలిపారు. స్వచ్ఛమైన ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరి యోగా చేయాలని సూచించారు. ప్రజల జీవన విధానం మారిందని.. అందుకే ప్రతి ఒక్కరు యోగా చేయాలని ప్రజలకు కలెక్టర్ హైమావతి స్పష్టం చేశారు.

# రాహుల్‌ను కలవాలి.. రేవంత్ ద్వారా అపాయింట్‌మెంట్ కోరిన రాంచందర్ రావు

**హైదరాబాద్, జూన్ 21 :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి . బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు (ఆదివారం) బహిరంగ లేఖ రాశారు. ఈ లేఖలో పలు కీలక అంశాలను ప్రస్తావించారు. నెరవేరని కాంగ్రెస్ గ్యారంటీలపై వినతిపత్రం సమర్పించేందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో అపాయింట్‌మెంట్ ఇవ్వాలని కోరారు. ఒకవేళ కాంగ్రెస్ నాయకత్వం స్పందించడంలో, అపాయింట్‌మెంట్ కల్పించడంలో విఫలమైతే, అది కాంగ్రెస్ తెలంగాణకు, ఇక్కడి ప్రజలకు చేసిన తీవ్ర ద్రోహమని పేర్కొన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ వ్యక్తిగతంగా ఇచ్చిన హామీలు, గ్యారంటీల ఆధారంగానే తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌పై నమ్మకం ఉంచారని తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు అవుతునప్పటికీ మహిళలు, రైతులు, విద్యార్థులు, యువత, వృద్ధులు, వ్యవసాయ కార్మికులు, పేద కుటుంబాలకు ఇచ్చిన పలు



కీలక హామీలని ఇంకా ఎందుకు నెరవేర్చలేదని ప్రశ్నించారు.పేద కుటుంబాలకు నిరాశే.. మహిళలు నెలకు రూ.2,500 అందుతుందని ఆశించిన ఆర్థిక సహాయం కోసం ఇంకా ఎదురుచూస్తున్నారని రాంచందర్ రావు చెప్పుకొచ్చారు. అలాగే రైతుభరోసా కింద ఎకరాకు రూ.15,000 వస్తుందని అన్నదాతలు ఇంకా వేచి చూస్తున్నారని పేర్కొన్నారు. కౌలు రైతులు, రైతు కూలీలు, ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎదురుచూస్తున్న పేద కుటుంబాలకు కూడా నిరాశే ఎదురవుతోందని తెలిపారు. విద్యార్థులు, యువత పడుతున్న ఇబ్బందులను ప్రస్తావిస్తూ, విద్యాభరోసా పథకం కింద ఇస్తామన్న రూ.5 లక్షల సహాయం ఇంకా ఎందుకు కార్యరూపం దాల్చలేదని నిలదీశారు. విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. రాహుల్ గాంధీ పదేపదే నిరుద్యోగులకు హామీ ఇచ్చిన నెలకు రూ.4,000 నిరుద్యోగ భృతి కోసం ఇంకా ఎదురుచూస్తున్నారని తెలిపారు.వీలైనంత త్వరగా ఇప్పించాలి..అంతేకాకుండా, వృద్ధులు నెలకు రూ.4,000 పెన్షన్ కోసం ఇంకా వేచి చూస్తున్నారని రాంచందర్ రావు అన్నారు. ఒంటరి మహిళలు, దివ్యాంగులకు ఆర్థిక సహాయాన్ని పెంచుతామని హామీ ఇచ్చినప్పటికీ, అది ఇప్పటికీ అమల్లోకి ఎందుకు రాలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. కాలేజీలకు వెళ్లే అమ్మాయిలు కూడా తమకు ఇస్తామన్న ఉచిత స్కూటర్ల కోసం ఇంకా వేచి చూస్తున్నారని చెప్పారు. నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్, ఉపాధి అవకాశాల కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. ఇచ్చిన గ్యారంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ఘోరంగా విఫలమైందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలతో తెలంగాణ వ్యాప్తంగా ఉన్న వివిధ వర్గాల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి, నిరాశ పెరుగుతోందని చెప్పారు. తెలంగాణ ప్రజల ఆందోళనలను, సమస్యలను నేరుగా రాహుల్ గాంధీ దృష్టికి తీసుకెళ్లేందుకు వీలైనంత త్వరగా తనకు అపాయింట్‌మెంట్ ఇప్పించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు రాంచందర్ రావు.

# ఎస్ఐఆర్ ప్రక్రియకు ముందే.. తెలంగాణలో 5 లక్షల డూప్లికేట్ ఓటర్లు తొలగింపు

**హైదరాబాద్ :**
తెలంగాణ రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ మొదలుకావడానికి ముందే ఓట్ల తొలగింపు ప్రారంభమైనట్లు సమాచారం. రాష్ట్రంలో మొత్తం ఓటర్ల సంఖ్య 3.38 కోట్లు కాగా.. ఇప్పటికే 5 లక్షల నకిలీ ఓటర్లను తొలగించినట్లు సమాచారం. దేశంలోని ఒకరికి ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓట్లు నమోదును అడ్డుకోడానికి ఎన్నికల కమిషన్ రూపొందించిన 'డెమొగ్రఫీ సిమిలర్ ఎంట్రీస్' సాఫ్ట్‌వేర్ గుర్తించి తొలగిస్తుంది. ప్రస్తుతం తెలంగాణలోని డూప్లికేట్ ఓట్లను ఈ సాఫ్ట్‌వేర్ ద్వారా గుర్తించి తొలగించినట్లు భోగట్టా. అదే విధంగా ఈ జాబితాలో రెండు చోట్ల ఓటు వేసిన వారు కూడా ఉన్నట్లు తెలిసింది.రాష్ట్రంలో ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభమైతే దాదాపు 30 లక్షల మంది ఓటర్లపై ప్రభావం చూపనుందని సమాచారం. ప్రస్తుత ఓటర్లను 2002 నాటి జాబితాతో ర్యాండమ్ మ్యాపింగ్ చేయగా




సుమారు 30 లక్షల ఓట్లు వివిధ కారణాలతో తొలగింపునకు గురయయే అవకాశాలు ఉన్నట్లు అధికారులు అంచనాకు వచ్చారని తెలిసింది. ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనే ఈ సంఖ్య 15 లక్షల వరకు ఉంటుందని సమాచారం. అధికారులు చేపట్టిన మ్యాపింగ్‌లో గ్రేటర్ పరిధిలో చాలా మంది స్థానికంగా లేకపోవడం, ఇతర ప్రాంతాల్లోనూ ఓట్లు ఉండడం వంటి అంశాలను గుర్తించారు.ఇప్పటి వరకూ 70 శాతం మ్యాపింగ్ పూర్తయిందని అధికారులు తెలిపారు. మొత్తం 3.38 కోట్ల మంది ఓట్లలో 2.38 కోట్ల మందిని మ్యాపింగ్ చేపట్టారు. వీటిలో 89 లక్షల ఓటర్లలో 11 రకాల లోపాలను అధికారులు గుర్తించారు. ఎన్యూమరేషన్ పేపర్లు పూర్తిచేసిన తర్వాత వాటిని పరిశీలించి నోటీసులు ఇస్తారు. అవసరమైన ధ్రువపత్రాలను సమర్పిస్తే జాబితాలో పేర్లు కొనసాగుతాయి. లేకుంటే వారి ఓట్లను తొలగిస్తారు.ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) సి. సుదర్శన్ రెడ్డి శనివారం నాడు మాట్లాడుతూ.. ఓటర్ల జాబితా ప్రత్యేక విస్తృత సవరణ ( ఎస్ఐఆర్ ) జూన్ 25న ప్రారంభమవుతుందని, ఆ రోజున ఇంటింటికీ వెళ్లి ఓటరు నమోదు చేసే దశలో బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌ఓలు) ఫారాలను పంపిణీ చేస్తారని ప్రకటించారు. ఓటరు నమోదు ఫారాలన్నీ జూలై 25లోగా తప్పనిసరిగా సమర్పించాలని, ఈ గడువును పొడిగించబోమని ఆయన స్పష్టం చేశారు. "అర్హులైన ఏ పౌరుడూ తిరస్కరణకు గురికాకూడదు.. అనర్హులైన ఏ ఓటరు కూడా ఉండకూడదు. ఈ నెల రోజుల నమోదు ప్రక్రియ చాలా కీలకమైంది.. ఎందుకంటే తమ ఫారాలను సరిగ్గా తిరిగి పంపిన వారి పేర్లు మాత్రమే ముసాయిదా ఓటర్ల జాబితాలో ఉంటాయి" అని ఆయన అన్నారు.

# సైబర్ నేరాల బాధితులకు రూ.45.21 కోట్ల రిఫండ్:

**హైదరాబాద్, జూన్ 21:** రాష్ట్రంలో సైబర్ నేరాల బాధితులకు ఇప్పటి వరకు రూ.45.21 కోట్లు రిఫండ్ చేసినట్లు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆదివారం వెల్లడించింది. ఈ ఏడాది జూన్ 20వ తేదీ వరకు ఈ నగదు మొత్తాన్ని రిఫండ్ చేసినట్లు వివరించింది. సైబర్ నేరాల ఫిర్యాదుల ఆధారంగా 6,303 బ్యాంక్ ఖాతాలను ఫ్రీజ్ చేసినట్లు పేర్కొంది. ఫ్రీజ్ చేసిన ఈ మొత్తం విలువ రూ.45.21 కోట్లు అని స్పష్టం చేసింది. టీజీసీఎస్‌బీ ద్వారా 77 కేసుల్లో రూ.6.83 కోట్లు రికవరీ చేసినట్లు తెలిపింది.నగరంలోని మూడు కమిషనరేట్ల పరిధిలో.. హైదరాబాద్‌లో 779 కేసుల్లో రూ.4.04 కోట్లు, సైబరాబాద్‌లో 755 కేసుల్లో రూ.3.22 కోట్లు, రాచకొండలో 167 కేసుల్లో రూ.1.69 కోట్లు రిఫండ్ చేసినట్లు గణాంకాలతో సహా టీజీసీఎస్‌బీ వివరించింది. తెలంగాణ సైబర్ నేర నెట్‌వర్క్ పోర్టల్ ద్వారా మొత్తం 59,953 కేసుల్లో రూ.445.41 కోట్లు ఫ్రీజ్ చేసినట్లు వివరించింది. అపరిచిత లింకులు, ఓటీపీ()లు, పిన్ ()లు, పాస్‌వర్డ్స్ ఎవరితోనూ పంచుకోవద్దని ప్రజలకు టీజీసీఎస్‌బీ స్పష్టం చేసింది. సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్ లేదా నేషనల్ సైబర్ క్రైమ్ పోర్టల్ (లో ఫిర్యాదు చేయాలని బాధితులకు టీజీసీఎస్‌బీ సూచించింది.

# సూర్య బ్రో తగ్గడు - వాన దేవుడు కరుణించడు : ఉక్కపోతతో జనం ఉక్కిరిబిక్కిరి

**హైదరాబాద్, జూన్ 21 :** ఓ వైపు రాష్ట్రంలో రుతుపవనాలు విస్తరిస్తుంటే, మరోవైపు వడగాలుల తీవ్రత ఏమాత్రం తగ్గడం లేదు. పైపెచ్చు రోజురోజుకూ పెరుగుతుండటంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లోని ప్రజలు ఉక్కపోతను ఎదుర్కొంటున్నారు. తెలంగాణలోని 25 జిల్లాల పరిధిలోని 290 మండలాల్లో వడగాలులు వీస్తున్నాయి. వాటిలో 194 మండలాల్లో తీవ్రమైన వేడిగాలులు నమోదయ్యాయి. కుమురం భీం ఆసిఫాబాద్, నిజామాబాద్, పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాల్లోని మూడొంతుల మండలాల్లో దీని ప్రభావం కనిపించింది.పలు మండలాల్లో 43 డిగ్రీల వరకూ ఉష్ణోగ్రత : నిజానికి తెలంగాణలోని అన్ని జిల్లాల్లో ఈ సమయానికి ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల సెల్సియస్? కంటే తక్కువగానే నమోదు కావాలి. అయితే అందుకు భిన్నంగా ఈ సంవత్సరం అంతకంతకూ ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. ముఖ్యంగా ఉత్తర తెలంగాణలోని జిల్లాల్లో ఎక్కువ మండలాల్లో ఈ ఎండ తీవ్రత కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో 23 మండలాల్లో ఉష్ణోగ్రతలు 40.4 డిగ్రీల నుంచి 43.5 డిగ్రీల మధ్య నమోదయ్యాయి.ఉరుములు మెరుపులతో కూడిన జల్లులు : అయితే ఉత్తర, దక్షిణ ద్రోణుల ప్రభావంతో నేడు రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ సూచించింది.

# ముగిసిన కామారెడ్డి కాంగ్రెస్ పంచాయితీ.. షబ్బీర్ అలీ, చంద్రశేఖర్‌రెడ్డి రాజీ

**హైదరాబాద్, జూన్ 21 :** గత కొన్ని రోజులుగా తీవ్ర దుమారం రేపిన కామారెడ్డి కాంగ్రెస్ అంతర్గత వివాదానికి ఎట్టకేలకు తెరపడింది. గాంధీభవన్ వేదికగా (ఆదివారం) జరిగిన కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ సమక్షంలో ఈ వివాదం ముగిసింది. ఈ పంచాయితీలో కీలక నేతలు షబ్బీర్ అలీ, చంద్రశేఖర్‌రెడ్డి పరస్పరం చేతులు కలిపి, కలిసి పనిచేసేందుకు అంగీకరించారు.క్రమశిక్షణ కమిటీ కీలక సూచనలు..కామారెడ్డి నియోజకవర్గంలో పార్టీ ప్రతిష్ఠకు భంగం కలగకుండా ఉండటానికి కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ ఇరువర్గాల నేతలతో సుదీర్ఘంగా చర్చించింది. ఈ సందర్భంగా కమిటీ నేతలకు పలు కీలక సూచనలు చేసింది. వ్యక్తిగత విభేదాలను పక్కనపెట్టి, కాంగ్రెస్



బలోపేతం కోసం, పార్టీ ఉన్నతి కోసం ప్రతి ఒక్కరూ కట్టుబడి పనిచేయాలని స్పష్టం చేసింది. నియోజకవర్గంలో పార్టీలో ఎలాంటి సమస్యలు తలెత్తినా, వాటిని అంతర్గతంగా హైకమాండ్ దృష్టికి తీసుకురావాలే తప్ప, బహిరంగ విమర్శలు చేయకూడదని సూచించింది. పార్టీ నేతలు తమ పరిధిలోని వివాదాల కోసం పోలీసుస్టేషన్ల చుట్టూ తిరగడం సరికాదని, దీనివల్ల పార్టీకి చెడ్డపేరు వస్తుందని కాంగ్రెస్ సీనియర్ నేత మల్లు రవి స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. షబ్బీర్ అలీ గతంలో చేసిన కొన్ని వివాదాస్పద వ్యాఖ్యలపై తదుపరి సమావేశాల్లో సమగ్రంగా చర్చిస్తామని మల్లు రవి పేర్కొన్నారు.గాంధీభవన్‌కు షబ్బీర్ అలీ.. ఆడియో టేపులపై వివరణ..కాగా, ఈ వివాదంలో భాగంగా కాంగ్రెస్ సీనియర్ నేత షబ్బీర్ అలీ హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో క్రమశిక్షణ కమిటీ ఎదుట హాజరై తన వివరణ ఇచ్చారు. ఇటీవల సోషల్ మీడియాలో, రాజకీయ వర్గాల్లో తీవ్ర కలకలం రేపిన ఆడియో టేపుల వ్యవహారంపై ఆయన స్పందించారు. ప్రస్తుతం వైరల్ అవుతున్న వివాదాస్పద ఆడియో టేపులకు, తనకు ఎలాంటి సంబంధం లేదని షబ్బీర్ అలీ కమిటీకి స్పష్టం చేశారు. ఆ వాయిస్ తనది కాదని ఆయన ఖండించారు. తనను రాజకీయంగా ఇబ్బంది పెట్టడానికి, తన ప్రతిష్ఠను దిగజార్చడానికి కొందరు ప్రత్యర్థులు కావాలనే కుట్ర పూరితంగా ఈ ఆడియోను సృష్టించి వైరల్ చేశారని కమిటీ ఎదుట తెలిపారు. షబ్బీర్ చంద్రశేఖర్‌రెడ్డి చేతులు కలపడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహం నెలకొంది.

# చరిత్ర సృష్టించిన రోహిత్.. ద్రవిడ్, గంగూలీ రికార్డులు బ్రేక్



చెన్నై వేదికగా ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన ఆఖరి వన్డేలో భారత కెప్టెన్ రోహిత్ శర్మ సరికొత్త చరిత్ర లిఖించాడు. అద్భుత అర్ధశతకంతో చెలరేగిన హిట్ మ్యాన్.. టీమిండియా దిగ్గజాలు రాహుల్ ద్రవిడ్, సౌరవ్ గంగూలీల ఆల్‌టైమ్ రికార్డులను అధిగమించాడు. వన్డే క్రికెట్‌లో అత్యధిక హాఫ్ సెంచరీలు చేసిన మూడో భారతీయ బ్యాటర్‌గా నిలిచి అభిమానులను ఉర్రూతలూగించాడు.చెన్నై వేదికగా రోహిత్ శర్మ విశ్వరూపం..చెన్నైలోని ప్రసిద్ధ ఎంఏ చిదంబరం స్టేడియంలో ఆఫ్ఘనిస్తాన్‌తో జరుగుతున్న మూడో వన్డే మ్యాచ్ సరికొత్త రికార్డులకు వేదికైంది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన ఆఫ్ఘనిస్తాన్‌ను భారత బౌలర్లు 218 పరుగులకే కట్టడి చేశారు. అనంతరం 219 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత జట్టుకు ఓపెనర్లు రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్ అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చారు. తొలి ఓవర్ నుంచే ఆఫ్ఘన్ బౌలర్లపై విరుచుకుపడుతూ మ్యాచ్‌ను పూర్తిగా భారత్ వైపు తిప్పేశారు.ఫీల్డర్లు ఇచ్చిన కొన్ని సులువైన క్యాచ్‌లను ఆఫ్ఘన్ ఆటగాళ్లు వదిలేయడంతో దొరికిన అవకాశాలను రోహిత్ శర్మ పూర్తిగా సద్వినియోగం చేసుకున్నాడు. మైదానం నలుమూలలా క్లాసిక్ షాట్లతో అలరిస్తూ కేవలం 139 బంతుల్లోనే 170 పరుగుల భారీ ఓపెనింగ్ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు.

ద్రవిడ్, గంగూలీ రికార్డులు బద్దలు.. సచిన్, కోహ్లీ సరసన హిట్ మ్యాన్..

ఈ అద్భుత ఇన్నింగ్స్ ఆడే క్రమంలో రోహిత్ శర్మ వన్డే క్రికెట్‌లో అత్యంత అరుదైన మైలురాయిని అందుకున్నాడు. వన్డేల్లో రోహిత్‌కు ఇది 95వ యాభై ప్లస్ (50+) స్కోరు. దీనితో ఇప్పటివరకు 94 సార్లు ఈ ఘనత సాధించిన రాహుల్ ద్రవిడ్‌ను, 93 సార్లు సాధించిన సౌరవ్ గంగూలీని రోహిత్ అధిగమించాడు.ప్రస్తుతం భారత్ తరపున వన్డేల్లో అత్యధిక 50 ప్లస్ స్కోర్లు చేసిన బ్యాటర్ల జాబితాలో రోహిత్ శర్మ మూడో స్థానానికి చేరుకున్నాడు. ఇప్పుడు రోహిత్ కంటే ముందు క్రికెట్ దేవుడు సచిన్ టెండూల్కర్ (145 స్కోర్లు), రన్ మెషిన్ విరాట్ కోహ్లీ (131 స్కోర్లు) మాత్రమే ఉన్నారు.భారత్ తరపున వన్డేల్లో అత్యధిక 50+ స్కోర్లు చేసిన వీరులు:

సచిన్ టెండూల్కర్ -- 145
విరాట్ కోహ్లీ -- 131
రోహిత్ శర్మ -- 95
రాహుల్ ద్రవిడ్ -- 94
సౌరవ్ గంగూలీ -- 93

39 ఏళ్ల వయసులో నయా రికార్డు..

ఈ మ్యాచ్ ద్వారా రోహిత్ శర్మ మరో అద్భుతమైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. 39 ఏళ్ల 51 రోజుల వయసులో అర్ధశతకం సాధించిన రోహిత్.. వన్డే క్రికెట్ చరిత్రలో హాఫ్ సెంచరీ చేసిన అత్యంత వృద్ధ పాకిస్తాన్‌పై 39 ఏళ్ల 21 రోజుల వయసులో హాఫ్ సెంచరీ చేసిన మోహిందర్ అమర్‌నాథ్ పేరిట ఉన్న సుదీర్ఘ రికార్డును రోహిత్ ఈరోజు తిరగరాశాడుఫీల్డింగ్‌లోనూ అరుదైన రికార్డు: ప్రసిద్ధ్ కృష్ణతో కలిసి మ్యాజిక్..



# ఇదేందయ్యా ఇది.. ఒక్క నిర్ణయంతో రూ. 15 కోట్లు నష్టపోయిన రిషభ్ పంత్..!

ఐపీఎల్ 2027 సీజన్‌కు ఇంకా చాలా సమయమే ఉన్నప్పటికీ, క్రికెట్ ప్రపంచంలో అప్పుడే బదిలీల (ట్రేడింగ్) వేడి మొదలైంది. లక్నో సూపర్ జెయింట్స్ తరఫున రికార్డు ధర పలికిన టీమిండియా స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్, మళ్లీ తన పాత గూడు ఢిల్లీ క్యాపిటల్స్‌కు తిరిగి రాబోతున్నాడనే వార్త ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది.పాత గూటికి పంత్ పయనం.. కారణం ఇదే..!రిషభ్ పంత్ కెరీర్ ఢిల్లీ ఫ్రాంచైజీతోనే మొదలైంది. 2016లో అరంగేట్రం చేసిన పంత్, అతి తక్కువ కాలంలోనే ఆ జట్టుకు వెన్నెముకగా మారాడు. శ్రేయస్ అయ్యర్ గాయపడిన సమయంలో జట్టు పగ్గాలు అందుకున్న పంత్, ఆ తర్వాత పూర్తి స్థాయి కెప్టెన్‌గా నాలుగు సీజన్ల పాటు జట్టును నడిపించాడు. అయితే, 2025 మెగా వేలానికి ముందు ఢిల్లీ యాజమాన్యాన్ని నిర్వహిస్తున్న జీఎమ్ఆర్ (+వీ=) గ్రూప్‌తో వచ్చిన విభేదాల కారణంగా పంత్ ఆ జట్టును వీడాల్సి వచ్చింది.ఆ తర్వాత జరిగిన వేలంలో లక్నో సూపర్ జెయింట్స్ ఏకంగా 27 కోట్ల రూపాయల రికార్డు ధరతో అతన్ని సొంతం చేసుకుని ఐపీఎల్ చరిత్రలోనే అత్యంలక్నో సూపర్ జెయింట్స్ ఏకంగా 27 కోట్ల త ఖరీదైన ఆటగాడిగా నిలిపింది. అయితే, ఇప్పుడు ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు నిర్వహణ బాధ్యతలు జేఎస్‌డబ్ల్యూ (జీఓ) గ్రూప్ చేతికి రావడం, ఆ గ్రూప్ డైరెక్టర్ పార్థ్ జిందాల్‌కు పంత్ అంటే ఎంతో ఇష్టం ఉండటంతో అతన్ని తిరిగి జట్టులోకి తెచ్చేందుకు ముమ్మర ప్రయత్నాలు జరుగుతున్నాయి.తగ్గనున్న పంత్ రెమ్యునరేషన్.. ఆ రూ. 27 కోట్లు రానట్టేనా? లక్నో జట్టులో 27 కోట్ల రూపాయల భారీ జీతం అందుకుంటున్న పంత్‌కు, ఢిల్లీ క్యాపిటల్స్‌లోకి వస్తే అంత మొత్తం దక్కే అవకాశం లేదని తెలుస్తోంది. తాజా సమాచారం ప్రకారం, ట్రేడింగ్ ద్వారా ఢిల్లీ జట్టులోకి వస్తే పంత్ వేతనం దాదాపు 15 కోట్ల రూపాయల వరకు తగ్గే అవకాశం ఉంది. అయితే, పంత్ డబ్బు కంటే తన పాత బంధానికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాడని, అందుకే జీతం విషయంలో పెద్దగా పట్టుబట్టకుండా నిర్ణయాన్ని లక్నో, ఢిల్లీ యాజమాన్యాలకే వదిలేశాడని సమాచారం.

# కెరీర్‌లో తొలిసారి ఇలా

భారత యువ ఫాస్ట్ బౌలర్ ప్రసిద్ధ్ కృష్ణ అంతర్జాతీయ వన్డే క్రికెట్‌లో సరికొత్త చరిత్ర సృష్టించాడు. ఆఫ్ఘనిస్తాన్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో కెరీర్‌లోనే అత్యుత్తమ బౌలింగ్‌తో తొలిసారి ఐదు వికెట్ల మైలురాయిని అందుకున్నాడు. ఈ పేస్ దాటికి ప్రత్యర్థి జట్టు నిర్ణీత ఓవర్లు కూడా ఆడలేక 218 పరుగులకే కుప్పకూలిపోయింది.మైదానంలో ప్రసిద్ధ్ కృష్ణ దూకుడు..టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌కు దిగిన ఆఫ్ఘనిస్తాన్ జట్టుకు భారత పేసర్లు ఆది నుంచే చుక్కలు చూపించారు. ముఖ్యంగా ప్రసిద్ధ్ కృష్ణ వేసిన ప్రతి బంతి ప్రత్యర్థి బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టింది. లైన్ అండ్ లెంగ్త్‌ను పక్కాగా పాటిస్తూ, పిచ్‌పై లభించిన బౌన్స్‌ను అద్భుతంగా వాడుకుంటూ వికెట్లను కొల్లగొట్టాడు. కేవలం 8.2 ఓవర్లు మాత్రమే బౌలింగ్ చేసిన ప్రసిద్ధ్, కేవలం 23 పరుగులు మాత్రమే ఇచ్చి 5 కీలక వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. అంతర్జాతీయ వన్డేల్లో అతనికి ఇదే మొట్టమొదటి ఐదు వికెట్ల ఘనత కావడం విశేషం.కెప్టెన్ ఒంటరి పోరాటం వృథా..

ఆఫ్ఘనిస్తాన్ జట్టు వరుసగా వికెట్లు కోల్పోతూ తీవ్ర ఇబ్బందుల్లో పడినప్పటికీ, ఆ జట్టు కెప్టెన్ హష్మతుల్లా షాహిదీ అద్భుతమైన ఒంటరి పోరాటం చేశాడు. భారత బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొంటూ 131 బంతుల్లో 102 పరుగులతో వీరోచిత సెంచరీ సాధించాడు. ఒకవైపు వికెట్లు పడుతున్నా పట్టుదలగా నిలబడి జట్టు స్కోరును 200 దాటించాడు. అయితే చివరలో అతడిని కూడా ప్రసిద్ధ్ కృష్ణే అవుట్ బౌన్స్‌ను అద్భుతంగా వాడుకుంటూ వికెట్లను చేసి ఆఫ్ఘనిస్తాన్ ఇన్నింగ్స్‌కు తెరదించాడు. షాహిదీ అవుటైన వెంటనే 44.2 ఓవర్లలో 218 పరుగుల వద్ద ఆఫ్ఘన్ జట్టు ఆలౌట్ అయింది. క్రీజులో ఉన్న మరో బ్యాటర్ జహీర్ రెహమాన్ షరీఫి కేవలం 1 పరుగు చేసి నాటౌట్‌గా నిలిచాడు.కుప్పకూలిన లోయర్ ఆర్డర్..మ్యాచ్ ఆరంభంలోనే టాప్ ఆర్డర్‌ను దెబ్బతీసిన భారత బౌలర్లు, ఆ తర్వాత కూడా ఎక్కడా పట్టు వదల్లేదు. లోయర్ ఆర్డర్ బ్యాటర్లను క్రీజులో నిలదొక్కుకోకుండా చేయడంలో ప్రసిద్ధ్ కృష్ణ వ్యూహం పూర్తిగా ఫలించింది. ఇన్నింగ్స్ 45వ ఓవర్ రెండో బంతికి సెంచరీ హీరో షాహిదీ వికెట్‌ను పడగొట్టడం ద్వారా ప్రసిద్ధ్ తన ఐదు వికెట్ల కోటాను పూర్తి చేసుకున్నాడు. ఈ ప్రదర్శనతో భారత జట్టుకు తక్కువ లక్ష్యమే నమోదైంది.



# 15వేల జీతం ఉంటే పర్సనల్ లోన్ వస్తుందా.




ఈ ఆధునిక కాలంలో అత్యవసర ఖర్చులకైనా, వ్యక్తిగత అవసరాలకైనా అందరికీ టక్కున గుర్తొచ్చేది లోన్. చాలా మంది ఏదో ఒక అవసరానికి లోన్స్ తీసుకుంటున్నారు. ఈ మధ్య కాలంలో లోన్స్ తీసుకునేవారి సంఖ్య బాగా పెరిగింది. అయితే పర్సనల్ లోన్ అనగానే కచ్చితంగా ఎక్కువ జీతం ఉండాలని, పెద్ద కంపెనీల్లో ఉద్యోగం చేయాలని చాలామంది భావిస్తుంటారు. ముఖ్యంగా నెలకు రూ.15,000 మాత్రమే ఆదాయం ఉన్నవారికి బ్యాంకులు అసలు లోన్ ఇస్తాయా? లేదా? అనే సందేహం ఎప్పుడూ ఉంటుంది. ఈ నేపథ్యంలో తక్కువ ఆదాయం ఉన్నవారు రుణం ఎలా పొందవచ్చో, నిపుణులు చెబుతున్న ఆసక్తికర విషయాలేంటో ఇప్పుడు చూద్దాం.

జీతం పరిమితిపై బ్యాంకుల నిబంధనలు

పర్సనల్ లోన్ అనేది అన్‌సెక్యూర్డ్ లోన్ . అంటే, బ్యాంకులు ఎలాంటి సెక్యూరిటీ లేదా పూచీకత్తు లేకుండా కేవలం నమ్మకంపై ఇచ్చే రుణం. అందుకే బ్యాంకులు అప్పు ఇచ్చే ముందు దరఖాస్తుదారుడి ఆదాయాన్ని, తిరిగి చెల్లించే సామర్థ్యాన్ని చాలా నిశితంగా పరిశీలిస్తాయి. కొన్ని బ్యాంకులు ప్రభుత్వ ఉద్యోగులకు కనీసం రూ. 20,000, ప్రైవేట్ రంగ ఉద్యోగులకు రూ. 25,000 కనీస నికర జీతం ఉండాలని నిబంధనలు విధిస్తున్నాయి. ఐసీఐసీఐ, హెచ్‌డీఎఫ్‌సీ వంటి ప్రైవేట్ బ్యాంకులు సాధారణంగా రూ.25,000 కంటే తక్కువ జీతం ఉన్నవారికి లోన్ ఇవ్వడానికి వెనుకాడుతుంటాయి. మెట్రో నగరాల్లో ఈ పరిమితి ఇంకా ఎక్కువగా ఉంటుంది.

రూ. 15,000 జీతం ఉన్నవారికి లోన్ ఎలా వస్తుంది?ఖచ్చితంగా వస్తుంది. అయితే ఇందుకు పెద్ద బ్యాంకుల కంటే ప్రత్యామ్నాయ మార్గాలపై ఆధారపడాల్సి ఉంటుంది.చీదీఖీజలు -- డిజిటల్ లెండింగ్ యాప్స్

ప్రస్తుతం మార్కెట్లో ఉన్న బజాజ్ ఫిన్‌సర్వ్, మనీ వ్యూ, క్రెడిట్ బీ, క్యాషే వంటి నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు తక్కువ ఆదాయ వర్గాల వారికి అండగా నిలుస్తున్నాయి. ఇవి రూ.10,000 నుండి రూ. 15,000 జీతం ఉన్నవారికి కూడా వారి అర్హతను బట్టి చిన్న మొత్తంలో త్వరగా లోన్స్ మంజూరు చేస్తున్నాయి.క్రెడిట్ స్కోర్ కీలకం

మీ జీతం తక్కువగా ఉన్నప్పుడు మిమ్మల్ని కాపాడేది మీ సిబిల్ స్కోర్ మాత్రమే. మీ క్రెడిట్ హిస్టరీ బాగుండి, స్కోర్ 750 కంటే ఎక్కువగా ఉంటే తక్కువ జీతం ఉన్నప్పటికీ కంపెనీలు లోన్ ఇవ్వడానికి ముందుకు వస్తాయి. గతంలో తీసుకున్న లోన్లు లేదా క్రెడిట్ కార్డ్ ఈఎంఐలను సకాలంలో చెల్లించడం వల్ల ఈ స్కోర్ పెరుగుతుంది.తక్కువ రుణ మొత్తం రూ.15,000 జీతం ఉన్నప్పుడు మీ ఫిక్స్‌డ్ అబ్లిగేషన్ ఆదాయ నిష్పత్తి ఆధారంగా లోన్ అమౌంట్ డిసైడ్ అవుతుంది. అంటే మీ జీతంలో ఈఎంఐ చెల్లించే సామర్థ్యం రూ.3,000 నుండి రూ. 5,000 మాత్రమే ఉంటుంది కాబట్టి మీకు లభించే రుణ మొత్తం రూ. 25,000 నుండి రూ. 50,000 వరకు మాత్రమే ఉండే అవకాశం ఉంది.

అర్హతలను మెరుగుపరుచుకునే చిట్కాలు

మీ ఇంట్లో సంపాదిస్తున్న మరో వ్యక్తిని కో అప్లికెంట్‌గా చేరిస్తే, ఇద్దరి ఆదాయాన్ని కలిపి లెక్కించి బ్యాంకులు సులభంగా లోన్ ఇస్తాయి. మీ జీతంలో ఎక్కువ భాగం ఖర్చు కాకుండా ఆదా అవుతున్నట్లు బ్యాంక్ స్టేట్‌మెంట్ ద్వారా నిరూపిస్తే లోన్ అప్రూవల్ అవకాశాలు పెరుగుతాయి.మీ జీతం ప్రతి నెలా ఒకే తేదీన బ్యాంక్ ఖాతాలో జమ కావడం, పీఎఫ్ కట్ అవ్వడం వంటివి ఉంటే సదరు ఉద్యోగానికి స్థిరత్వం ఉందని బ్యాంకులు నమ్ముతాయి.

గమనించాల్సిన ముఖ్యమైన విషయం..

తక్కువ జీతం ఉన్నవారికి లోన్ ఇచ్చేటప్పుడు రిస్క్ ఎక్కువగా ఉంటుంది కాబట్టి చీదీఖీజలు, ఫైనాన్స్ యాప్‌లు వడ్డీ రేట్లను చాలా ఎక్కువగా విధిస్తాయి. అలాగే ప్రాసెసింగ్ ఫీజులు కూడా ఎక్కువగా ఉండవచ్చు. కాబట్టి అత్యవసరమైతే తప్ప రుణాలు తీసుకోకపోవడమే మంచిది.

# ఇంటర్నెట్ వాడే వారికి షాకింగ్ న్యూస్ పెరగనున్న ధరలు

ఇంటర్నెట్ వినియోగంపై పన్ను విధించడం గురించిన చర్చలు మరోసారి తీవ్రమయ్యాయి. ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల నుండి ఆదాయాన్ని పెంచుకోవడానికి అనేక దేశాల ప్రభుత్వాలు డిజిటల్ సేవలపై పన్ను విధించాలని యోచిస్తున్నాయి. ఇంటర్నెట్ లేదా డిజిటల్ సేవలపై అదనపు పన్నులు విధిస్తే, అది వినియోగదారులపై నేరుగా ప్రభావం చూపుతుంది. నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్ వీడియో వంటి వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫారమ్‌ల సబ్‌స్క్రిప్షన్‌లు మరింత ఖరీదైనవిగా మారవచ్చు. అంతేకాకుండా మొబైల్ డేటా, బ్రాడ్‌బ్యాండ్ ప్లాన్ ధరలపై కూడా ఒత్తిడి పెరిగే అవకాశం ఉంది. అయితే, ప్రభుత్వాలు సాధారణ వినియోగదారులపై భారం పడకుండా ఉండేందుకు ప్రయత్నిస్తాయని, తరచుగా పన్నులను పెద్ద టెక్ కంపెనీలపైనే కేంద్రీకరిస్తాయని నిపుణులు అంటున్నారు. అందువల్ల మొత్తం మీద ఇంటర్నెట్ మరింత ఖరీదైనదిగా మారుతుందా లేదా అనేది ప్రభుత్వ తుది విధానాలు, నిబంధనలపై ఆధారపడి ఉంటుంది.అయితే భారతదేశంలో మొబైల్ డేటా వినియోగంపై కొత్త పన్ను విధించే ప్రతిపాదనపై ప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన టెలికాం రంగ సమీక్షా సమావేశంలో ఈ కీలక అంశం చర్చకు వచ్చింది. ఆర్థిక సంవత్సరం 2025లో దేశంలో




దాదాపు 29 బిలియన్ జీబీ డేటా వినియోగం జరిగిందని డేటా గణాంకాలు చెబుతున్నాయి. ఒకవేళ ప్రతి జీబీపై రూ.1 పన్ను విధించినట్లయితే ప్రభుత్వం దాదాపు రూ.న22,900 కోట్ల వేస్తున్నారు.ప్రస్తుతం మొబైల్ రీఛార్జిలపై 18% జీఎస్టీ అమలులో ఉంది. డేటా వినియోగంపై పన్ను విధిస్తే ఇది వినియోగదారులకు "రెట్టింపు దెబ్బ" అవుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ పన్ను ప్రతిపాదన వెనుక రెండు ప్రధాన లక్ష్యాలు ఉన్నాయి: ఒకటి ప్రభుత్వానికి ఆదాయాన్ని పెంచడం, మరొకటి యువత, పిల్లలలో పెరుగుతున్న స్క్రీన్ అడిక్షన్ సమస్యను నియంత్రించడం. అయితే, డేటా వినియోగంపై పన్ను విధించడం సాంకేతికంగా పెద్ద సవాలు అని, దీనిని అమలు చేయడం కష్టమని పలువురు నిపుణులు అభిప్రాయపడుతున్నారు. దీనివల్ల దేశ డిజిటల్ ఆర్థిక వ్యవస్థ, స్టార్టప్‌లు కూడా దెబ్బతినే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ (ఊూ)కు సెప్టెంబర్ 30 నాటికి ఈ అంశంపై పూర్తి నివేదిక సమర్పించమని ఆదేశాలు జారీ అయ్యాయి.

# పాన్ కార్డు ఉన్నవారికి కొత్త రూల్స్.

భారతదేశంలో ఆర్థిక కార్యకలాపాలు నిర్వహించేందుకు పాన్ కార్డు తప్పనిసరి. ఆర్థిక లావాదేవీలకు పాన్ కార్డు అందించాల్సి ఉంటుంది. ఇది లేకపోతే పెద్ద మొత్తంలో ఎలాంటి ఆర్థిక లావాదేవీలు నిర్వహించలేరు. అందుకే పాన్ కార్డు తప్పనిసరిగా కలిగి ఉండాలి. ఉద్యోగంలో చేరాలన్నా, బ్యాంక్ అకౌంట్ తెరవాలన్నా, ఇక్ కమ్ ట్యాక్స్ రిటర్న్ ఫైల్ చేయాలన్నా, బ్యాంకులో రూ.లక్ష పైబడి డిపాజిట్ లేదా విత్ డ్రా చేయాలన్నా పాన్ అవసరం. ఇక పెద్ద మొత్తం ఖర్చు చేసి ఆస్తి కొనాలన్నా దీని అవసరం ఉంటుంది. ఇక స్టాక్ మార్కెట్లు, మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టాలన్నా పాన్ కార్డు ఉపయోగపడుతుంది.ఈ లావాదావీలకు పాన్ తప్పనిసరిమీ పాన్ కార్డు ఆధారంగా ఐటీ శాఖ మీపై నిఘా ఉంచుతుంది. ఇటీవల ఆదాయపు పన్ను శాఖ పాన్ నిబంధనల్లో మార్పులు చేసింది. కొన్ని లావాదేవీలకు దీనిని తప్పనిసరి చేస్తూ నిర్ణయం తీసుకుంది. రూ.20 లక్షలపైబడి ఆస్తి




కొనుగోలు, అమ్మకాలకు పాన్ తప్పనిసరిగా అందించాలి. ఇక రూ.2 లక్షలకుపైబడి విలువైన ఆస్తులు లేదా సేవలను కొనుగోలు చేసేందుకు పాన్ తప్పనిసరి చేశారు. అలాగే రూ.లక్ష కంటే ఎక్కువ విలువైన షేర్ల అమ్మకం, కొనుగోలుకు పాన్ అందించాలి. అలాగే రూ.5 లక్షల కంటే ఎక్కువ విలువైన కారు లేదా బైక్ కొనుగోలుకు పాన్ తప్పనిసరిగా అందించాల్సి ఉంటుంది. ఇక డీమ్యాట్ అకౌంట్ ఓపెన్ చేయడానికి కూడా అవసరం.పాన్ అందించకపోతే ఎలాంటి చర్యలు ఉంటాయి..?కొన్ని లావాదేవీలకు పాన్ అందించడం తప్పనిసరి. అయితే అందించనప్పుడు సదరు లావాదేవీలను ప్రాసెస్ చేయరు. పాన్ ఉపయోగించి లావాదేవీలు చేసినప్పుడు టీడీఎస్, టీసీఎస్, ఆర్థిక లావాదేవీల నివేదిక (ూఖీ), వార్షిక సమాచార నివేదిక (ూ×ూ) వంటి ప్లాట్‌ఫారమ్‌లలో నమోదు చేయవచ్చు.వ్యక్తి ప్రకటించిన ఆదాయానికి, వారి ప్రధాన ఆర్థిక లావాదేవీలకు మధ్య వ్యత్యాసం ఉంటే ఐటీ శాఖ నోటీసులు పంపి వివరణ కోరే అవకాశం ఉంటుంది. ఇక తప్పుడు పాన్ కార్డు వివరాలు లేదా నకిలీ పాన్ కార్డు అందిస్తే రూ.10 వేల జరిమానా విధిస్తారు. ఇక ఇన్‌కమ్ ట్యాక్ డిపార్ట్‌మెంట్ నుంచి అదనపు పరిశీలన వంటి ఇబ్బందులు తలెత్తుతాయి. ఇక పన్ను క్రెడిట్‌లను పొందడంలో ఇబ్బందులు, రికార్డులలో వ్యత్యాసాలు వంటి ఇబ్బందులు రావొచ్చు. ఐటీ శాఖ డేటా అనలిటిక్స్

# ‘టాక్సిక్’కు మోక్షం ఎట్టకేలకు విడుదల తేదీ ప్రకటన




రాకింగ్ స్టార్ యష్ నటిస్తున్న పాన్ వరల్డ్ చిత్రం ‘టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్’ విడుదల తేదీ ఎట్టకేలకు ఖరారైంది. ఇప్పటికే పలుమార్లు వాయిదా పడుతూ అబిమానుల్లో ఉత్కంఠ రేపిన ఈ భారీ యాక్షన్ థ్రిల్లర్ 2026 ఆగస్టు 26న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. ఈ విషయాన్ని హీరో యష్ స్వయంగా తన సోషల్ మీడియా వేదికగా అధికారికంగా ప్రకటించారు. మలయాళ దర్శకురాలు గీతూ మోహన్ దాస్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రం కన్నడ, ఇంగ్లీష్ భాషల్లో ఒరిజినల్‌గా రూపొందుతోంది. యష్‌తో పాటు లేడీ సూపర్‌స్టార్ నయనతార, బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ, హ్యూమా ఖురేషి, తారా సుతారియా, రుక్మిణి వసంత్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి విశాల్ మిశ్రా సంగీతం అందిస్తున్నారు.అంతర్జాతీయ సంక్షోభం కారణాల వల్ల గతంలో ‘టాక్సిక్’ విడుదల వాయిదా పడుతూ వచ్చింది. అయితే అన్ని అడ్డంకులు తొలగిపోవడంతో మేకర్స్ ఫైనల్ రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. తాజాగా విడుదల చేసిన పోస్టర్‌లో అనే పవర్‌ఫుల్ ట్యాగ్‌లైన్ ఉండటంతో సిని మాపై అంచనాలు మరింత పెరిగాయి. ఈ ట్యాగ్‌లైన్ ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ ట్రెండ్ అవుతోంది. ఇక ‘కేజీఎఫ్’ సిరీస్ తర్వా త యష్ నుంచి వస్తున్న సినిమా కావడంతో ‘టాక్సిక్’పై భారీ బజ్ నెలకొంది. గోటాబయ రాజపక్సే కాలంలో శ్రీలంకలో జరిగిన డ్రగ్ మాఫియా నేపథ్యంలో ఈ కథ సాగుతుందని టాక్. హాలీవుడ్ స్థాయి యాక్షన్ సీక్వెన్స్‌లు, ఎమోషనల్ డ్రామాతో పాన్ వరల్డ్ ఆడియ న్స్‌ను టార్గెట్ చేస్తూ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తు న్నారు. ఆగస్టు 26, 2026న ఈ చిత్రం థియేటర్లలో ఎలాంటి సంచలనం సృష్టిస్తుందో చూడాలి.

# ‘బాహుబలి’ తెరవెనుక కథజూన్ 26న నెట్‌ఫ్లిక్స్‌లో
## టార్చ్ బేరర్’ డాక్యుమెంటరీ సిరీస్




ప్రపంచవ్యాప్తంగా తెలుగు సినిమా స్థాయిని పెంచిన ‘బాహుబలి’ ఫ్రాంచైజీకి సంబంధించి మరో సంచలన అప్‌డేట్ వచ్చింది. ‘బాహుబలి: ది టార్చ్ బేరర్’ పేరుతో రూపొందిన డాక్యుసిరీస్ 2026 జూన్ 26 శుక్రవారం నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానున్నట్లు అధికారికంగా ప్రకటించారు. రెండు భాగాలను కలిపి ‘బాహుబలి: ది ఎపిక్’గా థియేటర్‌లో విజయం సాధించిన ఈ చిత్రం ఓటీటీలో ఎప్పుడు వస్తుందా అని అభిమానులు ఎదురుచూస్తున్న సమయంలో మేకర్స్ ఈ డాక్యుసిరీస్‌తో సర్‌ప్రైజ్ ఇచ్చారు. ‘ది టార్చ్ బేరర్’ అనేది సినిమా కాదని, బాహుబలి ప్రయాణం, తెరవెనుక జరిగిన సాహసాలు, ఈ ఫ్రాంచైజీ సృష్టించిన ప్రభావం, ప్రపంచ సినిమా వేదికపై తెలుగు సినిమా పతాకాన్ని రెపరెపలాడించిన తీరును వివరించే డాక్యుసిరీస్ అని తెలుస్తోంది.

దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి విజన్‌తో మొదలైన ఈ మహాయజ్ఞం ఎలా ఊపిరి పోసుకుంది, ప్రభాస్, రానా, అనుష్క, తమన్నా, రమ్యకృష్ణ వంటి తారలు పాత్రల కోసం ఎలాంటి కష్టాలు పడ్డారు, వేల మంది టెక్నీషియన్ల శ్రమ, వీఎఫ్ఎక్స్ వర్క్, యుద్ధ సన్నివేశాల చిత్రీకరణ వెనుక ఉన్న కథలను ఈ డాక్యుసిరీస్‌లో చూపించనున్నారు. అంతే కాకుండా బాహుబలి విడుదలైన తర్వాత ప్రపంచవ్యాప్తంగా వచ్చిన రెస్పాన్స్, బాక్సాఫీస్ రికార్డులు, సాంస్కృతిక ప్రభావం వంటి అంశాలను కూడా ఇందులో పొందుపరిచినట్లు సమాచారం.ఈ ప్రకటనతో ప్రభాస్, రాజమౌళి అభిమానుల్లో ఉత్కంఠ మరింత పెరిగింది. సోషల్ మీడియాలో ‘జూన్ 26 కోసం వెయిటింగ్’ అంటూ ఫ్యాన్స్ పోస్టులు పెడుతున్నారు. సినిమా కాకపోయినా, సినిమాను మించిన అనుభూతిని ఈ డాక్యుసిరీస్ ఇస్తుందని మేకర్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇక ‘బాహుబలి: ది ఎపిక్’ కంబైన్డ్ వెర్షన్‌పై మాత్రం ఇంకా స్పష్టత రావాల్సి ఉంది.

# బాక్సాఫీస్‌ను షేక్ చేస్తున్న ‘మా ఇంటి బంగారం’
## రెండు రోజుల్లో రూ.25 కోట్లకు పైగా వసూళ్లు




స్టార్ హీరోయిన్ సమంత ప్రధాన పాత్రలో నటించిన యాక్షన్ థ్రిల్లర్ ‘మా ఇంటి బంగారం’ బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది. జూన్ 19న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మొదటి షో నుంచే పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. ఫ్యామిలీ ఎమోషన్స్, యాక్షన్ సీక్వెన్స్‌లు, సమంత నటన ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో సినిమా రెండు రోజుల్లోనే భారీ వసూళ్లను నమోదు చేసింది. మొదటి రోజు ప్రపంచవ్యాప్తంగా రూ.13.15 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించిన ఈ సినిమా, రెండో రోజు కూడా అదే జోరును కొనసా గించినట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. రెండో రోజు దాదాపు రూ.15 కోట్ల వరకు గ్రాస్ కలెక్షన్స్ వచ్చినట్లు అంచనాలు వినిపిస్తున్నాయి.దీంతో కేవలం రెండు రోజుల్లోనే ‘మా ఇంటి బంగారం’ రూ.25 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లను అందుకుని సమంత కెరీర్‌లోనే అత్యుత్తమ ఓపెనింగ్స్ సాధించిన చిత్రంగా నిలిచింది. దేశవ్యాప్తంగా కూడా ఈ సినిమా మంచి వసూళ్లను నమోదు చేస్తోంది. తొలి రోజు రూ.5.35 కోట్ల నెట్ కలెక్షన్స్ సాధించిన ఈ చిత్రం, రెండో రోజు మరింత జోరు చూపించింది. ట్రేడ్ వర్గాల అంచనాల ప్రకారం రెండో రోజు రూ.7.50 కోట్ల నెట్ వసూళ్లు నమోదయ్యాయి.దీంతో రెండు రోజుల్లో దేశవ్యాప్తంగా రూ.12.85 కోట్ల నెట్, దాదాపు రూ.14.90 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ వచ్చినట్లు తెలుస్తోంది. ఆదివారం కావడంతో కలెక్షన్స్ మరింత పెరిగే అవకాశం ఉందని ట్రేడ్ విశ్లేషకులు భావిస్తున్నారు.ఓవర్సీస్ మార్కెట్‌లో కూడా ‘మా ఇంటి బంగారం’ మంచి ప్రదర్శన కనబరుస్తోంది. ముఖ్యంగా అమెరికాలో ఈ సినిమా బలమైన వసూళ్లు సాధిస్తోంది. ఆదివారం నాటికి 1 మిలియన్ డాలర్ల మార్క్‌ను దాటే అవకాశాలు ఉన్నాయని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అలా జరిగితే సమంత కెరీర్‌లో మరో అరుదైన రికార్డు నమోదు కానుంది. ఇప్పటికే అమెరికా బాక్సాఫీస్ వద్ద 16 వన్ మిలియన్ డాలర్ సినిమాలతో అత్యధిక చిత్రాలు కలిగిన దక్షిణాది హీరోయిన్‌గా సమంత రికార్డు సృష్టించారు. ‘మా ఇంటి బంగారం’ కూడా ఆ జాబితాలో చేరితే 17వ మిలియన్ డాలర్ చిత్రంగా నిలవనుంది.సినిమాకు ప్రేక్షకుల నుంచి వస్తోన్న ఆదరణకు బుక్ మై షో టికెట్ బుకింగ్స్ కూడా నిదర్శనంగా నిలుస్తున్నాయి. ఇప్పటికే ఐదు లక్షలకు పైగా టికెట్లు అమ్ముడైనట్లు సమాచారం. మౌత్ టాక్‌తో సినిమా మరింత బలపడుతుండటంతో ఫ్యామిలీ ఆడియన్స్ థియేటర్లకు పెద్ద ఎత్తున తరలి వస్తున్నారు.‘మా ఇంటి బంగారం’లో సమంత పోషించిన స్వర్ణ పాత్రకు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. నటనకు ప్రశంసలు వెల్లువె త్తుతున్నాయి.

# సమంత ప్రెగ్నెంటా ‘మా ఇంటి బంగారం’
## సక్సెస్‌లో వైరలవుతున్న సామ్ లుక్



స్టార్ హీరోయిన్ సమంత గర్భవతి అంటూ నెట్టింట జోరుగా ప్రచారం సాగుతోంది. ఆమె నటించి, నిర్మించిన సరికొత్త చిత్రం ‘మా ఇంటి బంగారం’ థియేటర్లలో విడుదలై బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లతో దూసుకు పోతోంది. ఈ గ్రాండ్ సక్సెస్‌ను సెలబ్రేట్ చేసుకునేందుకు సమంత తన భర్త, ప్రముఖ దర్శకుడు-నిర్మాత రాజ్ నిడిమోరు, మరియు చిత్ర యూనిట్‌తో కలిసి సక్సెస్ మీట్ మరి యు కేక్ కటింగ్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సెలబ్రేషన్స్‌కు సంబంధించిన కొన్ని ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయ్యాయి.సక్సెస్ వేడుకల్లో సమంత క్యాజువల్ వైట్ టీషర్ట్, జీన్స్ ధరించి కనిపించారు. కొన్ని కెమెరా యాంగిల్స్ మరియు వీడియో క్లిప్స్‌లో ఆమెకు కొద్దిగా ‘బేబీ బంప్’ కనిపిస్తోందని నెటిజన్లు, అభిమానులు అంచనా వేస్తున్నారు. ఈ వార్తలపై మీడియా వర్గాల్లో భిన్నమైన కథనాలు వస్తున్నాయి. కొందరూ ఈ ప్రెగ్నెన్సీ వార్త నిజమేనని, ఈ ఏడాది డిసెంబర్ 2026లో డెలివరీ ఉండొచ్చని ధృవీకరించినట్లు సమాచారం. అయితే సమంత లేదా రాజ్ నిడిమోరు తమ సోషల్ మీడియా ద్వారా దీనిపై ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. మరోవైపు సినిమా విడుదలకు ముందు ఈ దంపతులు తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అక్కడ విపరీతమైన జనం మధ్య సమంత ఇబ్బంది పడకుండా రాజ్ నిడిమోరు ఆమెను ఎంతో కేరింగ్‌గా, ప్రొటెక్టివ్‌గా దగ్గరకు తీసుకుని నడిపించడం కూడా ఈ ప్రెగ్నెన్సీ వార్తలకు మరింత బలాన్ని చేకూరుస్తుంది.మరోవైపు, బి.వి. నందిని రెడ్డి దర్శకత్వంలో సమంత ‘ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్’ బ్యానర్‌పై నిర్మించిన ‘మా ఇంటి బంగారం’ చిత్రం బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా తొలిరోజే ఈ సినిమా ఏకంగా రూ.13.15 కోట్ల గ్రాస్ వసూలు చేసి క్లీన్ బ్రేక్ ఈవెన్ స్టేటస్ అందుకుంది. పోస్ట్ పెట్టారు.

### మా ఇంటి బంగారం’తో ఓవర్‌నైట్ స్టార్ ఎవరీ
### జూనియర్ సూర్యకాంతం మంజూష ముక్కవల్లి



సినీ పరిశ్రమలో ఎప్పుడు ఎవరి అదృష్టం ఎలా మారుతుందో చెప్పడం చాలా కష్టం. కొందరు సంవత్సరాల తరబడి అవకాశాల కోసం ఎదురుచూసినా గుర్తింపు దక్కదు. మరి కొందరికి ఒక్క సినిమా జీవితాన్ని మార్చేస్తుంది. ప్రస్తుతం అలాంటి అరుదైన విజయాన్ని అందుకున్న నటి మంజూష ముక్కవల్లి టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారారు. ‘మా ఇంటి బంగారం’ చిత్రంలో కిరణ్మయి పాత్రతో మంజూష ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. కథానాయిక సమంతకు అత్యంత సన్నిహిత స్నేహితురాలిగా కనిపించిన ఆమె, తన సహజమైన నటనతో ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్నారు. సినిమా చూసిన ప్రతి ఒక్కరూ కిరణ్మయి పాత్ర గురించి ప్రత్యేకంగా మాటాడుకోవడం విశేషం.సోషల్ మీడియాను రెగ్యులర్‌గా ఫాలో అయ్యే వారికి మంజూష ‘మంజు కుట్టిల్లు’ పేరుతో సుపరిచితురాలు. ఇన్‌స్టాగ్రామ్‌లో లక్షన్నర మందికి పైగా ఫాలోవర్లు ఉన్నప్పటికీ, ఆమె వీడియోలకు వచ్చే ఆదరణ మాత్రం అంతకంటే ఎక్కువ. సాధారణ గ్లామర్ కంటెంట్‌కు దూరంగా ఉంటూ, విభిన్నమైన కాన్సెప్ట్‌లతో ప్రేక్షకులను ఆకట్టుకోవడం ఆమె ప్రత్యేకత. ముఖ్యంగా సూర్యకాంతం, ఛాయాదేవి, నిర్మలమ్మ వంటి లెజెండరీ నటీమణుల హావభావాలు, డైలాగ్ డెలివరీని అద్భుతంగా అనుకరిస్తూ మంజూష చేసిన వీడియోలు సోషల్ మీడియాలో విపరీతమైన ఆదరణ పొందాయి. అందుకే అభిమానులు ఆమెను ప్రేమగా ‘జూనియర్ సూర్యకాంతం’ అని పిలుస్తుంటారు. ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడకు చెందిన మంజూషకు చిన్నప్పటి నుంచే తెలుగు భాష, యాసపై మంచి పట్టు ఏర్పడింది. బీటెక్ పూర్తి చేసిన ఆమె, సాధారణంగా ఇంజినీరింగ్ విద్యార్థులు ఎంచుకునే సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలను పక్కనపెట్టి నటనపై ఉన్న ఆసక్తితో వినోద రంగంలో అడుగుపెట్టారు.మధ్యతరగతి కుటుంబానికి చెందిన మంజూషకు ఆమె కుటుంబ సభ్యుల నుంచి పూర్తి మద్దతు లభించింది.వెతుకుతున్న సమయంలో మంజూష సోషల్ మీడియా వీడియోలుఆమెదృష్టినిఆకర్షించాయి.

### నాకు పెళ్లి ఎందుకు కాలేదంటే నందిని రెడ్డి ఎమోషనల్ కామెంట్స్

తెలుగు సినీ పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకురాలు నందిని రెడ్డి మరోసారి వార్తల్లో నిలిచారు. కుటుంబ కథా చిత్రాలను హృద్యంగా తెరకెక్కించే దర్శకురాలిగా పేరొందిన ఆమె, తాజాగా ‘మా ఇంటి బంగారం’ సినిమాతో మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నారు. ఈ సందర్భంగా గతంలో ఆమె ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో వ్యక్తిగత జీవితానికి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలు ఇప్పుడు మరోసారి సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. నందిని రెడ్డి దర్శకత్వం వహించిన తొలి చిత్రం ‘అలా మొదలైంది’ భారీ విజయాన్ని అందుకుంది. మొదటి సినిమాతోనే తన ప్రత్యేకమైన కథనం, భావోద్వేగాలను తెరపై చూపించే తీరు ద్వారా ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. అనంతరం ‘జబర్దస్త్’, ‘కల్యాణ వైభోగమే’, ‘ఓ బేబీ’ వంటి చిత్రాలతో టాలెంటెడ్ డైరెక్టర్‌గా గుర్తింపు పొందారు.ఇప్పుడు సమంత ప్రధాన పాత్రలో తెరకెక్కిన ‘మా ఇంటి బంగారం’ సినిమాతో మరోసారి ప్రేక్షకుల ముందుకు వచ్చారు. జూన్ 19న విడుదలైన ఈ చిత్రం తొలి రోజే మంచి వసూళ్లు సాధించగా, రెండో రోజు కూడా బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్లు రాబడుతున్నట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి.ఇటీవల వైరల్ అవుతున్న ఓ పాత ఇంటర్వ్యూలో నందిని రెడ్డి తన వ్యక్తిగత అభిరుచులు, డ్రెస్సింగ్ స్టైల్ గురించి ఆసక్తికర విషయాలను వెల్లడించారు. చిన్నప్పటి నుంచి నాకు ఉంగరాల జుట్టు ఉండేది.

# ఫాదర్స్ డే స్పెషల్ టాలీవుడ్‌లో నాన్న సెంటి
## మెంట్‌తో వచ్చిన ఎవర్‌గ్రీన్ సినిమాలు ఇవే




నాన్నంటే ఒక నమ్మకం, ఒక ధైర్యం, కుటుంబానికి కొండంత అండ. అమ్మ మనల్ని నవ మాసాలు కడుపులో మోస్తే.. నాన్న జీవితాంతం తన గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాడు. అయితే వెండితెరపై కూడా నాన్న ప్రేమను, త్యాగాలను ఆవిష్కరించిన సినిమాలు టాలీవుడ్‌లో ఎన్నో వచ్చాయి. ఈ ఫాదర్స్ డే సందర్భంగా తెలుగు ప్రేక్షకుల గుండెల్లో నిలిచిపోయిన కొన్ని అద్భుతమైన ‘నాన్న’ సినిమాలపై ఓ లుక్కేద్దాం.

**బొమ్మరిల్లు** తెలుగులో ఫాదర్ సెంటిమెంట్ అనగానే అందరికీ గుర్తొచ్చే మొదటి సినిమా ‘బొమ్మ రిల్లు’. కొడుకు బాగుండాలని ప్రతి విషయాన్ని తనే దగ్గరుండి చూసుకునే తండ్రిగా ప్రకాష్ రాజ్, తండ్రి మితిమీరిన ప్రేమ వల్ల తన వ్యక్తిత్వాన్ని కోల్పోతున్నానని ఆవేదన చెందే కొడుకుగా సిద్ధార్థ్ నటన అద్భుతం. ఇప్ప టికీ సమాజంలో అతిగా కేర్ తీసుకునే తండ్రులను ‘బొమ్మరిల్లు ఫాదర్’ అని పిలుస్తుంటారంటే ఈ సినిమా ఇంపాక్ట్ ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు.

**నాన్నకు ప్రేమతో:** ఎన్టీఆర్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం తండ్రిపై కొడుకుకు ఉండే అమితమైన ప్రేమను చూపిస్తుంది. అంపశయ్యపై ఉన్న తన తండ్రి (రాజేంద్ర ప్రసాద్) ని మోసం చేసిన విలన్‌పై రివెంజ్ తీర్చుకుని, తండ్రి కోల్పోయిన గౌర వాన్ని, ఆఖరి కోరికను కొడుకు ఎలా నెరవే ర్చాడనేది ఈ సినిమా కథ. తండ్రికి కొడుకు ఇచ్చే నిజమైన బహుమతి ఏంటో ఈ చిత్రం చాటిచెప్పింది.

**సన్ ఆఫ్ సత్యమూర్తి:**నాన్న బతికున్నప్పుడు ఆయన ఇచ్చిన ఆస్తుల కంటే.. ఆయన సంపాదించిన ‘విలువలు’, ‘నమ్మకమే’ ముఖ్యం అని నమ్మే కొడుకు కథ ఇది. అల్లు అర్జున్ హీరోగా, ప్రకాష్ రాజ్ తండ్రి పాత్రలో నటించిన ఈ చిత్రంలో తండ్రి బ్రాండ్‌కు ఎక్కడా మచ్చ పడకూడదని కొడుకు పడే తపన, కోట్ల ఆస్తిని కూడా వదులుకునే మనస్తత్వం ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

**ఆడువారి మాటలకు అర్థాలే వేరులే** ఇది చూసేందుకు లవ్ స్టోరీలా అనిపించినా.. ఇందులో తండ్రీకొడుకుల (కోట శ్రీనివాస రావు వెంకటేష్) మధ్య వచ్చే ఎమోషనల్ సీన్స్ సినిమాకే హైలైట్. ఖాళీగా తిరుగుతున్న కొడుకును తండ్రి తిట్టడం వెనుక ఉన్న బాధను, కొడుకు ఉద్యోగం సాధించాక ఆ తండ్రి పడే ఆనందాన్ని చాలా సహజంగా చూపించారు. క్లైమాక్స్ సీన్స్ చూసి కన్నీళ్లు పెట్టుకోని ప్రేక్షకుడు ఉండడు.

**జెర్సీ :**నాని కెరీర్‌లోనే వన్ ఆఫ్ ది బెస్ట్ మూవీగా నిలిచిన ‘జెర్సీ’.. కొడుకు కళ్లల్లో తను ఒక ‘లూజర్’ లా మిగిలిపోకూడదు, ఒక ‘హీరో’గా నిలబడాలి అని తపించే ఓ తండ్రి కథ. 36 ఏళ్ల వయసులో కొడుకు అడిగిన ఇండియన్ జెర్సీ కొనివ్వడం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా క్రికెట్ గ్రౌండ్‌లోకి దిగిన తండ్రి పాత్ర ప్రతి ఒక్కరి గుండెలను పిండేస్తుంది.

**డాడీ:**
మెగాస్టార్ చిరంజీవి నటించిన ఈ చిత్రం తండ్రీకూతుళ్ల అనుబంధానికి అద్దం పడుతుంది. తన కూతురి ప్రాణాలు కాపాడుకోవడం కోసం ఒక తండ్రి పడే వేదన, పరితపించే మనస్తత్వాన్ని చిరంజీవి తన నటనతో అద్భుతంగా పండించారు.

**కొత్త బంగారు లోకం:**
దిల్ రాజు బ్యానర్‌లో వచ్చిన ‘కొత్త బంగారు లోకం’ యుక్తవయసు కొడుకు, తండ్రి మధ్య ఉండే అనుబంధాన్ని ఎంతో సహజంగా చూపించింది. కొడుకుకు అడుగడుగునా అండగా నిలిచే తండ్రి, ఆయన మరణం తర్వాతే తండ్రి విలువ తెలుసుకుని జీవితంలో స్థిరపడే కొడుకు కథ ఇది. శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలో వరుణ్ సందేశ్ హీరోగా నటించగా, ప్రకాష్ రాజ్ తండ్రి పాత్రలో జీవించారు. వీరిద్దరి మధ్య వచ్చే ఎమోషనల్ సీన్స్ ఇప్పటికీ ప్రేక్షకులను కంటతడి పెట్టిస్తాయి. యూత్‌కు తండ్రి ప్రేమ విలువ తెలిపిన సినిమాగా ఇది నిలిచిపోయింది.

**మనం**
అక్కినేని మూడు తరాల నటులు కలిసి నటించిన ‘మనం’ చిత్రంలో తండ్రి-కొడుకుల బంధాన్ని ఓ కొత్త కోణంలో చూపించారు. గత జన్మలో విడిపోయిన తల్లిదండ్రులను ఈ జన్మలో కలపాలని తపనపడే కొడుకు, అనుకోని ప్రమాదంలో మరణించిన అమ్మా నాన్నలు మళ్లీ జన్మలో సంతోషంగా బతకాలని ఆరాటపడే వృద్ధుడైన కొడుకు కథ ఇది. విక్రమ్ కె కుమార్ దర్శకత్వం వహించిన ఈ కల్ట్ క్లాసిక్‌లో అక్కినేని నాగేశ్వరరావు, నాగార్జున, నాగచైతన్య, శ్రియా, సమంత కీలక పాత్రలు పోషించారు. తరాలకు అతీతమైన తండ్రి ప్రేమను చాటిన చిత్రమిది.

**సుస్వాగతం**
పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా భీమినేని శ్రీనివాస్ తెరకెక్కించిన ‘సుస్వాగతం’ కూడా తండ్రీ కొడుకుల అనుబంధానికి అద్దం పటింది. కొడుకుకి ప్రతి విషయంలోనూ తోడుగా నిలిచే తండ్రి, అవసరమైతే ప్రేమ విషయంలోనూ స్నేహితుడిలా భావోద్వేగ మద్దతు ఇస్తాడనే కథాంశంతో సినిమా సాగుతుంది. ఇందులో రఘువరన్, పవన్ కళ్యాణ్ తమ నటనతో ప్రాణం పోశారు. తండ్రి మరణం తర్వాత వచ్చే ‘ఆలయాన హారతిలో’ పాట ఇప్పటికీ ఎవర్‌గ్రీన్‌గా నిలిచిపోయి, విన్న ప్రతిసారీ కన్నీళ్లు తెప్పిస్తుంది.ఇక ఈ సినిమాలు మాత్రమే కాదు చాలా సినిమాలు తెలుగులో తండ్రి ప్రేమను చాలా అందంగా చూపించాయి. మన నిజ జీవితంలోనూ నాన్నే మన మొదటి సూపర్ హీరో. ఈ ఫాదర్స్ డే రోజున మీ నాన్నతో కాసేపు సమయాన్ని గడిపి, ఆయనపై మీకున్న ప్రేమను పంచుకోండి. హ్యాపీ ఫాదర్స్ డే

# ‘సింగ్ గీతం’కు ఫ్యామిలీ ఆఫర్ తెలంగాణ
## మల్టీప్లెక్స్‌ల్లో టికెట్ ధర తగ్గింపు




లెజెండరీ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు 61వ చిత్రంగా తెరకెక్కిన ‘సింగ్ గీతం’ సినిమా విమర్శకులు, ప్రేక్షకుల నుంచి మంచి పాజి టివ్ టాక్ తెచ్చుకున్న సంగతి తెలిసిందే. నాగ్ అశ్విన్ నిర్మించిన ఈ చిత్రంలో అయాన్, అహల్య ప్రధాన పాత్రల్లో నటించారు.అయితే సినిమాకు వచ్చిన పాజిటివ్ రెస్పాన్స్ నేపథ్యంలో మేకర్స్ తెలంగాణలోని మల్టీప్లెక్స్‌ల్లో టికెట్ ధరలను తగ్గిస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటివరకు రూ.200గా ఉన్న టికెట్ ధరను రూ.175కు తగ్గించారు. ఫ్యామిలీ ఆడియన్స్‌కు సినిమా మరింత అందుబాటులో ఉండేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చిత్ర బృందం తెలిపింది. ఈ సినిమాకు పలువురు సెలబ్రిటీలు ప్రశంసలు కురిపించగా, తాజాగా రెబల్ స్టార్ ప్రభాస్ కూడా సపోర్ట్ చేస్తూ ప్రమోట్ చేశారు. ఈ పాజిటివ్ ఎండార్స్‌మెంట్స్, టికెట్ ధర తగ్గింపు వీక్ డేస్‌లో సినిమా వసూళ్లపై ఎలాంటి ప్రభావం చూపుతాయో చూడాలి. ఈ చిత్రంలో శాలిని కొండెపూడి, నివేదా పేతురాజ్, శివన్నారాయణ, బెనర్జీ, తులసి శివమణి, అగు స్టాన్లీ చియెడోజీ కీలక పాత్రల్లో కనిపించారు. విజయ్ దేవరకొండ స్పెషల్ క్యామియోలో మెరిశారు. దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందించారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com